Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే


తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9959479375

సంపుటి : 01 సంచిక : 44 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, సోమవారం 10-2-2025 పేజీలు : 12 వెల : 2/-



## 2026 మార్చి 31 తరువాత నక్సలిజం అంతం

- ఆ దరిమిలా వారి చేతుల్లో ఏ భారత పౌరుడూ ప్రాణం కోల్పోరు
- హోమ్ మంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ : 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సల్స్ అంతం అవుతారని, వారి కారణంగా దేశంలో ఏ పౌరుడూ ప్రాణం కోల్పోవలసి రాదని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం సూచించారు. ఛత్తీస్‌గఢ్‌లో 31 మంది నక్సల్స్‌ను భద్రత బలగాలు అంతం చేసిన తరువాత అమిత్ షా ఈ విషయం చెప్పారు. '2026 మార్చి 31 లోగా దేశంలో నుంచి నక్సలిజాన్ని మేము పూర్తిగా తుడిచిపెట్టగలమన్న నా దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తున్నాను. ఆ తరువాత నక్సలిజం కారణంగా దేశంలో ఏ పౌరుడూ ప్రాణం కోల్పోవలసి రాదు' అని అమిత్ షా 'ఎక్స్'లో హిందీ పోస్ట్‌లో తెలిపారు. భారత్‌ను నక్సల్ రహితంగా చేసే దిశగా భద్రత దళాలు ఛత్తీస్‌గఢ్ బీజాపూర్‌లో భారీ విజయం సాధించారని హోమ్ శాఖ మంత్రి తెలిపారు. ఆ ఘటనలో 31 మంది

మిగతా 2లో

న్యూఢిల్లీ : హోరాహోరీగా జరిగిన ఢిల్లీ పోరులో... కమలం వికసించింది. గత నాలుగు దఫాలు... ప్రత్యర్థులను ఊడ్చిపారేసిన చీపురు, ఈసారి ప్రతిపక్షానికి పరిమితమైంది. 70 స్థానాల్లో బీజేపీ 48 సీట్లతో భారీ విజయాన్ని నమోదు చేసుకుంది.. ఆప్ 22 స్థానాల్లో గెలిచింది.. కాంగ్రెస్ అసలు ప్రభావమే చూపలేదు.. మరి, హస్తినకు కాబోయే కొత్త ముఖ్యమంత్రి ఎవరు? కమలదళంలో ఆ సత్తా ఉన్న నాయకులెవరు? రేసులో ఉన్న దెవరు.. అధిష్ఠానం ఆశీసులు దక్కేదెవరికి? దేశరాజధానిలో ఇప్పుడిదే చర్చనీయాంశం. కొత్త బాస్ ఎవరనే విషయంలో ఉత్కంఠ అంతకంతకూ పెరుగుతూనే ఉంది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అపూర్వ విజయం సాధించి సంబరాలు చేసుకుంటోంది కాషాయసేన. దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత.. హస్తిన అధికారం చేజిక్కించుకున్న ఆ పార్టీ తదుపరి ముఖ్యమంత్రిగా ఎవరిని ఎంపిక చేయాలనే విషయంలో చర్చోపచర్చలు జరుపుతోంది. దీంతో, కీలకమైన ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం ఎవరికి దక్కనుందనేది పొలిటికల్‌గా ఆసక్తి రేపుతోంది. కౌన్ బనేగా ఢిల్లీ సీఎం? అంటూ అప్పుడే రాజకీయవర్గాలు డిస్కషన్ మొదలెట్టేశాయి.

# కౌన్ బనేగా ఢిల్లీ సీఎం..?

- మరోసారి మహిళకు ఛాన్సిస్తారా..
- రేసులో ఉన్నది వీళ్లే..

2





## బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం చిన్న చూప

- సీఎం రేవంత్

- దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి.
- అంతర్జాతీయ పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ.
- కులగణన సర్వే నిర్వహించిన తొలి రాష్ట్రం తెలంగాణ.
- సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు

2లో

## ఘోర రోడ్డు ప్రమాదం.. 41 మంది సజీవదహనం



2లో

# ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్..

## - 31 మంది మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్‌గా దీన్ని చెబుతున్నారు.ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌటర్ జరిగింది. ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారు. మావోయిస్టుల కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతిచెందారు. మరికొంత మంది జవాన్లకు గాయాలవ్వడంతో, ఆస్పత్రికి తరలించారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ అడవుల్లో మావోయిస్టుల కోసం పోలీసుల బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. అటవీప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి బలగాలు. ఈ ఏడాది బీజాపూర్‌లో ఇప్పటివరకు 56 మంది నక్సలైట్లు హతమయ్యారు. మొదటి ఎన్‌కౌంటర్‌లో 5 మంది .. రెండవ ఘటనలో 12 మంది.. మూడో ఎన్‌కౌంటర్లో మరో 8 మంది మృతి మావోయిస్టులు హతమయ్యారు. తాజా ఎన్‌కౌంటర్లో మరో 31 మంది మావోయిస్ట్‌లు మృతి చెందారు. 2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించిన

మిగతా 2లో






కేజ్రీవాల్‌కు బ్యాడ్ టైమ్ స్టార్ట్ అయినట్టేనా..?

# మళ్లీ జైలుకు వెళ్తారా?

ఒక దశలో బీజేపీ, కాంగ్రెస్‌కు పోటీగా తయారయ్యారు. ఢిల్లీలో మూడుసార్లు, పంజాబ్‌లో తొలిసారి ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ప్రధాన భూమిక పోషించిన కేజ్రీవాల్.. ఇప్పుడు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నారు. ఢిల్లీలో ఆప్ ఓటమికి కేజ్రీవాల్ తీరే కారణమన్న విమర్శలు వస్తున్నాయి. పార్టీ ఎదుర్కొంటున్న సవాళ్లను కేజ్రీవాల్ ఎలా ఎదుర్కొంటారన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది.మరోసారి గెలిచి అధికారాన్ని నెలబెట్టుకోవాలన్న 'ఆప్' ఆశలపై నీళ్లు జల్లారు..ఢిల్లీ ఓటర్లు. 27 ఏళ్ల తర్వాత హస్తిన గడ్డపై కాషాయ జెండా రెపరెపలాడింది. కమలదళం హోరులో.. ఆప్ అధినేత కేజ్రీవాల్ సహా పలువురు పార్టీ పెద్దలూ కొట్టుకుపోయారు. అయితే అప్పుడే అయిపోలేదు..ఇప్పుడే అసలు కథ మొదలయింది అంటోంది కమలం పార్టీ. ఇంతకూ ఢిల్లీలో బీజేపీ వ్యూహం ఏంటి..? కేజ్రీవాల్‌కు బ్యాడ్ టైమ్ స్టార్ట్ అయినట్టేనా..? సీఎంగా ఉండగానే ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు.. కేజ్రీవాల్. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్ జైలుకు కూడా వెళ్లొచ్చారు. అయితే ఇప్పుడు బీజేపీ గెలుపుతో కేజ్రీవాల్‌కు మరిన్ని ఇబ్బందులు తప్పేలా లేవు. ఆప్ హయాంలో జరిగిన అవినీతి కార్యక్రమాలపై బీజేపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు కీలక ఫైళ్లు, రికార్డులు మాయం కాకుండా సచివాలయాన్ని సీజ్ చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు..ఎల్జీ వీకే సక్సేనా. లిక్కర్ కేసులతో పాటు ఇతర కేసులపై కూడా కేంద్ర దర్యాప్తు సంస్థలు మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశముంది.లిక్కర్ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొన్న అరవింద్ కేజ్రీవాల్‌ను..గత ఏడాది ఎన్‌ఫోర్స్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. అయితే సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలయ్యారు.. కేజ్రీవాల్. ఇప్పటికీ లిక్కర్ కేసులో

మిగతా 2లో

# ఢిల్లీ సిఎంగా ఆతిశీ రాజీనామా

## - ఆపద్ధర్మ సిఎంగా కొనసాగాలని ఎల్‌జి సూచన



న్యూఢిల్లీ : ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) హోరా పరాజయం పొందిన మరునాడు ఆదివారం ముఖ్యమంత్రి ఆతిశీ తన రాజీనామా పత్రాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి) వికె సక్సేనాకు అందజేశారు. కల్కాజీ సీటును నిలబెట్టుకున్న ఆతిశీ రాజ్ నివాస్‌లో సక్సేనాకు తన రాజీనామా లేఖను అందజేసినట్లు అధికారులు వెల్లడించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకు పదవిలో కొనసాగవలసిందిగా ఆతిశీని సక్సేనా కోరినట్లు ఎల్‌జి కార్యాలయం తెలియజేసింది. ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తరువాత వచ్చే వారం ప్రభుత్వం

మిగతా 2లో

# బీసీల జనాభా తగ్గించారు.. రేవంత్ క్షమాపణ చెప్పాలి: కెటిఆర్



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ బీసీ ముఖ్య నేతలతో కెటిఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలు, బీసీ కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. బీసీ సంబంధిత అంశాలపై బిఆర్ఎస్ త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తుందని కెటిఆర్ చెప్పారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'కులగణనలో ఐదున్నర శాతం జనాభాను

మిగతా 2లో

సత్యమేవ జయతే



# కౌన్ బనేగా ఢిల్లీ సీఎం..?

ఆర్ఎస్ఎస్ భావజాలానికే ఆ కుర్చీ దక్కుతుందా? లేక సామాజిక, ప్రాంతీయ సమీకరణలు లెక్కలోకి తీసుకుంటున్నారా? అన్నదే సస్పెన్స్‌గా మారింది. అంతేకాదు, మరోసారి లేడీస్ సెంటిమెంట్‌ను కూడా తెరమీదకు తెస్తున్నట్టు కనబడుతోంది. ఇలా ఢిల్లీ బాద్‌షా ఎవరు? కుర్చీలో కూర్చోబోయేది ఎవరు? ప్రధాని మోదీ మనసులో ఎవరున్నారు? అనేది చర్చనీయాంశంగా మారింది.. ఢిల్లీలో 27 ఏళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి పదవికి ఎవరైతే బాగుంటారు..? అనేదానిపై బీజేపీ అన్వేషణ మొదలుపెట్టింది. ఢిల్లీ కొత్త ఎంపిక కోసం బీజేపీ సీనియర్ నేతలతో ప్రధాని మోదీ శనివారం రాత్రి చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి ఎంపికతోపాటు, ప్రభుత్వ ఏర్పాటుపై ఆయన- అమిత్ షా, సంతోష్‌తో మంతనాలు జరిపారు. మరోవైపు ఢిల్లీకి చెందిన ఏడుగురు బీజేపీ ఎంపీలతో అమిత్ షా, నడ్డా వేర్వేరుగా చర్చలు జరిపారు. ఢిల్లీ సీఎం రేసులో పర్వేష్ వర్మతోపాటు పలువురు నేతలు ఉన్నారు. కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మకు పీఠం దక్కుతుందా.. లేక మరెవరికైనా అవకాశం ఇస్తారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రుల ఎంపికలో బీజేపీ మార్క్ ఈసారి ఎలా ఉంటుందో ఆసక్తికరంగా మారింది. అయితే.. ఇవాళ గెలిచిన ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించనున్నారు బీజేపీ అగ్రనేతలు.. సాయంత్రం 5గంటలకు ఢిల్లీ బీజేపీ చీఫ్ సచ్‌దేవా ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్యేల సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి బైజయంత్ పాండా, బీఎల్ సంతోష్ హాజరుకానున్నారు.. కొత్త ఎమ్మెల్యేలకు నేతలు దిశానిర్దేశం చేయడంతోపాటు.. కొత్త సీఎం ఎంపికపై చర్చించే అవకాశం ఉంది. ఈ సమావేశంలో సీఎం ఎంపికపై క్లారిటీ వస్తుందని పేర్కొంటున్నారు. మరోవైపు రేపటి నుంచి ప్రధాని మోదీ విదేశీ పర్యటనకు వెళుతున్నారు. విదేశీ పర్యటనకు ముందే ఢిల్లీ %జవీ%పై నిర్ణయం తీసుకుంటారా లేక వేచిచూస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది.

**కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మ...**

ప్రస్తుతం ఢిల్లీ సీఎం రేసులో.. పలువురు కీలక నేతల పేర్లు వినబడుతుండగా.. . బీజేపీ హైకమాండ్.. వారిలో ఎవరికి ఢిల్లీ పగ్గాలను అప్పగిస్తుందన్నదే ఆసక్తిరేపుతోంది. ప్రధానంగా ఈజాబితాలో గట్టిగా వినిపిస్తున్న పేరు పర్వేశ్ వర్మ. ఈయన పేరు ఇంత బలంగా వినిపించడానికి బలమైన కారణమే ఉంది. న్యూఢిల్లీ స్థానంలో బరిలో నిలిచిన పర్వేశ్.. ఆప్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించి సంచలనం సృష్టించారు. యూపీ, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో ప్రభావవంతమైన 'జాట్' సామాజికవర్గానికి చెందిన పర్వేశ్.. మాజీ ముఖ్యమంత్రి సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు. 2013లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన ఆయన అదే ఏడాది ఢిల్లీలోని మెహ్రౌలీ నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఈ జాట్ వర్గం నేతను ముఖ్యమంత్రిని చేయడం వల్ల గ్రామీణ ఢిల్లీ, పశ్చిమ యూపీ, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాల్లోని ఆ వర్గం ఓటర్లకు సందేశం ఇచ్చినట్టవుతుందని.. పార్టీ ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. గెలుపొందిన వెంటనే పర్వేశ్ వర్మ%ౌ% అగ్రనేత అమిత్‌షాను కలవడం విశేషం. దీంతో, ఆయనకు సీఎం పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయనే ప్రచారం జరుగుతోంది.

**రేసులో సతీష్ ఉపాధ్యాయ్...** రేసులో వినిపిస్తున్న మరో పేరు సతీష్ ఉపాధ్యాయ్. బీజేపీ ఢిల్లీ విభాగానికి అధ్యక్షుడిగా ఆయన పనిచేశారు. 'బ్రాహ్మణ' వర్గానికి చెందిన ఈయన.. ఢిల్లీ యువ మోర్చా అధ్యక్షుడిగానూ పనిచేశారు. ప్రస్తుతం %చీణవీజ% వైస్ చైర్మన్‌గా ఉన్న సతీష్‌కు%ౌ% పరిపాలనాపరమైన అనుభవం ఉండటం ప్లస్ పాయింట్. పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహించడమే కాదు%ౌ% ఆర్ఎస్ఎస్‌తో బలమైన అనుబంధం ఉండం ఆయనకు అదనపు బలంగా చెప్పవచ్చు.

**పంజాబీనేతకు అవకాశం ఇస్తారా?**

పంజాబీనేతలకు అవకాశం ఇవ్వడం ద్వారా.. ఆ రాష్ట్రంలోనూ ఆప్‌కు చెక్ పెట్టాలనుకుంటున్న బీజేపీ ఆశిష్ సూద్ వైపు మొగ్గు చూపే అవకాశం లేకపోలేదంటున్నారు పొలిటికల్ విశ్లేషకులు. ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ కౌన్సిలర్‌గా ఉన్న ఈ పంజాబీ నాయకుడు.. పార్టీ జనరల్ సెక్రటరీగా, ప్రస్తుతం గోవా ఇన్‌చార్జ్‌గా, జమ్మూ కశ్మీర్ కో-ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా కూడా పనిచేసిన ఆశిష్‌సూద్‌కు.. కేంద్ర నాయకులతోనూ సన్నిహిత సంబంధాలున్నాయి.

**తెరపైకి వైశ్యనేతలు జితేంద్ర మహాజన్, విజేందర్ గుప్త**

ఈ లిస్టులో వినిపిస్తున్న మరో ప్రముఖ పేరు జితేంద్ర మహాజన్. వైశ్య సామాజికవర్గానికి చెందిన ఈ నాయకుడికి..తో సత్సంబంధాలున్నాయి. ఈ ఒక్క బలమైనకారణం.. ఆయన్ని సీఎం సీటువైపు నడిపించొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరో నాయకుడు విజేందర్ గుప్తా పేరు సైతం.. ఢిల్లీ సీఎం రేసులో బలంగానే వినిపిస్తోంది. ఢిల్లీ బిజెపి అధ్యక్షుడిగా పనిచేసిన ఈయన సైతం.. 'వైశ్య' సామాజిక వర్గానికి చెందిన నేత. ఆప్ హవాలోనూ.. అప్పట్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి సత్తా చాటారు.

**రమేష్ బిధూరి.. కైలాశ్ గహ్లోత్**

వీళ్లే కాదు.. మరికొందరు నేతల పేర్లు కూడా.. ముఖ్యమంత్రి రేసులో వినిపిస్తున్నాయ్. బీజేపీ ఫైర్‌బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్న రమేశ్ బిధూరి.. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీపై పోటీ, ఓడించినంత పనిచేశారు. భాజపా ఆయనవైపు మొగ్గుచూపుతుందో లేదోనన్నది ఆసక్తిరేపుతోంది. జాట్ వర్గానికి మరో నేత కైలాశ్ గహ్లోత్.. పేరు కూడా బలంగా ప్రతిధ్వనిస్తోంది.

**ఢిల్లీ పీఠంపై మహిళ కూర్చుంటారా?**

పురుషనేతల రేసును పక్కనపెడితే.. ఢిల్లీ సీఎం పీఠంపై మరోసారి మహిళానేత కూర్చుంటారా? అనే చర్చ కూడా జోరందుకుందిప్పుడు. ఢిల్లీకి గతంలో బీజేపీ తరపున సుష్మాస్వరాజ్ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తే%ౌ% కాంగ్రెస్ తరపున దివంగత షీలాదీక్షిత్ వరుసగా హ్యాట్రిక్ విజయాలు సాధించారు. ఆ తర్వాత ఆప్ ఆధ్వర్యంలోనూ ఢిల్లీకి మహిళా సీఎం సేవలు దక్కాయి. పలు కేసుల్లో అరెస్టయిన కేజ్రీవాల్ జైలుకు వెళ్లిన సమయంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు అతిశీ. ఇప్పుడు ఆప్ తరపున ఆమే ప్రతిపక్ష నాయకురాలు అయ్యే అవకాశం లేకపోలేదంటున్నారు విశ్లేషకులు.

**సీఎం రేసులో బన్సూరి స్వరాజ్.. స్మృతీ ఇరానీ**

ఒకవేళ మహిళానేతను సీఎం కుర్చీపై కూర్చోబెడితే.. ఆ అవకాశం ఎక్కువగా భాజపా ఎంపీ బన్సూరీ స్వరాజ్‌కు ఉన్నట్టు తెలుస్తోంది. దివంగత నేత సుష్మా స్వరాజ్ కుమార్తెగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన బన్సూరి.. న్యూఢిల్లీ ఎంపీగా గెలిచారు. తాజా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోనూ యాక్టివ్‌గా పాల్గొన్నారు. దీంతో, మహిళాకోటాలో ఆమెకు ముఖ్యమంత్రి పీఠం దక్కే అవకాశాలు లేకపోలేదు. ఇక, ఇదే కోటాలో కేంద్ర మాజీ మంత్రి స్మృతిఇరానీ పేరు కూడా వినబడుతోంది. ఈ ఇద్దరిలో ఎవరో ఒకరికి అవకాశం ఇవ్వాలని బీజేపీ హైకమాండ్ భావిస్తే.. కాషాయ పార్టీ నుంచి మరోసారి ఢిల్లీకి మహిళా ముఖ్యమంత్రి సేవలు దక్కుతాయన్నమాట. అయితే ఎంతమంది పేర్లు రేసులో వినిపిస్తున్నా బీజేపీ అధిష్ఠానం మనసులో ఏముందన్నదే ఉత్కంఠ రేపుతోంది.

# బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం చిన్న చూపు : సీఎం రేవంత్

భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను, గ్యారంటీలను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించే 'ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ..' తరహా విధానాలను ఉమ్మడిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రఖ్యాత మలయాళీ దినపత్రిక మాతృభూమి వారు తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన "మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్" సదస్సు (%వీదీ×ఖీూ% 2025)లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ౌ% కేంద్రం మాకు సహకరించడం లేదని ఆగ్రహించారు. ఇతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కేంద్రం సహకరించడం లేదు.. దక్షిణాది రాష్ట్రాల మీద ఎందుకు వివక్ష అంటూ నిలదీశారు రేవంత్ రెడ్డి. దక్షిణాది రాష్ట్రాలకు ప్రధాని మోడీ ప్రమాదకరం అన్నారు.

"ప్రపంచంలోనే అత్యుత్తమంగా రాష్ట్రాన్ని నిలబెట్టేలా తెలంగాణ రైజింగ్ నినాదంతో సమగ్ర, సమ్మిళిత అభివృద్ధి కార్యాచరణ తీసుకున్నాం. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను ఇప్పటికే అమలు చేస్తున్నాం. అంతర్జాతీయ పెట్టుబడులకు తెలంగాణ కేంద్రంగా మారుతోంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్రానికి రూ.1.82 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి.

పారిశ్రామిక రంగం అభివృద్ధితో పాటు అన్ని వర్గాలకు సంక్షేమాన్నీ సమర్ధవంతంగా అమలు చేస్తున్నాం. ముఖ్యంగా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా, భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం. పంటలకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.

దేశంలోనే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేశాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ విధానం. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను అమలుకు పూనుకున్న తొలి రాష్ట్రం కూడా తెలంగాణే. ఈ అంశాలను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఫిబ్రవరి 4వ తేదీని ఏటా 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం'గా జరుపుకుంటాం. జనాభా దామాషా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వనరులు సమకూర్చుతాం. సుపరిపాలన ఏడాదిలోనే ఎంత మార్పు తెస్తుందనేందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉదాహరణ.


కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం అతి తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ. తలసరి ఆదాయంలోనూ ప్రథమ స్థానంలో ఉన్నాం. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ అయితే అది భారతదేశ వృద్ధికి ప్రయోజనం కాదా? మరి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అండగా ఎందుకు ఉండటం లేదు? ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు, బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు కేంద్రం ఎందుకు మద్దతుగా నిలవడం లేదు?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

# బరువు దించే.. బేరియాట్రిక్ కాలం మారుతున్నది...

విధానాలు, ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. దాదాపు అన్ని పనులూ టెక్నాలజీ సాయంతోనే జరిగిపోతున్నాయి. దీంతో శారీరక శ్రమ తగ్గిపోయింది. ఈ ధోరణి ఊబకాయానికి దారితీస్తున్నది. బరువు పెరిగేకొద్దీ జీవితం బరువుగా మారిపోతుంది. అయినా, నిర్లక్ష్యం చేస్తే తీవ్ర అనారోగ్య సమస్యలు రావచ్చు. ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదమూ ఉంది. బేరియాట్రిక్ సర్జరీలాంటి విధానాలతో ఊబకాయ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

**ఎవరికి చేయవచ్చు?**

బేరియాట్రిక్ సర్జరీ.. బరువును నియంత్రించే శస్త్రచికిత్స. ఇది 'బ్యరోస్' (బరువు) అనే పదం నుంచి వచ్చింది. అయితే, ఈ సర్జరీకి కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయి. 40 బీఎంఐ (బాడీ మాస్ ఇండెక్స్)కంటే ఎక్కువ బరువు ఉన్నా.. లేదా 35 బీఎంఐ కంటే ఎక్కువ ఉండి.. మధుమేహం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఊపిరితిత్తులపై ఒత్తిడి (అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ఆప్నియా) తదితర సమస్యలతో బాధపడుతున్నా.. బేరియాట్రిక్ సర్జరీ చేయాలని ఓ నియమం. గత ఏడాది ఈ మార్గదర్శకాలకు కొన్ని మార్పులు చేశారు. ఆ ప్రకారం.. బీఎంఐ 35 కంటే ఎక్కువగా ఉన్నా.. బీఎంఐ 30 కంటే ఎక్కువ ఉండి వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నా.. బేరియాట్రిక్ సర్జరీ చేయవచ్చు. భారతీయుల విషయానికొస్తే.. బీఎంఐ 27 కంటే ఎక్కువ ఉంటూ.. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు నిరభ్యంతరంగా ఈ సర్జరీకి వెళ్లవచ్చు.



**బీఎంఐ ప్రకారం..** ఒక వ్యక్తి బరువు (కిలోలలో)ను ఎత్తు (మీటర్ స్క్వేర్‌లలో)తో భాగిస్తే వచ్చే ఫలాన్నే సదరు వ్యక్తి బీఎంఐగా పరిగణిస్తారు. సాధారణ వ్యక్తుల బీఎంఐ 18-27 మధ్య ఉండాలి. అదే,18 కంటే తక్కువ ఉంటే పోషకాల లోపంతో బాధపడుతున్నట్టు. బీఎంఐ 27.5 కంటే ఎక్కువైతే ఊబకాయంగా పరిగణించవచ్చు.బీఎంఐ 35 కంటే ఎక్కువైతే.. మార్బిడ్ ఒబెసిటీ. ప్రాణాంతక ఊబకాయంగా భావించాలి. బీఎంఐ 50 కంటే ఎక్కువైతే.. 'సూపర్ ఒబెసిటీ'గా పరిగణిస్తారు. ఇది చాలా ప్రమాదకర స్థాయి. శరీరం రోగాల పుట్టగా మారిపోవచ్చు.

**జాగ్రత్తలు :** బీఎంఐ 25 స్థాయిలో ఉన్నప్పుడే అప్రమత్తమైతే మంచిది.

ఆరోగ్యకరమైన ఆహార విధానాన్ని కొనసాగించాలి. చెడు కొవ్వులకు, ప్రాసెస్ చేసిన ఆహారానికి దూరంగా ఉండాలి.రోజూ అరగంట అయినా వ్యాయామం చేయాలి. ఒత్తిడి పెంచుకోకూడదు. మూడుపదుల తర్వాత తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి. బరువు పెరగడం వల్ల.. షుగర్ స్థాయి పెరుగుతుంది. ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది. ఫలితంగా శ్వాస సమస్య ఏర్పడుతుంది. సీ-పాప్ యంత్రాలు వాడాల్సిన పరిస్థితి ఉత్పన్నం అవుతుంది.

**కీళ్లనొప్పులు వస్తాయి...**

మహిళల్లో సంతానలేమి (ఇన్‌ఫెర్టిలిటీ) సమస్య వస్తుంది. ఫ్యాటీలివర్ ఏర్పడి.. సిరోసిస్‌కు దారితీసే ప్రమాదం ఉంది.

**నిర్ధారణ పద్ధతులు :** ఒక వ్యక్తి అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్న విషయాన్ని శాస్త్రీయంగా గుర్తించేందుకు రెండు పద్ధతులు ఉన్నాయి. మొదటిది.. అందరికీ తెలిసిన బీఎంఐ. రెండోది.. వెయిస్ట్ హిప్ రేషియో (నడుము/తుంటి నిష్పత్తి). ఈ నిష్పత్తి మహిళల్లో 0.8 కంటే తక్కువ ఉండాలి. పురుషుల్లో 1 కంటే తక్కువ ఉండాలి. అనంతరం రక్తపరీక్షలు, ఊపిరితిత్తులు, గుండె పరీక్షల ద్వారా ఏ అవయవంపై ఎంత ఒత్తిడి పడుతుందో తెలుసుకోవచ్చు.

**చికిత్సా విధానాలు :** అధిక బరువుకు రెండురకాల ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఒకటి సర్జికల్ పద్ధతి. దీన్నే బేరియాట్రిక్ సర్జరీ అంటారు. రెండోది.. ఎండోస్కోపిక్ పద్ధతి. బేరియాట్రిక్ పద్ధతిలో న్యూరో హార్మోనల్ సైకిల్‌ను నియంత్రించడంతో పాటు శరీరంలోని ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించి, ఇన్సులిన్ ఊటను బాగా పెంచుతారు. ఫలితంగా జీవక్రియ వేగవంతమై, కొవ్వు కరిగిపోతుంది. బేరియాట్రిక్ సర్జరీకి పెద్దగా సమయం పట్టదు. మొత్తం శస్త్రచికిత్స గంటన్నర నుంచి రెండు గంటల్లో పూర్తవుతుంది. రోగిని నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ చేయవచ్చు. శస్త్ర చికిత్స జరిగిన 10 రోజుల తరువాత రోగులు సాధారణ జీవనాన్ని గడపవచ్చు.

**ఎండోస్కోపిక్ పద్ధతి :** ఇది కూడా సురక్షితమైన విధానమే. కాకపోతే, 27-30 బీఎంఐ ఉన్నవారికే ఎండోస్కోపీ ద్వారా చికిత్స చేస్తారు. ఇందులో మళ్లీ రెండురకాలు. ఇంట్రాగ్యాస్ట్రిక్ బెలూన్ ఈ పద్ధతిలో రోగి పొట్టలోకి సైలైన్ నింపిన సిలికాన్ బెలూన్ పంపుతారు. దాదాపు ఆరు నెలల తర్వాత.. దాన్ని ఎండోస్కోపీ పద్ధతిలో తొలగిస్తారు. రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి ఆ తర్వాత మరో బెలూన్ పంపాలా లేదా అనేది నిర్ణయిస్తారు.

**బేరియాట్రిక్ సర్జరీతో ఉపయోగాలు**

70-80 శాతం అదనపు బరువు తగ్గిపోతుంది.

80-90 శాతం టైప్-2 డయాబెటిస్ నియంత్రణలోకి వస్తుంది.

70-80శాతం అధిక రక్తపోటు అదుపులోకి వచ్చేస్తుంది.

ఊపిరితిత్తులపై ఒత్తిడి తగ్గిపోతుంది. ఇక, సీ-పాప్ అవసరం ఉండదు.

మహిళల్లో సంతానలేమి సమస్య తీరిపోతుంది.అవయవ మార్పిడి అవసరమైన రోగులకు తగిన అవయవాలు లభిస్తాయి. ఎందుకంటే, అధిక బరువు సమస్య ఉన్న వారికి.. వారి పరిమాణానికి సరిపడా అవయవాలు లభించడం కష్టం.

**ఎండోస్లీవ్ :** ఎండోస్కోపిక్ స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ.. పద్ధతిలో రోగి పొట్ట సైజును తగ్గిస్తారు. దీంతో, ఇట్టే పొట్ట నిండిపోతుంది. తక్కువ ఆహారం తీసుకుంటారు. ఈ రెండు పద్ధతుల్లోనూ ఇన్‌పేషెంట్‌గా ఉండాల్సిన అవసరం రాదు. దాదాపుగా అదే రోజు డిశ్చార్జ్ చేస్తారు. తొలుత కొంత అసౌకర్యంగా అనిపించినా.. వెంటనే సర్దు కుంటుంది. ఈ విధానాల్లో తీవ్ర దుష్ఫలితాలు ఉండవు. అన్నిటికీ మించి ఊబకాయం వల్ల వచ్చే ప్రాణాపాయం తప్పుతుంది.

# 2026 మార్చి 31 తరువాత నక్సలిజం అంతం

నక్సలైట్లు హతమయ్యారని, భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు వస్తువులు స్వాధీనం చేసుకున్నారని ఆయన తెలిపారు. 'మానవాళి వ్యతిరేక నక్సలిజాన్ని అంతం చేసే యత్నం'లో భద్రత దళాలు తమ ధీర జవాన్లు ఇద్దరిని కూడా కోల్పోయాయని, ఆ హీరోలకు దేశం సదా రుణపడి ఉంటుందని అమిత్ షా తెలిపారు. 'అమరులైన జవాన్ల కుటుంబాలకు నా హృదయపూర్వకక సంతాపం తెలియజేస్తున్నాను' అని అమిత్ షా తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. 41 మంది సజీవదహనం

దక్షిణ మెక్సికోలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. టబాస్కో రాష్ట్రంలో శనివారం తెల్లవారుజామున బస్సును ఓ ట్రక్కు ఢీకొట్టడంతో బస్సులో మంటలు చెలరేగి 41 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ ప్రమాదంలో 39 మంది ప్రయాణికులతో పాటు ఇద్దరు డ్రైవర్లూ ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు అధికారులు.. సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన అధికారులు.. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టినట్లు వెల్లడించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్..

విషయం తెలిసిందే.దకేంద్ర హోంశాఖ లెక్కలు ప్రకారం దేశంలో 2004-14తో పోలిస్తే 2014-23లో వామపక్ష తీవ్రవాద హింస 52 శాతం, మరణాల సంఖ్య 69శాతం తగ్గింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు ఆపరేషన్‌లు చేపట్టాలని గతేడాది కేంద్రమంత్రి అమిత్ షా భద్రతా బలగాలకు నిర్దేశించడంతో శక్తిమంతమైన మావోయిస్టు వ్యతిరేక కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో డీజీపీలు, సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్‌ల డైరెక్టర్ జనరల్‌లు, ఇండో-టిబెటియన్ బార్డర్ పోలీసులు, ఇంటెలిజన్స్ బ్యూరో అధికారులున్నారు. ముందస్తు ఆపరేషన్‌ల ఫలితం ఇప్పుడు కనిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అమిత్‌షా తన లక్ష్యాన్ని నేరవేర్చుకుంటారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అంతెందుకు అబూజ్‌మడ్. మావోయిస్టుల కార్యకలాపాలకు అడ్డా. ఇప్పుడలాంటి కీలకమైన ప్రాంతం కూడా కేంద్ర బలగాల ఆధీనంలోకి వెళ్లింది.

# కేజ్రీవాల్‌కు బ్యాడ్ టైమ్ స్టార్ట్ అయినట్టేనా..? మళ్లీ జైలుకు వెళ్తారా?

ఆయన నిందితుడిగానే ఉన్నారు. కాబట్టి ఆయన మళ్లీ ఎప్పుడైనా అరెస్టు కావొచ్చనే ప్రచారం నడుస్తోంది. ఇక కేంద్రంలో, ఢిల్లీలో బీజేపీదే అధికారం కాబట్టి ఆయన్ని ఈ కేసులో మరింత ఇబ్బంది పెట్టే అవకాశాలున్నాయి. ఢిల్లీ వాటర్ స్కామ్, ఇతర కుంభకోణాలపై కూడా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. దీంతో కేజ్రీవాల్‌పై మరిన్ని కొత్త కేసులు నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది. కాగ్ నివేదికను మొదటి అసెంబ్లీ సమావేశంలోనే ప్రవేశపెడతామని ఇప్పటికే ప్రకటించారు..ప్రధాని మోదీ. ప్రజాధనాన్ని దోచుకున్నవాళ్లు తప్పించుకోలేరని స్పష్టం చేశారు.

తాను జైలుకు వెళ్లినప్పుడు సీఎంపగ్గాలు ఆతిశికి అప్పగించారు..కేజ్రీవాల్. ఇప్పుడు పార్టీ పరాజయానికి ఎలా బాధ్యత వహిస్తారనేది ఆసక్తికరంగా మారింది. పార్టీ పగ్గాలు ఎవరికైనా అప్పగిస్తారా లేక తానే కొనసాగుతారా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక పార్టీ ఏర్పాటయిన తర్వాత.. తొలిసారి ప్రతిపక్ష పాత్ర పోషించబోతోంది..ఆప్. అయితే కీలక నేతలైన కేజ్రీవాల్, మనీష్ సిసోడియా ఓడిపోవడం పార్టీకి ఇబ్బందికరంగా మారింది. మరోవైపు బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్‌ను తట్టుకుంటూ.. తమ పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోవడం కేజ్రీవాల్‌కు పెద్ద సవాలు కానుంది.

అవినీతి వ్యతిరేక పోరాటంతో రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్.. అధికారం చేపట్టాక సంప్రదాయక పొలిటిషియన్‌గా మారిపోయారన్న విమర్శలు వినిపించాయి. సామాన్యుడిని అని చెప్పుకునే కేజ్రీవాల్.. 'శీష్‌మహల్' కట్టుకున్నారన్న విమర్శలు ఎన్నికల ప్రచారంలో బలంగా వినిపించాయి. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ పూర్వ వైభవాన్ని తిరిగి పొందడానికి ఆయన ఎలా మారతారనేది ఆసక్తికరంగా మారింది. ఢిల్లీ దన్నుతో పంజాబ్‌లో కూడా అధికారంలోకి వచ్చింది..ఆమ్ ఆద్మీ పార్టీ. తాజా ఓటమితో పంజాబ్‌లో కూడా ఆ పార్టీకి ఇబ్బందులు తప్పేలా లేవు.

# ఢిల్లీ సిఎంగా ఆతిశీ రాజీనామా

ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని బిజెపి కోరవచ్చునని పార్టీ నేతలు సూచించారు. 'లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా సిఎం ఆతిశీ రాజీనామా పత్రాన్ని అందుకున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకు తన పదవిలో కొనసాగవలసిందిగా ఆమెను ఆయన కోరారు' అని ఢిల్లీ రాజ్ నివాస్ తన అధికార 'ఎక్స్' వేదిక నుంచి పోస్ట్‌లో వివరించింది. ఎల్‌జి శనివారం ఢిల్లీ శాసనసభను రద్దు చేశారు. 70 అసెంబ్లీ సీట్లలోకి 48 సీట్లు గెలుచుకున్న బిజెపి సుమారు 27 ఏళ్ల తరువాత ఢిల్లీలో అధికారంలోకి తిరిగి వచ్చింది. ఆప్ 22 సీట్లు గెలుచుకున్నది. ఈ నెల 5న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేసిన తరువాత నిరుడు సెప్టెంబర్‌లో ఆతిశీ సిఎం పదవిని అధిష్ఠించారు. తమ పార్టీ ఢిల్లీలో 'నిర్మాణాత్మక ప్రతిపక్ష' పాత్ర పోషిస్తుందని ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ ఆదివారం తెలిపారు.

# బీసీల జనాభా తగ్గించారు.. రేవంత్ క్షమాపణ చెప్పాలి: కెటిఆర్

తగ్గించారు. దాదాపు 22 లక్షల మంది ఉన్న వారిని లేనట్లు చిత్రీకరించారు. బీసీల జనాభాను తగ్గించారు. కులగణన పూర్తిగా తప్పుల తడక. కులగణన చిత్తుకాగితంతో సమానమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తగులబెట్టారు. బీసీలకు అన్యాయం చేసి తప్పించుకునే ప్రయత్నం చేయవద్దు. రిజర్వేషన్లు 42 శాతమని బీసీ డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా మాట నిలబెట్టుకోవాలి. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు పెట్టాలి. గతంలో బీసీలకు 50శాతానికి పైగా రిజర్వేషన్లు ఇచ్చాం. అసెంబ్లీ, ఎంపీ, స్థానిక ఎన్నికల్లో అత్యధిక సీట్లు కేటాయించాం' అని కెటిఆర్ చెప్పారు.

## పీఆర్టీయు టీయస్ ఆవిర్భావ దినోత్సవము



**సత్యమేవజయతే నాగల్ గిద్ద** సందర్భంగా జడ్పీఎచ్ యస్ నాగల్గిద్ద ఉన్నత పాఠశాల ఆవరణలో పీఆర్టీయు టీయస్ నాగల్గిద్ద మండల శాఖ ఆధ్వర్యంలో సంఘ వ్యవస్థాపకులు కీ.శే శ్రీ సామల యాదగిరి చిత్రపటానికి నివాళులు అర్పించిన నాగల్ గిద్ద మండల శాఖ అధ్యక్షులు శ్రీ శేరికార్ రమేష్ పీఆర్టీయు టీయస్ పతకావిష్కరణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో నాగల్ గిద్ద మండల పిఆర్టియు టిఎస్ అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలని పెంచడంలో పీఆర్టీయు టీయస్ చేసిన కృషిని వివరించటం జరిగింది ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీ సౌకర్యం అప్రెంటిస్ విధానం రద్దు నోషనల్ ఇంక్రిమెంట్లు మహిళా ఉపాధ్యాయులకు 180 రోజుల ప్రసూతి సెలవులు ఇలా ఎన్నో సౌకర్యాలు సాధించిన సంఘం అని తెలియజేసారు . ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాగ్ నాథ్ గారు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ గణపతి గారు, రాష్ట్ర ఉపాధ్యాక్షు లు బాబు శెట్టి బస్వారాజ్ , జిల్లా సహా అధ్యక్షులు శ్రీశేరి విజయేందర్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు సూర్యకాంత్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ శంకర్ పి ఆర్ టి యు నాయకులు బశెట్టి,ఆనంద్ కుమార్ గురుమూర్తి,రాజు, ప్రశాంత్, ప్రకాష్, కరుణాకర్,శాంసన్, పవన్ రియాజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## .తాండూర్ పట్టణం పాత తాండూర్ లోని శ్రీ కోటేశ్వర దేవాలయ అభివృద్ధికీ 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**వికారాబాద్ టౌన్. సత్యమేవ జయతే** తాండూర్ పట్టణానికి చెందిన గాండ్ల శివరాజ్ మరియు శివ స్వాములు ఈరోజు హైదరాబాద్ లోని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారి నివాసానికి వెళ్లి శ్రీ కోటేశ్వర దేవాలయ సమస్యలను వివరించారు అందురు మహేందర్ రెడ్డి గారు స్పందించి ఆలయం ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులు 10 లక్షల రూపాయలు తమ కోట నుండి ఇస్తానని హామీ ఇచ్చారు అలాగే సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. తాము కోరిన వెంటనే నిధులు మంజూరుపై శివస్వామి భక్తులు మహేందర్ రెడ్డి గారికి ధన్యవాదములు తెలిపారు... అలాగే ఈనెల 13న నిర్వహించే శివపార్వతుల కల్యాణ మహోత్సవానికి మరియు 26న నిర్వహించే లక్షద్వీప అర్చన కార్యక్రమం లో పాల్గొనాలని మహేందర్ రెడ్డి గారిని కోరారు...

ఇట్టి కార్యక్రమం లో గాండ్ల శివరాజ్ గురుస్వాములు ఉప్పరి నర్సిములు, భీము, మల్లపాటి రవికుమార్, మంతటి వీరన్న, గిరిజపురం సాయికుమార్, రాజు, అనిల్ కుమార్ శ్రీనివాస్, నర్సిములు, మామిడి సాయికుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు...

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**సత్యమేవ జయతే – శ్రీరంగాపూర్**శ్రీరంగాపూర్ – శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీ వాసి లిబీసమ్మ గారి శాంతయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.

ఇట్టి విషయం తెలుసుకున్న అంబేద్కర్ కాలనీ ఉద్యోగులు ఉపాధి కార్మికులు ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు వారికి తోచిన విధంగా సహాయం చేయడం జరిగింది ఇట్టి మొత్తం 6700 రూపాయలుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు, జె రాము సహాయక కార్యదర్శి , బీ,అశోక్ కోశాధికారి ,జి క్రాంతి కుమార్ ప్రధాన కార్యదర్శి గార్ల ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు డీ శ్రీనివాసులు , ఎన్ మొగిలి, ఆర్పి బీసన్న , కే భాస్కర్, జే ఆంజనేయులు ,జే కురుమూర్తి , డాక్టర్ కురుమన్న జే అర్జున్ ,బీ సంపత్ , బీ రాజు , మరియు కుటుంబ సభ్యులు కాలనీ పెద్దలు పాల్గొనడం జరిగిందిలి

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉండాలి..

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యం.డి అజీజ్..



ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ

**సత్యమేవ జయతే/హత్నూర:**స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని, పార్టీ కట్టుబాట్లుకు లోబడి ప్రతి ఒక్కరూ పని చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అజీజ్ పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికలకు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి , మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి నాయకత్వంలో హత్నూర మండలం లోని జెడ్పిటిసి ఎంపీటీసీ లు, సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. మండలంలోని గ్రామాలలో ముఖ్య నాయకులు కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో కృషి చేయాలి పార్టీ ప్రతిష్టకోసం కష్టపడే వారికే ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండట%శీ% కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉద్యమ పార్టీ దూరం.. ఇక పోటీ లేనట్లేనా..?



**సత్యమేవ జయతే – తెలంగాణా** తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు వద్దు.. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దంకండి అంటూ గులాబీ పెద్దలు ఇస్తున్న పిలుపు వెనక వ్యూహం ఏంటి..? ఎందుకోసం పోటీ చేయడం లేదు..? ప్రతి ఎన్నికల్లో సై అనే బీఆర్ఎస్ సైలెంట్ అయిపోయింది. మరోవైపు ఆశావాహులు మాత్రం ఇండిపెండెంట్గా బరిలో దిగేందుకు రెడీ అవుతున్నారు.. పదిహేనేళ్లుగా అక్కడ గులాబీ గుబాళింపు ఓ రేంజ్ అన్నట్లు..! ఏ ఎన్నిక జరిగినా కారే దూసుకుపోయేది. కట్ చేస్తే ఇప్పుడు సీన్ మొత్తం రివర్స్ అయ్యింది. ఒక ఎమ్మెల్సీ ఎన్నిక విషయంలో తర్జన భర్జన పడుతోంది ఉద్యమ పార్టీ. ఇంతకీ ఆ ఎన్నికేంటి? పింక్ పార్టీ సైలెన్స్కు కారణమేంటి..? అన్నదీ హాట్ టాపిక్గా మారింది. ఇటీవల గులాబీ బాస్ కేసీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై క్షేత్ర స్థాయిలో ప్రజలు చాలా కోపంగా ఉన్నారు. కాంగ్రెస్ నేతలు కనిపిస్తే కొట్టేంత కోపం మీద ఉన్నారని తనదైన శైలిలో విమర్శలు చేశారు. తాను కొడితే మామూలుగా ఉండదు అంటూ కార్యకర్తలను ఉత్తేజపరిచే ప్రయత్నమూ చేశారు. ఆ నేపథ్యంలోనే పార్టీకి పట్టుకొమ్మలాంటి ఉత్తర తెలంగాణలో జరుగతున్న టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను క్యాష్ చేసుకునే అవకాశాన్ని మాత్రం వదిలేస్తున్నారట. మరోవైపు బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడి త్వరలోనే ఎన్నికలు వస్తాయని శ్రేణులు సిద్దంగా ఉండాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ విషయం పట్టించుకోకుండా అసెంబ్లీ ఉప ఎన్నికలకు రెడీగా ఉండండి. స్థానిక ఎన్నికలకు సమాయత్తంగా ఉండండి అంటూ చెబుతున్నారట చిన్న బాస్. ప్రత్యర్థులతో కలబడి నిలబడాల్సిన సమయంలో కాడెత్తేసే విధంగా మాటలు చెప్పడం వెనక దాగిఉన్న మర్మమేంటి అనేది హాట్ టాపిక్ అయింది. పార్టీ పెద్దలు వేదికల మీద చెబుతున్న దానికి గ్రౌండ్లో ఉన్న రియాల్టీకి సరిపోవడం లేదట. లేకపోతే పార్టీకి గుండెకాయ లాంటి చోట జరుగుతున్న ఎన్నికలను గులాబీ పార్టీ ఎందుకు నెగ్లెక్ట్ చేస్తుంది..? టైట్ ఫైట్ ఇవ్వాల్సిన చోట పెద్ద లీడర్లు లైట్ అన్నట్టుగా ఎందుకు ఉంటున్నారు అనేది అర్థంగాక క్యాడర్ బుర్రలు హీటెక్కుతున్నాయట..

ఎన్నికలు వచ్చాయంటే కారు పార్టీ టికెట్ కోసం ఓ రేంజ్లో పోటీ ఉండేది. ఆ పార్టీకి స్ట్రాంగ్ జోన్గా పరిగణించే ఉత్తర తెలంగాణలో అయితే టికెట్ వస్తే అదే పదివేలు అన్నట్టుగా ఉండేది. దానికి తగ్గట్టుగానే ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్ పార్టీకి ఇతర పార్టీలకు మధ్యే పోటీ అన్నట్టుగా ఉండేది. కానీ ప్రస్తుతం సీన్ రివర్స్ అయింది. గత రెండు దశాబ్దాలుగా చాంపియన్ గా ఉన్న గులాబీ పార్టీకి ఎన్నికల్లో పోటీ చేయాలంటే గుబులు మొదలయిందట.

ప్రస్తుతం జరుగుతున్న పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ బరిలోకి దిగకపోవడంపై పలు రకాల చర్చలు జోరందుకున్నాయి. నాలుగు ఉమ్మడి జిల్లాలు, 42 అసెంబ్లీ స్థానాలు, ఆరు పార్లమెంట్ స్థానాల్లో ప్రభావం చూపించే ప్రతిష్టాత్మక ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీ పోటీ చేయకపోవడం రాజకీయంగా హాట్ టాపిక్గా మారింది. పార్టీ అగ్రనేత కేసీఆర్ సహా హరీష్, కేటీఆర్, కవితలు ఈ స్థానం పరిధిలోనే ప్రాతినిధ్యం వహిస్తుండటం విశేషం. సమకాలీన రాజకీయాల్లో సమర్ధవంతమైన స్ట్రాటజీ ఉన్న నేతగా కేసీఆర్కు పేరుంది. సర్వేలు, ఒపినీయన్స్ ఆధారంగా పక్కా ప్లాన్తో బరిలోకి దిగుతాడనే పేరున్న వ్యూహకర్త, ఎన్నికల్లో పోటీకి వెనుకంజ ఎందుకు వేస్తున్నారనేదీ డాలర్ల ప్రశ్నగా మిగిలింది. వరుస ఓటముల ప్రభావం ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల పట్టభద్రుల స్థానం ఎన్నికలపై పడిందట. అదీగాక పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఈ స్థానానికి జరిగిన ఎన్నికల్లో ఓడిపోవడం కూడా అధినేత అనాసక్తిగా ఉండటానికి ఓ కారణమంటున్నారు నేతలు.

గత మూడు నెలల నుంచే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు చేసుకుంటున్నారు అన్ని పార్టీల అభ్యర్థులు. బీఆర్ఎస్ తరపున కూడా పలువురు ఆశావహులు తమ ప్రయత్నాలు తాము చేసుకున్నారు.. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ గులాబీ పార్టీ నుంచి పోటీ విషయంలో ఎటువంటి సంకేతాలు లేకపోవడంతో పోటీ చేద్దాం అనుకున్నవారు సైలెంట్ అయ్యారు. కాంగ్రెస్ తన ఆనవాయితికి భిన్నంగా ఈసారి నామినేషన్ల కంటే ముందుగానే అభ్యర్థిని ప్రకటించడంతో ఆ పార్టీ నుంచి టికెట్ ఆశించి భంగపడిన వారిని బరిలో దింపేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా గులాబీ నేతలు ప్రయత్నాలు చేశారట.

అభ్యర్థి సొంత బలానికి పార్టీ మద్దతు తోడైతే విజయం సాధించే అవకాశాలున్నాయని పార్టీ పెద్దలు కేటీఆర్, హరీష్లను కన్విన్స్ చేసే ప్రయత్నాలు చేశారట. ఇదే విషయాన్ని అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారట. పోటీ గురించి ఆయనకు వివరించే ప్రయత్నం చేయగా ఆయన మౌనమే ఆయన సమాధానం కావడంతో మిన్నకుండిపోయారట ఆ ఇద్దరు నేతలు. దీంతో చేసేదేమీ లేక ఆశలు వదులుకోవాలని ఉమ్మడి కరీంనగర్ నేతలకు సంకేతాలిచ్చేశారట.

ఇదిలావుంటే, మరి కొద్దిసేపట్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించబోతుందని సోషల్ మీడియాలో హల్చల్ చేసిన గులాబీ దళం ఒక్కసారిగా సైలెంట్ అయ్యింది. మరోవైపు నియోకవర్గ స్థాయిలో పట్టించుకోవాల్సిన ఇంచార్జీలు నేతలు తమకేం పట్టనట్టు ఉండటం%శా% ఇప్పుడు పార్టీ కీలకమైన ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో నవ్వే వారి ముందు బొక్కా బోర్లా పడ్డట్టుగా మారిందట గులాబీ పార్టీ చోటా మోటా నేతల పరిస్థితి. పైగా అన్ని పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడిలో ఉంటే తమను మాత్రం స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని లీడర్లు పిలుపు నివ్వడంతో పుండు మీద కారం చల్లినట్టుగా మారిందట.

అయితే పట్టభద్రుల ఎన్నికల్లో పోటీకి వెనుకంజ వేయడం వెనక వేరే వ్యూహాలు ఉన్నాయట ఆ పార్టీకి. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలంటే వ్యయప్రయాసలతో కూడి వ్యవహారం కావడం.. నాలుగు ఉమ్మడి జిల్లాలకు తెలిసిన నేత దొరక్కపోవడం ఓ కారణమంటున్నారు. అదీగాక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో కొన్ని ఉద్యోగాలు ఇవ్వడంతో గ్రాడ్యుయేట్స్ ఆ పార్టీ పట్ల సాఫ్ట్ కార్నర్తో ఉన్నారనే నిర్ధారణకు వచ్చారట గులాబీ బాస్. మూడు నెలల క్రితం నిర్వహించిన ఓ సర్వే రిజల్ట్ ఏమంత ఆశాజనకంగా లేకపోవడంతో బరిలోకి దిగడం లేదనే ప్రచారం సాగుతుంది. మరోవైపు, బీఆర్ఎస్ టికెట్ ఆశించిన నేతలు ఇప్పుడు ఇండిపెండెంట్ గా బరిలోకి దిగనున్నారు. ఫిబ్రవరి పది వరకు నామినేషన్స్ గడువు ఉంది. చూడాలి మరీ చివరి క్షణంలో ఏ నిర్ణయం వస్తుందో..!

# వామ్మో.. బ్రెయిన్ నిండా కన్నింగ్ ఐడియాలే.. మీర్‌పేట్ మర్డర్ కేసులో సంచలన నిజాలు.





.

**సత్యమేవ జయతే %–% హైదరాబాద్**హైదరాబాద్ : మనుషులున్నారు జాగ్రత్త.. ఒకడి టార్గెట్ 100– మరొకడి గురి 300.. స్నేహం ప్రేమ ముసుగులో కామోన్మాదాలు ..కులం కుల్లుతో పరువున్మోదాలు %శా%శరీరాలతో ఆడుకునే నీచులు.. శవాన్ని ఛిద్రం చేసే కాలంతాకులు %శా%.వీళ్లు వాళ్లు మరెవరో కాదు..మనలో ఒకరు.. మన మధ్యే వున్నారీ నరరూప రాక్షసులు..సోసైటీలో యానిమల్ మార్క్.. ఎందుకిలా? నేరచరితలు కొత్త కాదు..కానీ మచ్చుకైనా మానవత్వంలేని ఈ హింస ఎందుకని?

మూవీని మక్కీ మక్కీ కాపీ కొట్టి ప్రియురాలు శ్రద్ధాను ముక్కలు ముక్కలు నరికేసి..ఫ్రిజ్‌లో పెట్టి.. ఒక్కో అవయవాన్ని పీస్ పీసులుగా చేసి .. పాలిథిన్ కవర్‌లు పెట్టి.. అడవిలే విసిరేశాడు%శా%ఆఫ్తాబ్ ద బ్లడీఫెలో.. ఇక ఢిల్లీ ఆఫ్తాబ్ కి మించి హైదరాబాద్‌లో గురుమూర్తి క్రూరత్వం తెలుగు స్టేట్స్‌ను షాక్‌కు గురిచేసింది. మీర్ పేట్ లో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. భార్య వెంకటమాధవిని అత్యంత పైశాచికంగా చంపి.. దృశ్యం సినిమా తరహాలో కేసును తప్పుదోవ పట్టించబోయిన వైనం క్రైమ్ హిస్టరీలోనే ఓ సంచలనం. సంక్రాంతి రోజు వెంకటమాధవని తీసుకొని సినిమాకు వెళ్లాడు. ఇంటికొచ్చాక గొడవ పడ్డాడు. ఆమె తలను గట్టిగా గోడకేసి కొట్టాడు. మాధవి అక్కడక్కడే చనిపోయింది అనుకోకుండా జరిగిందా? ప్లాన్ ప్రకారమే చంపాడా?..క్షణికావేశంలో జరిగితే భయపడుతాడు. ఎవరికో ఒకరికి చెప్తాడు.లేదంటే పారిపోతాడు. కానీ గుర్తుమూర్తి అలా చేయలేదు. కాయగూరలు కోసినట్టుగా భార్య శవాన్ని ముక్కలు చేశాడు. కాళ్లు, చేతులు, తల, మొండెం వేరు చేసి..ముక్కలుగా నరికి వాటిని పెనంపైన మాడ్చి.. పొడి చూసి.. బూడిదను బకెట్‌లో నింపి.. నింపాదిగా వెళ్లి.. చెరువులో కలిపేశాడు.. చెప్పడానికి వినడానికే ఒళ్లు జలదరించే విధంగా పైశాచికంగా వ్యవహరించాడు. మాజీ జవాన్ గురుమూర్తి క్రిమినల్ మెంటాల్టీ తెలిసి పోలీసులే షాకయ్యారు.

తెలుగురాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఈ కేసును సైంటిఫిక్ ఆధారాలతో ఛేదించారు పోలీసులు. నిందితుడు గురుమూర్తిని అరెస్ట్ చేసి .. బీఎన్ఎస్103(1), 238, 85 సెక్షన్లకింద కేసు నమోదు చేశారు. హత్యకు ఉపయోగించిన 16 వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

దర్యాప్తులో నిజాలు నిగ్గు తేలాయి. భార్యను చంపాలని ముందే నిర్ణయించుకున్న గురుమూర్తి, అనుకున్నట్టుగా ఆపరేషన్ ఫినిష్ చేశాడు. సాక్షాలు లేవు కాబట్టీ తనను నిర్వాకం బయటకు రాదనుకున్నారు. మిస్సింగ్ కేసుగా ఎంక్వయిరీ చేపట్టడంతో అతనిలో భయం మొదలైంది. నిజం బయటపడినా తను సేఫ్‌గా ఉండాలని మరో కన్నింగ్ ప్లానేశాడు. ఆవేశంలో కొట్టానని. భయంతో ఆనవాళ్లు మాయం చేశానని ఓ బంధువుకు చెప్పి ఎమోషనల్ గేమ్ ఆడాడు. గురుమూర్తి క్రిమినల్ మెంటాలిటీ ఎంత పీక్స్‌లో ఉందో చెప్పే నిదర్శనం అది. ఇంత చేశాడంటే వాడు మనిషా..మానవ మృగమా? మనుషుల్లో ఇలాంటి వికృత మనస్తత్వం ఎందుకొచ్చి చస్తుంది. అసలు గురుమూర్తి మెంటల్ హెల్త్ కండీషన్ ఏంటీ? అని పరిశీలిస్తే.. సైకోకు మించిన మెంటాలితో ఉంది..

అదీ సంగతి.అనుమానం పెనుభూతం అవుతుంది. పెరుగుతోన్న నేరాలతో పాటు గురుమూర్తిలాంటివారి పైశాచిక మస్తిష్కం ఆందోళన కల్గిస్తోంది. చూడ్డానికి స్మార్ట్‌గా..సిన్సియర్‌గా వున్నాడు. కానీ బ్రెయిన్ నిండా కన్నింగ్ ఐడియాలేని ఖాకీలే నివ్వెరపోయారు . ఫలానా వాడు మంచోడు.. చెడ్డోడని నుదుటి మీద రాసి వుండదు. సో..మంచోళ్లని ఎవర్నీ నమ్మొద్దు..మనుషులున్నారు జాగ్రర్త!!

# పల్లె పోరుకు సిద్ధం! పంచాయతీ ఎన్నికలకు అధికార యంత్రాంగం సన్నద్ధం

**ఎన్నికలెప్పుడొచ్చినా సజావుగా నిర్వహించేలా కసరత్తు**

**బ్యాలెట్ బాక్సులు, పత్రాలు సమకూర్చేపనిలో నిమగ్నం**

**పోలింగ్ కేంద్రాలు, సిబ్బంది ఎంపిక, శిక్షణపై దృష్టి**

**జిల్లాలకు చేరిన ఎన్నికల గుర్తులు**

**సర్పంచ్‌కు 30.. వార్డు సభ్యులకు 20**

**రాష్ట్రంలో 12,848 పంచాయతీలు..**





సత్యమేవ జయతే - హైదరాబాద్హైదరాబాద్ : పల్లె పోరుకు అధికార యంత్రాం గం సిద్ధమవుతోంది. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన కసరత్తు చేస్తోంది. నోటిఫికేషన్ ఎప్పుడొచ్చినా ఎన్నికల ప్రక్రియను సజావుగా చేపట్టడానికి సమాయత్తమవుతోంది. సిబ్బం ది ఎంపిక, వారికి శిక్షణ, పోలింగ్ కేంద్రాల గుర్తిం పు, ఎన్నికల గుర్తులు తదితర అంశాలపై అధికారులు కొద్దిరోజులుగా కసరత్తు చేస్తున్నారు. ఇందు లో భాగంగా వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిర్వహించాల్సిన విధులను కేటాయించారు. తెలంగాణ లో గ్రామాల సంఖ్య పెరగడంతో బ్యాలెట్ బాక్సుల అవసరం మరింత ఏర్పడింది. అందుకే పక్క రాష్ట్రాల నుంచి బాక్సులు తెప్పిస్తున్నారు. అలాగే, గ్రామాలు, వార్డుల వారీగా కావాల్సిన బ్యాలెట్ పత్రాల అవసరాన్ని అంచనా వేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల ఎంపిక ఇప్పటికే పూర్తయ్యింది. ఇక, ఎన్నికల్లో విధులు నిర్వహించడానికి ఉపాధ్యాయులతోపాటు ఇతర శాఖల ఉద్యోగులను గుర్తించారు. పలుచోట్ల సిబ్బందికి శిక్షణ కొనసాగుతోంది. ఇక, ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులకు కేటాయించే గుర్తులు కూడా సిద్ధమైనట్టు సమాచారం.

పంచాయతీ గుర్తులివే..

గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గుర్తులపై తుది కసరత్తు పూర్తయ్యింది. సర్పంచ్ అభ్యర్థులకు 30 గుర్తులు, వార్డు సభ్యులకు 20 గుర్తులను ఆమోదించినట్లుగా తెలుస్తోంది. దాదాపు ఇవే గుర్తులు ఖరారయ్యే అవకాశం ఉంది.

సర్పంచ్ గుర్తులు:

ఉంగరం, కత్తెర, బ్యాటు, ఫుట్‌బాల్, లేడీ పర్సు, టీవీ రిమోట్, టూత్ పేస్టు, స్పానర్(పానా), చెత్త డబ్బా, బ్లాక్ బోర్డు, బెండకాయలు, కొబ్బరితోట, వజ్రం, బకెట్, డోర్ హ్యాండిల్, టీ జల్లెడ, చేతికర్ర, మంచం, పలక, టేబుల్, బ్యాటరీ లైట్, బ్రష్, క్రికెట్ బ్యాటర్, పడవ, బిస్కెట్, పిల్లనగ్రోవి, చైను, చెప్పులు, బెలూన్, క్రికెట్ వికెట్లు

వార్డు సభ్యుల గుర్తులు

గౌను, గ్యాస్‌స్టవ్, స్టూల్, గ్యాస్ సిలిండర్, బీరువా, విజిల్, కుండ, డిష్ యాంటీనా, గరాటా, మూకుడు, ఐస్‌క్రీం, గాజుగ్లాసు, పోస్టు డబ్బా, ఎన్వలప్ కవర్, హాకీ స్టిక్ మరియు బంతి, నెక్ టై, కటింగ్ ప్లేయర్, పెట్టె, విద్యుత్ స్తంభం, కెటిల్.

రిజర్వేషన్లపై ఉత్కంఠ..

రాష్ట్రంలోని పల్లెల్లో ప్రస్తుతం ఎన్నికల రిజర్వేషన్లే హాట్‌టాపిక్‌గా మారాయి. సామాజిక వర్గాల వారీగా ఆశావహులు పోటీకి సిద్ధమయ్యారు. పం చాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు అనుకూలించకుం టే స్థానిక ఎన్నికల వైపు గురిపెడుతున్నారు. పం చాయతీ ఎన్నికల్లో సగం దాకా మహిళా రిజర్వేషన్లు ఉండడంపైనా తర్జనభర్జన పడుతున్నారు. అయితే, రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. ఎన్నికల నిబంధనల ప్రకారం ఆయా గ్రా మాల్లో సామాజికవర్గాల జనాభాశాతం, మహిళల సంఖ్యతోపాటు గతంలో వరుసగా మూడుసార్లు వచ్చిన రిజర్వేషన్లను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నట్లుగా తెలిసింది. గతసారి వచ్చిన రిజర్వేషన్ ఈసారి మారవచ్చని అంటున్నారు. తమ గ్రామానికి ఫలానా రిజర్వేషన్‌ను కేటాయించాలని అధికారులకు వినతిపత్రాలు కూడా అందజేస్తున్నారు.

మొత్తంగా ఎన్నికల కోడ్ వెలువడకముందే రిజర్వేషన్ల అంశం పల్లెల్లో ఉత్కంఠ రేపుతోంది. ఇక పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం రాష్ట్రవ్యాప్తంగా 12,848 గ్రామ పంచాయతీలను గుర్తించింది. వీటన్నింటికి ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన నివేదిక వివరాలను 'ఆంధ్రజ్యోతి' సంపాదించింది. దాని ప్రకారం మొత్తం 12,848 గ్రామ పంచాయతీల్లో 5,817 ఎంపీటీసీ స్థానాలుండగా, 570 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 868 గ్రామ పంచాయతీలు ఉండగా అక్కడ 352 ఎంపీటీసీ స్థానాలు, 33 జడ్పీటీసీ స్థానాలున్నాయి. ఇక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అత్యల్పంగా 34 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ జిల్లాలో 19 ఎంపీటీసీ, 3 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలకు జరగనున్నాయి.

ఎన్నికల సంఘం ప్రకటన ప్రకారం

రాష్ట్రంలోని పంచాయతీల వివరాలు

| జిల్లా | గ్రామపంచాయతీలు | ఎంపీటీసీలు | జడ్పీటీసీలు |
|---|---|---|---|
| ఆదిలాబాద్ | 473 | 166 | 20 |
| భద్రాద్రి కొత్తగూడెం | 478 | 236 | 22 |
| హన్మకొండ | 210 | 129 | 12 |
| జగిత్యాల | 385 | 216 | 20 |
| జనగాం | 280 | 134 | 12 |
| భూపాలపల్లి | 248 | 109 | 12 |
| జోగులాంబ గద్వాల | 255 | 142 | 13 |
| కామారెడ్డి | 536 | 237 | 25 |
| కరీంనగర్ | 318 | 170 | 15 |
| ఖమ్మం | 579 | 288 | 20 |
| అసిఫాబాద్ | 335 | 127 | 15 |
| మహబూబాబాద్ | 482 | 193 | 18 |
| మహబూబ్‌నగర్ | 423 | 175 | 16 |
| మంచిర్యాల | 306 | 129 | 16 |
| మెదక్ | 492 | 190 | 21 |
| మేడ్చల్ మల్కాజిగిరి | 34 | 19 | 3 |
| ములుగు | 174 | 87 | 10 |
| నాగర్‌కర్నూల్ | 460 | 214 | 20 |
| నల్లగొండ | 868 | 352 | 33 |
| నారాయణపేట | 276 | 136 | 13 |
| నిర్మల్ | 400 | 157 | 18 |
| నిజామాబాద్ | 545 | 307 | 31 |
| పెద్దపల్లి | 266 | 140 | 13 |
| రాజన్న సిరిసిల్ల | 260 | 123 | 12 |
| రంగారెడ్డి | 531 | 232 | 21 |
| సంగారెడ్డి | 633 | 276 | 27 |
| సిద్దిపేట | 508 | 230 | 26 |
| సూర్యాపేట | 486 | 235 | 23 |
| వికారాబాద్ | 594 | 227 | 20 |
| వనపర్తి | 268 | 133 | 15 |
| వరంగల్ | 317 | 130 | 11 |
| యాదాద్రి భువనగిరి | 428 | 178 | 17 |

# సమతా కుంభ్ 2025 ఉత్సవాలు.. 10 రోజుల పాటు ఆధ్యాత్మిక జాతర.. అందరికీ ఆహ్వానం




సత్యమేవ జయతే - ఉత్తరప్రదేశ్ కుంభమేళ : అపర రామానుజులు త్రిదండి శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో 108 దివ్య క్షేత్రాలు వెలిసి ఉన్నటువంటి సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రంలో ఫిబ్రవరి 9వ తేదీ నుంచి 19వ తేదీ వరకు సమతా కుంభ్ 2025 ఉత్సవాలు జరగనున్నాయని త్రిదండి శ్రీ అహోబిలం స్వామి వారు వెల్లడించారు. ఉత్సవారంభ స్నపనం, అంకురారోపణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. అపర రామానుజులు త్రిదండి శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో 108 దివ్య క్షేత్రాలు వెలిసి ఉన్నటువంటి సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రంలో ఫిబ్రవరి 9వ తేదీ నుంచి 19వ తేదీ వరకు సమతా కుంభ్ 2025 ఉత్సవాలు జరగనున్నాయని త్రిదండి శ్రీ అహోబిలం స్వామి వారు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్ లోని శ్రీ రామనగరంలోని సమతామూర్తి దివ్యక్షేత్రంలో సమతా కుంభ్ %-% 2025 మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమై.. 10 రోజులపాటు ఉత్సవాల్లో భాగంగా 108 దివ్య దేశాల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని త్రిదండి శ్రీ అహోబిలం స్వామి వారు తెలిపారు. ఫిబ్రవరి పదో తేదీ నుంచి 17వ తేదీ వరకు కూడా విశేషంగా ప్రతిరోజు సాయంకాలం పూట 18 గరుడ వాహన సేవలు ఉంటాయని వివరించారు. ఈ నెల 15వ తేదీన 108 దివ్య క్షేత్రాల్లో ఉండేటటువంటి పెరుమాళ్ళందరికీ కూడా సాయంకాలం శాంతి కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. ఒకే రోజున ఒకే సమయంలో 108 పెరుమాళ్ళ కళ్యాణాలు చూసే అదృష్టం ఉంటుందని త్రిదండి శ్రీ అహోబిలం స్వామి తెలిపారు.


అలాగే 16వ తేదీన సాయంకాలం 18 దివ్యదేశ పెరుమాళ్లకి తెప్పోత్సవ కార్యక్రమం జరుగుతుంది.. ఇలాంటి వైభవోపేతమైనటువంటి ఎన్నో కార్యక్రమాలు ఈ సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రంలో మనందరికీ దర్శనం ఇవ్వబోతున్నాయని.. ఇలాంటి ఉత్సవాల్లో మనందరం పాలుపంచుకుందామని.. శ్రీ త్రిదండి అహోబిలం స్వామి వారు భగవత్ భక్తులకు స్వాగతం పలికారు.

**రామానుజ %-% నూత్తందాది అంటే ఏమిటి?**

భగవద్రామానుజులపై పరమ భక్తితో తిరువరంగత్తు అముదనార్ అనే శిష్యుడు సమర్పించిన 108 పాశురాలే..ఈ నూత్తందాది! రామానుజులవారిని ఆశ్రయించిన వారికి ఈ సంసారాన్ని జయించే **అనుగ్రహము లభిస్తుందని నమ్మకం!**

సనాతన వేద వైభవాన్ని భక్తులకు అనుగ్రహించిన రామానుజాచార్యులపై ఎనలేని భక్తి విశ్వాసాలతో ఈ నూత్తందాది రచించారు అముదనార్! ఆచార్య రామానుజులపై తన భక్తి ప్రపత్తులు ఉప్పొంగి రచించిన ప్రబంధం అత్యద్భుతం! ఇందులో పాశురం చివరి పదం తర్వాతి పాశురం మొదటి పదం అవుతుంది.

# ఉప ఎన్నికలపై కడియం శ్రీహరి షాకింగ్ కామెంట్స్



సత్యమేవ జయతే - హనుమాకొండ హనుమకొండ : బీఆర్ఎస్ స్వార్థపరమైన రాజకీయాలు చేస్తుందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. బీఆర్ఎస్ ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే మంచిదని అన్నారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే మాజీ మంత్రి కేటీఆర్ సంతోషపడుతున్నారని అన్నారు. ఆప్ ఓడిపోవడానికి బీఆర్ఎస్ పార్టీనే ప్రధాన కారణమని చెప్పారు. ఇవాళ(ఆదివారం) హనుమకొండలో మీడియాతో కడియం శ్రీహరి మాట్లాడారు. లిక్కర్ స్కాంతో ఆప్ ఓడిపోయిందని ఆరోపించారు. బీఆర్ఎస్‌తో ఆప్ స్నేహం చేయడంతోనే అధికారం కోల్పోయిందని ఆరోపించారు. ఆప్- కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీ చేస్తే బాగుండేదని అన్నారు. ఆప్ పార్టీ అతిగా ఆలోచించుకొని ఒంటరిగా పోటీ చేసిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.

నాకు వేరే ఆలోచన లేదు..

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ సుప్రీంకోర్టులో ఉందన్నారు. ఈనెల 10వ తేదీన తీర్పు రాబోతుందన్నారు. కోర్టు తీర్పును తప్పకుండా శిరసావహిస్తానని చెప్పుకొచ్చారు. ఉపఎన్నికలు వస్తే తప్పకుండా పోటీలో ఉంటానని స్పష్టం చేశారు. అందులో వెనక్కి పోయేది లేదు...వేరే ఆలోచన లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తేల్చిచెప్పారు.

బీఆర్ఎస్ స్వార్థపరమైన రాజకీయాలు చేస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. బీఆర్ఎస్ ఒక్కసారి వెనక్కు తిరిగి చూసుకుంటే మంచిదని అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను మంత్రులు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అని గుర్తుచేశారు. ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు సుద్ధపూసలాగా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. బీఆర్ఎస్‌కు ఫిరాయింపుల మీద మాట్లాడే నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ చేస్తే సంసారం.. తాము చేస్తే వ్యవభిచరమా? అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రశ్నించారు.

# జోగిపేట పట్టణంలో శ్రీ కేతకీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి ఆలయం నిర్మాణ పునః విగ్రహా ప్రతిష్ఠాపన మహోత్సవము



సత్యమే జయతి: వట్పల్లి సందర్భంగా శ్రీ శ్రీ మదవానంద స్వామి వారి దివ్య ఆశీస్సులతో చిదిరే క్రిష్ణ మూర్తి పంతులు గారి నేతృత్వంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య మరియు కురుమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు స్వామీ వార్ల విగ్రహాలకు పంచామృత అభిషేకం నిర్వహించారు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డి బి నాగభూషణం, చాపల వెంకటేశం, సురేందర్ గౌడ్, పిట్ల లక్ష్మణ్, సురోత్తం రెడ్డి, ప్రవీణ్ కుమార్, ప్రదీప్ గౌడ్ పాల్గొన్నారు ఈ అభిషేకం కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు

# స్కూల్ నుంచి అలస్యంగా వచ్చాడని, 14ఏళ్ల కొడుకుని కొట్టి చంపి కన్న తండ్రి!



సత్యమేవ జయతే - యాదాద్రి భువనగిరియాదాద్రి భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఆరేగూడెం గ్రామంలో దారుణం వెలుగు చూసింది. కుమారుడిని కొట్టి చంపిన తండ్రి, గుట్టుచప్పుడు కాకుండా అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశాడు. ఇంతలోనే పోలీసుల ఎంట్రీతో అసలు విషయం బయటపడింది. దీంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. పిల్లలను క్రమశిక్షణలో ఉంచేందుకు తల్లిదండ్రులు ప్రయత్నిస్తుంటారు. ఇందుకోసం సామ దాన దండోపాయాలను అనుసరిస్తుంటారు. కానీ ఒక్కొక్కసారి అలాంటి పద్ధతులు వికటిస్తుంటాయి. అయితే మద్యం మత్తులో చేసిన పని వికటించి ఓ తండ్రి కడుపు కోతను మిగుల్చుకున్నాడు. మద్య మత్తులో కన్న కొడుకును ఎందుకు కడతేర్చాడో తెలుసుకోవాలంటే ఏ స్టోరీ చదవాల్సిందే..!

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఆరేగూడెం గ్రామానికి చెందిన కట్టా సైదులు దంపతులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. ముగ్గురు పిల్లలను ఉన్నంతలో తమ పిల్లలను చదివించి పెద్ద చేయాలని భావించారు. పిల్లలను తమ స్థాయికి మించి ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తున్నారు. అయితే కొంతకాలంగా తండ్రి సైదులు మద్యానికి బానిస అయ్యాడు. నిత్యం మద్యం తాగిస్తూ కుటుంబ సభ్యులను వేధిస్తున్నాడు.

ఇదిలావుంటే చిన్న కొడుకు భాను(14) చౌటుప్పల్ లోని అన్న మెమోరియల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. శనివారం(ఫిబ్రవరి 8) అన్న మెమోరియల్ స్కూల్ లో జరిగిన ఫేర్‌వెల్ పార్టీలో భాను కూడా పాల్గొన్నాడు. ఫేర్‌వెల్ పార్టీకి వెళ్లి రాత్రి ఆలస్యంగా ఇంటికి వచ్చాడు భాను. దీంతో మద్యం మత్తులో ఉన్న తండ్రి సైదులు ఆగ్రహంతో కొడుకు భానును చితకబాదాడు. భాను ఛాతిపై దెబ్బలు బలంగా తగలడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. వెంటనే ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. భానును పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని చెప్పారు. పోస్టుమార్టం అవసరం లేదని మృత దేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకువచ్చారు. ఈ ఘటనపై ప్రభుత్వ ఆసుపత్రి వర్గాలు కూడా పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. తాను కొట్టిన దెబ్బలకు కొడుకు చనిపోయిన విషయాన్ని ఎవరికి చెప్ప వద్దని భార్యను కూడా సైదులు బెదిరించాడు. తెల్లవారుజామున గుట్టుచప్పుడు కాకుండా భాను మృతదేహాన్ని ఖననం చేసేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. అయితే, గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు అంత్యక్రియలను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, కుటుంబ సభ్యులకు మధ్య వాగ్వాదం జరిగింది.

చివరికి భానును తండ్రి హతమార్చినట్లు నిర్ధారించారు. పోలీసులు భాను మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే మద్యం మత్తులో తన చిన్న కొడుకుని తండ్రి సైదులు కడ తీర్చడం, మద్యం మత్తుకు నిండు జీవితాన్ని బలి చేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## 38 వ హజ్రత్ సయ్యద్ ఆబేద్ హుసేన్ చిస్తి ఉర్సు ఉత్సవాలు..




శివారులో గల దౌల్తాబాద్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఈనెల ఫిబ్రవరి 17 న సోమవారం హజ్రత్ సయ్యద్ ఆబేద్ హుస్సేన్ చిస్తీ రహ్ మతుల్లా అలై ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 17 న సోమవారం సందల్ ముబారక్ (గంధం) ఊరేగింపు 18 న మంగళవారం చిరాగా ( దీపారాధన ) సమ కార్యక్రమం 19 న ఖత్మా ఖురాన్ జియారత్ ఫాతిహా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలకు కర్ణాటక, హైదరాబాద్ తదితర రాష్ట్రాల , జిల్లాల వివిధ గ్రామాల నుండి భక్తులు ప్రజలు కులమతాలకు అతీతంగా పాల్గొంటారని వారు పేర్కొన్నారు. మూడు రోజులు పాటు అన్నదాన కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని భక్తులకు ప్రజలకు సౌకర్యార్థం ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు ఎవరు తెలిపారు. ఈ ఉర్సు ఉత్సవాలకు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

సత్యమేవ జయతే



## చిలుకూరు బాలాజీ ఆలయ పూజారిపై దాడి.. సంచలనం రేపుతున్న ఘటన.



**సత్యమేవ జయతే – రంగారెడ్డి** రంగారెడ్డి : వీసా బాలాజీ టెంపుల్‌గా పేరున్న చిలుకూరు బాలాజీ ఆలయంలో రంగరాజన్ ప్రధాన అర్చకుడిని చేస్తున్న విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా మ్నొయినాబాద్ పరిధిలోని ఆలయానికి సమీపంలోనే అర్చకుడు కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు.

చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ కుటుంబంపై దాడి జరిగింది. కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు హిందూ సంస్థ పేరుతో పూజారి ఇంట్లోకి ప్రవేశించి దాడి చేసినట్లు ఆలయ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగరాజన్, అతని కుమారుడిపై విచక్షణారహితంగా దాడి చేసి కొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటన జరిగి మూడ్రోజులు కాగా తాజాగా వెలుగులోకి వచ్చింది.

అసలేం జరిగిందంటే..

వీసా బాలాజీ టెంపుల్‌గా పేరున్న చిలుకూరు బాలాజీ ఆలయంలో రంగరాజన్ ప్రధాన అర్చకుడిని చేస్తున్న విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా మ్నొయినాబాద్ పరిధిలోని ఆలయానికి సమీపంలోనే అర్చకుడు కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. మూడ్రోజుల కిందట పూజా కార్యక్రమాల అనంతరం రంగరాజన్ తన నివాసానికి చేరుకున్నారు. అయితే రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కోరుతూ కొంతమంది వ్యక్తులు పూజారి ఇంటికి వెళ్లారు. వారిని ఇంట్లోకి ఆహ్వానించిన ఆయన మాటలు కలిపారు.

అయితే వచ్చిన వారి ప్రవర్తన, మాట తీరు సరిగా లేకపోవడంతో మద్దతు ఇచ్చేందుకు అర్చకుడు నిరాకరించారు. దీంతో అక్కడే ఉన్న రంగరాజన్ కుమారుడిపై నిందితులు దాడికి పాల్పడ్డారు. అనంతరం రంగరాజన్‌పైనా దాడి చేసి తీవ్రంగా కొట్టారు. కాగా, ఘటనపై ఆలయ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వారితోపాటు సహకరించిన వారినీ పట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. వీరరాఘవరెడ్డి అనే వ్యక్తే దాడి చేసినట్లు గుర్తించారు. అనంతరం అతనితోపాటు 20 మంది అనుచరులను సైతం అదుపులోకి తీసుకున్నారు.



సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్ . వికారాబాద్ మాజీ కౌన్సిలర్ రమేష్ గౌధ్ ను పరామర్శించిన వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్. ... వికారాబాద్ మండలం నారాయణపూర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టి నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ గారి బాబాయ్ వీరయ్య గౌడ్ మరణించడంతో. వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ ఈ కార్ర్యమంలో వికారాబాద్ మండల అధ్యక్షుడు. కమల్ రెడ్డి పడిగల అశోక్ మహిపాల్ రెడ్డి తదతరులు పాలుగోన్నారు

## పరిశుద్ధ సిలువగుట్ట జాతర మహెూత్సవానికి హాజరై గుట్టకు చేరుకున్న రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



పరిగి నియోజకవర్గంలోని సత్య నారాయణ స్వామి వ్రతం లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.... వికారాబాద్ టౌన్ సత్యమేవ జయతే .మహ్మదాబాద్ లో మాజీ మంత్రి స్వర్గీయ శ్రీ కమతం రాంరెడ్డి గారి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి గారి నివాసంలో జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌ. శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు. వారితో పాటుగా పాల్గొన్న పరిగి శాసనసభ్యులు టి. రాంమోహన్ రెడ్డి గారు, వికారాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శశాంక్ రెడ్డి గారు తదితరులు. ఉన్నారు

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో రూ.23 లక్షల బ్యాగ్ పోయింది?



**సత్యమేవ జయతే– నల్గొండ** నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి వద్ద బస్సులో రూ.23లక్షల నగదుతో ఉన్న బ్యాగ్ చోరీ కలకలం రేపింది,ఆదివారం ఉదయం విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును టిఫిన్ చేసేందుకు నార్కెట్‌పల్లి సమీపంలోని ఓ హెూటల్ వద్ద ఆపారు. అందులో ప్రయాణిస్తున్న వ్యక్తి నగదు బ్యాగ్‌ను బస్సులో ఉంచి టిఫిన్ చేసేందుకు దిగారు. తిరిగి వచ్చి చూసి నగదు మాయమైనట్లు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

## తెలంగాణ కుల గణనపై భీమ్ ఆర్మీ చీఫ్ వనం మహేందర్ తీవ్ర అభ్యంతరం %-% కేంద్రం వెంటనే కుల జన గణన చేపట్టాలని డిమాండ్




**సత్యమేవ జయతే : హైదరాబాద్** హైదరాబాద్, ఫిబ్రవరి 02: తెలంగాణలో కుల గణన వివరాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ సర్వే ప్రకారం రాష్ట్ర మొత్తం జనాభా 3,54,77,554 కాగా, బీసీల జనాభా 46.25%, ఎస్సీలు 17.43%, ఎస్టీలు 10.45% గా పేర్కొన్నారు. అయితే, ఈ గణాంకాలు సత్యసంధంగా లేవని, బీసీల, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు తక్కువగా చూపిస్తూ, అవగాహనలో లోపాలు ఉన్నాయని భీమ్ ఆర్మీ చీఫ్ వనం మహేందర్ విమర్శించారు.

తెలంగాణ కుల గణన ప్రకారం జనాభా

మొత్తం జనాభా %- 3,54,77,554
%మొత్తం కుటుంబాలు %- 1,12,15,134
%ఎస్సీ జనాభా %- 61,84,319 (17.43%)
%ఎస్టీ జనాభా %- 37,05,929 (10.45%)
%బీసీ జనాభా %- 1,64,09,179 (46.25%)
%బీసీ ముస్లింలు %- 35,76,588 (10.85%)
%ఓసీ ముస్లింలు %- 8,80,424 (2.48%)
%మొత్తం ముస్లింలు %- 12.56%
%ఓసీ జనాభా %- 15.79%

%భీమ్ ఆర్మీ చీఫ్ వనం మహేందర్ అభ్యంతరాలు

- ఈ గణాంకాలు వాస్తవికంగా లేవు, 2011 జనాభా గణన ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల జనాభా అధికంగా ఉంది.
- 2014లో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52%కి పైగా ఉన్నట్లు వెల్లడైంది.
- ప్రస్తుత 2024 గణనలో బీసీల సంఖ్య తగ్గడం అనుమానాస్పదంలి, ఇది బీసీల రిజర్వేషన్ల పెంపుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. - రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు గణాంకాలు చూపిస్తోందనిలి, కేంద్ర ప్రభుత్వం వెంటనే సక్రమమైన కుల గణన చేపట్టాలని డిమాండ్. - బీసీలకు ప్రస్తుతం ఉన్న 27% రిజర్వేషన్లు 47%కి పెంచాలిలి, ఎందుకంటే వారి జనాభా దాదాపు 50%కి సమానంగా ఉంది.
- జనాభా ప్రాతిపదికన ప్రతి వర్గానికి తగిన రిజర్వేషన్ కల్పించాలిలి, రిజర్వేషన్ల పంపిణీలో పారదర్శకత ఉండాలి.

భీమ్ ఆర్మీ డిమాండ్లు

కేంద్ర ప్రభుత్వం వెంటనే నిజమైన కుల గణన చేపట్టాలి.
బీసీలకు 27% రిజర్వేషన్‌ను 47%కి పెంచాలి.
ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల జనాభా తగ్గించి చూపే కుట్రలను అరికట్టాలి.
ప్రభుత్వం నిర్వహించిన కుల గణనపై పూర్తిస్థాయిలో సమీక్ష జరపాలి.
వాస్తవ గణాంకాలను ప్రజలకు వెల్లడించాలి.

భవిష్యత్ కార్యాచరణ

భీమ్ ఆర్మీ తెలంగాణ వ్యాప్తంగా అవగాహన ర్యాలీలు, నిరసనలు నిర్వహించనున్నట్లు వనం మహేందర్ తెలిపారు. కుల గణనలో నిజమైన గణాంకాలు వెల్లడించే వరకు పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

## దళితులంటే రఘురామకి చులకన -అక్రమణల తొలగింపు బాధితులను పరామర్శించేందుకు ఏటమ్ నాయకులు వెళ్లితే తప్పా

- విద్వేషాలు రెచ్చగొట్టడానికి వచ్చారని తప్పుడు ప్రచారాలు చేయడం నీతిమాలిన చర్య
-ఏటమ్ స్టిక్కర్ ఉన్న వాహనంతో అక్కడికి నాయకులు వెళ్ళడం నేరమా
-సీనియర్ ఐపిఎస్ అధికారి పి.వి.సునీల్ కుమార్ కి అన్ని ఆపాదిస్తారా
బాధ్యత గల పదవిలో ఉండి ఇష్టం వచ్చినట్లు నోరుపారేసుకుంటారా
-ముఖ్యమంత్రి చంద్రబాబు అండదండలున్నాయని అవాక్కులు చవాక్కులు మాట్లాడతారా
వాస్తవాలను వక్రీకరించి ఏఐమ్ పై అక్కసు ప్రదర్శిస్తే సహించం
దళితులపై కుట్రలు పన్నితే గట్టిగా బుద్ధి చెబుతాం
- దళితుల ఆశా జ్యోతి సునీల్ కుమార్ జోలికి వస్తే ఖబడ్దార్
- హెచ్చరించిన దళిత సంఘాల జెఏసి నేతలు
- చీప్ పోలిటిక్స్ మానుకోవాలని రఘురామకి సూచన



**సత్యమేవ జయతే – అమరావతి** అమరావతి: బాధ్యతగల పదవిలో ఉన్న ఏపి డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజుకి దళితుంటే చులకన అని దళితసంఘాల జెఏసి నేతలు మండిపడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని ఆకివీడులో చెరువుల అక్రమణ తొలగించడంతో నిరాశ్రయులైన దళితులు, బడుగు బలహీన వర్గాల వారిని పరామర్శించేందుకు ఏఐమ్ నాయకులు వెళ్ళితే వారు విద్వేషాలను రెచ్చగొట్టేందుకు వచ్చారని తప్పుడు ప్రచారాలు చేయడాన్ని వారు ఖండించారు ఆక్రమణల తొలగింపు బాధితులను పరామర్శించేందుకు ఏఐమ్ నాయకులు వెళ్లితే తప్పేంటని ప్రశ్నించారు. ఏజమ్ స్టిక్కర్లు ఉన్న వాహనంలో దళిత నేతలు అక్కడకు వెళ్ళడం నేరమెలా అవుతుందని ధ్వజమెత్తారు. రఘురామకృష్ణం రాజు తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి సీనియర్ ఐపిఎస్ అధికారి పి.వి. సునీల్ కుమార్ పై అవాక్కులు చవాక్కులు మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రతి దాన్ని సునీల్ కుమార్ కి ఆపాదించడం రఘురామకృష్ణం రాజుకి అలవాటైపోయిందని ధ్వజమెత్తారు. దళితుల అభ్యున్నతి కృషి చేస్తున్న సునీల్ కుమార్ పైనా, దళిత సమస్యలపై పోరాటం సాగిస్తున్న ఏఐమ్ పైన రఘురామకి ఎందుకు అంత అక్కసని మండిపడ్డారు. సునీల్ కుమార్ ను సస్పెండ్ చేయాలని రఘురామ కృష్ణం రాజు డిమాండ్ చేయడం సిగ్గచేటని విమర్శించారు. బాధ్యతగల పదవిలో ఉండి ఇష్టం వచ్చినట్లుగా ఆయన నోరుపారేసుకోవడం చూస్తుంటే అధికారం ఉందని రెచ్చిపోతున్నట్లుగా కనిపిస్తుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎన్ డిఏ ప్రభుత్వం అండదండలున్నాయని అవాక్కులు, చవాక్కులు మాట్లాడుతున్నట్లుగా ఉందని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని ఏఐమ్ పై అక్కసు కనబరుస్తూ నేతలపై కేసులు పెట్టించి వాస్తవాలు వక్రీకరించడం సమంజసం కాదని ధ్వజమెత్తారు. పి.వి. సునీల్ కుమార్ పై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, ఎన్ డిఏ కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న రఘురామకృష్ణం రాజు అధికారం చెలాయిస్తుండడాన్ని అందరూ గమనిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో అంబేద్కర్ ఫ్లెక్సీని చించివేసినప్పుడు రఘురామకృష్ణం రాజుపై చట్టప్రకారం చర్యలు తీసుకోకుండా ప్రభుత్వంలో ఆయన భాగస్వామిగా ఉన్నారని వదిలేసారని గుర్తు చేసారు. అధికారం ఉందని తప్పుడు కేసులు దళితులపై పెట్టిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రఘురామ కృష్ణం రాజు చేసిందంతా చేసి తప్పుడు కేసులను ఏబమ్ నాయకులపై బనాయించి విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వారు వచ్చారని కూతలు కూయడం దారుణమని మండిపడ్డారు. వాస్తవాలను వక్రీకరించి ఏబమ్ పై రఘురామ కృష్ణం రాజు అక్కసు ప్రదర్శించినా, దళితులపై కుట్రలు పన్నితే సహించమని స్పష్టం చేసారు. తాటాకు చప్పుళ్ళకు సునీల్ కుమార్ ఏఐమ్ నాయకులు భయపడేది లేదని తెలియజేసారు. దళితుల ఆశా జ్యోతి సునీల్ కుమార్ జోలికి వస్తే ఖబడ్దార్ అని దళిత సంఘాల నేతలు హెచ్చరించారు. ఇప్పటికైనా రఘురామ కృష్ణం రాజు చీప్ పోలిటిక్స్ మానుకోవాలని దళిత సంఘాల జెఏసి నేతలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐయం మరియు మాల సంఘాల జేఏసీ నాయకులు ,ఎఐయం జిల్లా ప్రెసిడెంట్ వాసే ఆనంద్, చాగంటి సంజీవ్ ఐఆర్ఎస్, డాక్టర్ మిండెం సంతోష్, అంబటి నాగేంద్రప్రసాద్, సత్యం మాస్టర్, పాము మని సింగ్, బంటుమిల్లి హరికృష్ణ, నూకపెయ్యి కార్తీక్, మాంద్రు లాజర్, నేతల రమేష్ బాబు ఎఐయం ఏలూరు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 14 ఎకరాల చేరుకు తోట దగ్ధం..... రైతుకు దాదాపు రూ. 7 లక్షల నష్టం





సంవత్సరం కాలంగా ఓ రైతు కష్టపడి 14ఎకరాలో పండించిన చెరుకు పంట చేతికి అందిన సమయంలో పూర్తిగా దగ్ధమైన సంఘటన ఆదివారం జరిగింది. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలపెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన కుమ్మరి లింగయ్యకు ఇదే మండలం ముద్దాయిపేట గ్రామ శివారులో 299,300,301 సర్వే నంబర్లలో 14 ఎకరాల స్వంత భూమిలో చెరకు పంటను సాగు చేశాడు. పంట కోతకు వచ్చిన లేబర్ కోరత కారణంగా ఆలస్యమైంది. సోమవారం పంటను



కోయడానికి లేబర్ తో ఒప్పందం చేసుకుని ఎడుపాయల వనదుర్గ మాత దర్శనానికి వెళ్ళాడు. ఇంతలో పంట మంటలకు తగిలిపోతున్న సమాచారం తెలుసుకుని జోగిపేట ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించాడు. ఫైర్ ఇంజన్ సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడానికి ప్రయత్నాలు చేసిన మంటలు అదుపు కాలేదు. దీంతో రైతుకు దాదాపు 8 లక్షల నష్టం వాటిల్లిందని రైతు లింగయ్య వాపోయాడు.

# ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి




**సత్యమేవ జయతే/హత్నూర:** ప్రభుత్వ భూములను అసైన్డ్ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి నర్సింలు డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా అత్నూరు మండలం కాసాల గ్రామ శివారులోని 336 సర్వే నంబర్ లోని ప్రభుత్వ, అసైన్డ్ భూమిని కొందరు రియాల్టర్లు, భూస్వాములు ఆక్రమించుకున్నారన్న విషయాన్ని తెలుసుకొని సదరు భూములను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆక్రమించుకున్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. భూమిలేని నిరుపేదలకు చెందాల్సిన భూములను ఎకరాల కొద్దీ భూములు ఉన్నవారే ఆక్రమించుకొని అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వ అసైన్డ్ భూములను కాపాడాలని కోరారు. పేద ప్రజలను కలుపుకొని ప్రభుత్వ భూముల రక్షణ కోసం మరో ఉద్యమం చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న పేద ప్రజలకు ఇండ్ల స్థలాల కోసం అట్టి భూమిని కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రవణ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

# కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు







**సత్యమేవ జయతే- ఎల్బీనగర్**

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు: సీపీ సుధీర్ బాబు, త్వరలో ప్రారంభం కానున్న కీసరగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయాల్సిన బందోబస్తు ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ గారు నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ, వైద్యం, రోడ్లు %డ% భవనాలు, మునిసిపల్, దేవాదాయ శాఖల నుండి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సావాల సమయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడం వల్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, విఐపీలతో పాటు సాధారణ భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మహిళా భక్తులు, పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యబృందం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల సౌకర్యార్థం డాక్టర్ల బృందంతో పాటు అంబులెన్సును, బీపీ షుగర్ వంటి వాటితో పాటు ఇతర అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. సురక్షితమైన తాగునీరుతో పాటు వేసవి తాపానికి కొందరు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది కాబట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు విస్తృతంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుధ్య ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని, మహిళల కోసం ప్రత్యేకంగా మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.

కీసర బ్రహ్మోత్సవాలు జరిగే ప్రాంతంలో మద్యపానం మరియు అమ్మకం రెండిటి నిషేధాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయాలని, గుట్ట ప్రాంతంలో ప్రాణాంతకమైన పాములు సంచరించే అవకాశం ఉంది కాబట్టి పాములు పట్టే వాళ్లను మరియు ఆలయ సమీపంలోని చెరువు వద్ద కొందరు భక్తులు ప్రమాదవశాత్తు చెరువులో పడే అవకాశం ఉంది కాబట్టి గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని సూచించారు. ట్రాఫిక్ అధికారులు భారీ సంఖ్యలో వచ్చే వివిధ రకాల వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేయడానికి ఏర్పాట్లు చేయాలని, తగిన సంఖ్యలో బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, డ్రంకెన్ డ్రైవింగ్ టెస్టులు నిర్వహించాలని సూచించారు.

ఆలయ ప్రాంగణంలో అన్ని వైపులా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, కమాండ్ కంట్రోల్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని, మహిళా భక్తుల రక్షణ కోసం షీ టీం బృందాలు కూడా విధుల్లో ఉండాలని పేర్కొన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ సేఫ్టీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే లైట్ల వైరింగ్ వ్యవస్థ వల్ల విద్యుత్ షాక్ వంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీసంఖ్యలో భక్తులు దైవదర్శనం కోసం వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి డిసిపి పివి పద్మజ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, డిసిపి అడ్మిన్ ఇందిర, డిసిపి ఎస్ఓటి రమణారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ మల్లారెడ్డి, డిసిపి శ్యామ్, డీసీపీ సైబర్ క్రైమ్స్ నాగలక్ష్మి, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్ మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారానగర్ డంపింగ్ యార్డ్ రద్దు చేయాలి. నిర్బంధాన్ని ఆపాలి.

**-ప్రజా ప్రభుత్వం డంపింగ్ యార్డ్ సమస్యలకు కు శాశ్వత పరిష్కారాన్ని చూపాలి.**

**జనావాసాలకు దూరంగా అధునాతన టెక్నాలజీని ఉపయోగించి అన్ని రకాల సౌకర్యాలు కల్పించిన తర్వాతనే డంపింగ్ యార్డ్ నిర్మించాలి.**

**-జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించాలి.**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మహబూబ్ ఖాన్**




**సత్యమేవ జయతే -గుమ్మడిదల** గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామం పారానగర్ లో డంపింగ్ యార్డును రద్దు చేయాలని సిపిఐ సంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి. మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రజల నివాసాలకు దూరంగా డంపింగ్ యార్డ్ సంబంధించినటువంటి అన్ని నిబంధనలు పాటిస్తూ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకుండా నివాస ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని గ్రామస్తులు అడ్డుకుంటే 144 సెక్షన్ పెట్టి నిర్బంధాన్ని ప్రయోగించడం అధికారుల చేతకానితనానికి నిదర్శనం అని అన్నారు. జిల్లా కేంద్రమైనటువంటి సంగారెడ్డి పట్టణంలో నిధులు ఉండి స్థలమున్న గ్రేడ్ వన్ మున్సిపాలిటీ కి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయలేకపోతున్నారని జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులందరూ ఉండే చోటే శాశ్వత పరిష్కారం చూపలేని అధికారులు గుమ్మడిదల మండలం నల్లవల్లి పారా నగర్ లో ప్రజలపై నిర్బంధాన్ని ప్రయోగించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలనుకోవడం తగదన్నారు. జిల్లాలో అనేక మున్సిపాలిటీలలో మండల కేంద్రాలలోమేజర్ గ్రామపంచాయతీలలో డంపింగ్ యార్డ్ సమస్య తీవ్రంగా ఉన్నటువంటి మాట వాస్తవమే అయినప్పటికీ ప్రజల నివాసాలకు దూరంగా అధునాతన టెక్నాలజీ వాడుతూ చుట్టూ ప్రహరీ గోడ ఎత్తు పెంచి తడి చెత్త పొడి చెత్త వేరు చేసే వేరు చేసే ప్రక్రియను ప్రారంభించాలి పాలకులు అధికార యంత్రాంగం ఎప్పుడు చెత్త సమస్య వచ్చిన అప్పటికప్పుడే నిర్ణయం తీసుకుంటున్నారు తప్ప డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు పెరుగుతున్న అధునాతన టెక్నాలజీని వాడుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ ప్రహరీ గోడ తోపాటు అన్ని రకాల చర్యలు తీసుకొని అవసరమైన చోట డంపింగ్ యార్డ్ లు నిర్మించడానికి ప్రభుత్వం జిల్లా అధికారులు స్థానిక మున్సిపల్ అధికారులు ఎమ్మార్వోలు ఎంపీడీవోలు చొరవ తీసుకొని డంపింగ్ యార్డ్ నిర్వహణకు శాశ్వత పరిష్కారాన్ని చూపడం కోసం నిరంతరం ఆలోచించాలి. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలి. అఖిల పక్ష పార్టీల తో సమావేశాలు పట్టణ మండల గ్రామ వార్డు స్థాయి ప్రజాభిప్రాయ చేపట్టకుండా నిర్ణయాలు తీసుకుంటే సమస్య పరిష్కారం పక్కన పోయి ఇతర సమస్యలు రావడానికి ఆస్కారం ఉంటుంది కావున ఈ ప్రజా ప్రభుత్వం డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సంగారెడ్డి జిల్లా సమితి కోరుతుంది.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ%శీ%. తాజుద్దీన్, బాల్ రెడ్డి, ఎంఎ రెహమాన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి. షఫీ అహ్మద్, ఎం ఏ ఖాజా, గుమ్మడిదల మండల కార్యదర్శి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, పెంటా గౌడ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్‌పై గెలిచిన ప్రవేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఎవరు?..!!

**సత్యమేవ జయతే- న్యూఢిల్లీ** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఓటమి పాలయ్యారు. ఆయనపై బీజేపీ అభ్యర్థి ప్రవేశ్ వర్మ విజయం సాధించారు.న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన కేజ్రీవాల్ మొత్తం 14 రౌండ్ల లెక్కింపు పూర్తయ్యే సరికి 4,089 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.ప్రవేశ్ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు.ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ మూడో స్థానంలో నిలిచారు.మొత్తం 14 రౌండ్లపాటు సాగిన లెక్కింపులో బీజేపీ అభ్యర్థి ప్రవేశ్ సాహిబ్ సింగ్ 30,088 ఓట్లు సాధించి 4,089 కేజ్రీవాల్‌పై ఆధిక్యం సాధించారు.

కేజ్రీవాల్ మొత్తం 25,999 ఓట్లు సాధించారు.కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు వచ్చాయి.మాజీ సీఎం కుమారుడిగా వచ్చి..కేజ్రీవాల్‌పై విజయం సాధించిన ప్రవేశ్ వర్మ పూర్తి పేరు ప్రవేశ్ సాహిబ్ సింగ్.ఆయన తండ్రి సాహిబ్ సింగ్ వర్మ 1996 నుంచి 1998 మధ్య ఢిల్లీకి ముఖ్యమంత్రిగా పనిచేశారు.మదన్‌లాల్ ఖురానా తరువాత సుమారు రెండున్నరేళ్లు ఢిల్లీ సీఎంగా పనిచేసిన ఆయన అనంతరం 1999లో ఎంపీగా గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టారు.వాజపేయి ప్రభుత్వంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు.

,భారీ మెజార్టీల నేతగా పేరు...

సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన ప్రవేశ్ ఢిల్లీ రాజకీయాల్లో చురుగ్గా ఉంటూ 2013లో ఢిల్లీలోని మహరోలీ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు.అనంతరం 2014, 2019 లోక్‌సభ ఎన్నికలలో ఆయన పశ్చిమ ఢిల్లీ లోక్‌సభ స్థానం నుంచి



పోటీచేసి విజయం సాధించారు.2014లో 2 లక్షల 68 ఓట్ల తేడాతో గెలిచిన ప్రవేశ్ 2019లో 5 లక్షల 78 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిచారు.

దీంతో భారీ మెజారిటీలు సాధించే నేతగా బీజేపీలో పేరు సంపాదించారు.

పార్లమెంటులో లోక్‌సభ సభ్యుడిగా ఉన్న కాలంలో, ప్రవేశ్ వర్మ పార్లమెంటు సభ్యుల జీతభత్యాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ, పట్టణాభివృద్ధిపై స్టాండింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు.

ఘాటైన వ్యాఖ్యలు చేయడంతో చాలాసార్లు వివాదాల్లో చిక్కుకున్నారు ప్రవేశ్ వర్మ.

వివాదాస్పద వ్యాఖ్యలపై వివాదం

ప్రవేశ్ వర్మ చేసిన ఘాటైన వ్యాఖ్యల వల్ల చాలాసార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రవేశ్ వర్మ అరవింద్ కేజ్రీవాల్‌ను "ఉగ్రవాది" అని కూడా పిలిచారు. దీనిని గమనించిన ఎన్నికల సంఘం 24 గంటల పాటు ప్రచారం చేయకుండా ఆయనపై నిషేధం విధించింది."పంజాబ్‌లో రిజిస్టర్ చేసిన వేలాది వాహనాలు ఢిల్లీలో తిరుగుతున్నాయి" అని వర్మ అన్నారు. ఆ కార్లలో ఎవరెవరు ఉన్నారు? "జనవరి 26 (గణతంత్ర దినోత్సవం) కోసం ఇక్కడ సన్నాహాలు జరుగుతున్నాయి." అని ఇటీవలి ఎన్నికల ప్రచారంలో ప్రవేశ్ వర్మ చేసిన వ్యాఖ్య చాలా వివాదాస్పదమైంది.ఈ ప్రకటనపై అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీవ్రంగా స్పందించారు. ఇది పంజాబీలను అవమానించడమేనని, దీనికి వర్మ పంజాబీలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

2025 ఎన్నికల సమయంలో, మహిళా ఓటర్లకు బూట్లు పంపిణీ చేశారని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం ప్రవేశ్ వర్మపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి కింద కేసు నమోదు చేసింది.ఎన్నికల సంఘం అందించిన సమాచారం ప్రకారం, రజనీష్ భాస్కర్ అనే ఫిర్యాదుదారు న్యాయవాది.... ప్రవేశ్ వర్మకు సంబంధించిన రెండు వీడియోలను ఎన్నికల సంఘానికి పంపారు, దానిపై ఎన్నికల సంఘం కేసు నమోదు చేసింది.

ఇటువంటి వివాదాలు ఉన్నప్పటికీ, ప్రవేశ్ వర్మ ఢిల్లీ రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగా కొనసాగారు, ఎన్నికల ప్రచారాలలో దూకుడైన వాక్చాతుర్యానికి, బహిరంగ వ్యాఖ్యలకు పేరుగాంచారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి- సిపిఎం నాయకులు



**సత్యమేవ జయతే/హత్నూర:** ప్రభుత్వ భూములను అసైన్డ్ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి నర్సింలు డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా అత్నూరు మండలం కాసాల గ్రామ శివారులోని 336 సర్వే నంబర్ లోని ప్రభుత్వ, అసైన్డ్ భూమిని కొందరు రియాల్టర్లు, భూస్వాములు ఆక్రమించుకున్నారన్న విషయాన్ని తెలుసుకొని సదరు భూములను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆక్రమించుకున్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. భూమిలేని నిరుపేదలకు చెందాల్సిన భూములను ఎకరాల కొద్దీ భూములు ఉన్నవారే ఆక్రమించుకొని అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వ అసైన్డ్ భూములను కాపాడాలని కోరారు. పేద ప్రజలను కలుపుకొని ప్రభుత్వ భూముల రక్షణ కోసం మరో ఉద్యమం చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న పేద ప్రజలకు ఇండ్ల స్థలాల కోసం అట్టి భూమిని కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రవణ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా!




**సత్యమేవ జయతే- మణిపూర్**మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్.. తన పదవికి ఈరోజు రాజీనామా చేశారు. ఆదివారం తన రాజీనామా లేఖను ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ భల్లాకు ఆయన అందజేశారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం బీరెన్ సింగ్ సమావేశమయ్యారు. అనంతరం బీరెన్ సింగ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. కొంత కాలంగా మణిపూర్ లో అల్లర్లు జరుగుతోన్నా యి. దీంతో సీఎం బీరెన్ సింగ్‌పై విమర్శలు వెల్లువెత్తాయి, రాజీనామా చేయాలనే నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుంది..

## బసవ పూజ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు







**సత్యమేవ జయతే- జహీరాబాద్**జహీరాబాద్ పట్టణంలోని సుభాష్ గంజ్ లో ది గ్రేట్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకరప్ప పాటిల్ తన వ్యాపార సంస్థ సిద్దేశ్వర ట్రేడర్స్ స్వంత భవనంలోకి మార్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో శంకరప్ప పాటిల్ గారి ఆహ్వానం మేరకు శాసనసభ్యులు మానిక్ రావు గారు పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ శంకరప్ప పాటిల్ గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు... గ్రామాల నుండి గంజికి వచ్చే రైతులకు వ్యాపారస్తులు అధికారుల సహాయ సహకారాలతో సౌకర్యాలు కల్పించాలని కోరారు ... శంకరప్ప పాటిల్ గారు ఎమ్మెల్యే గారికి సన్మానించారు .. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్, కేతకి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నీలా వెంకటేశం, వ్యాపారస్తులు కల్వ చంద్రశేఖర్, కొబ్బాజి వీరేశలింగం, అనిల్ జాజు, ముప్పిడి శ్రీనివాస్, కుంచారం రమేష్, వడ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు...

## అంబులెన్స్ అందజేత




**సత్యమేవ జయతే -సంగారెడ్డి** తెలంగాణ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తల్లి తండ్రులు అయినటువంటి జయమ్మ-జగ్గారెడ్డి ల పేరు మీద సంగారెడ్డి లయన్స్ క్లబ్ కు అంబులెన్స్ ను టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా బహుకరించారు పేద ప్రజలకు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను మారువలేనివని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు అందులో భాగంగా తమ వంతు సహాయంగా అంబులెన్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ రాములు గౌడ్,కరుణాకర్ గౌడ్ రీజినల్ చైర్మన్,వెంకటేశం జోనల్ ఛైర్మెన్ జార్జ్ ప్రెసిడెంట్,నాయికోటి రామప్ప సెక్రటరీ,కృష్ణ ట్రెసరర్, జిల్లా చైర్మన్ విజేందర్ రెడ్డి హన్మంత్ గౌడ్,సభ్యులు రామ్ గోపాల్,వెంకన్న, లాడే మల్లేశం,సునీల్ కుమార్,మనిక్ రావ్,కిరణ్ గౌడ్, శ్రీకాంతగౌడ్, శ్రీనివాస్ గౌడ్,భారత్ తదితరులు పాల్గొన్నారు.

## మాట్రిక్స్ హాస్పిటల్ ని ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ







**సత్యమేవ జయతే -మెహిదీపట్నం** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదు - మెహదీపట్నం లో నూతనంగా ఏర్పాటు చేసిన మాట్రిక్స్ హాస్పిటల్స్ ను ఎమ్మెల్సీ వాణీదేవి గారితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ .. అత్యాధునిక టెక్నాలజీ సౌకర్యం తో ఏర్పాటు చేసిన మాట్రిక్స్ హాస్పిటల్స్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు. ఈ సంధర్భంగా ఆసుపత్రి నిర్వహకులను మంత్రి అభినందించారు.

## నేడు కొస్గి మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ రైతు నిరసన దీక్షా




నేడుమాజీ మంత్రి వర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు మాజీ మంత్రులు వి శ్రీనివాస్ గౌడ్ గారు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు సబితా ఇంద్రరెడ్డి గారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గారు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు వికారాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు కొడంగల్ మాజీ ఏమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారి పర్యటనలులి

1) 12:00 PM బొంరాస్ పేట్ మండలం తుంకిమెట్ల చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.లి

2) 12:30 PM% కొస్గి మండల కేంద్రంలోని రామాలయం చౌరస్తా నుండి శివాజీ చౌరస్తా వరకు ర్యాలీ కార్యక్రమంలో పాల్గొంటారు

3) 1:30 PM జూనియర్ కళాశాల మైదానంలోని రైతు నిరసన దీక్షా కార్యక్రమంలో పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ రైతులు మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు మాజీ జడ్పిటిసిలు ఎంపీపీలు వైస్ ఎంపీపీలు మాజీ ఎంపీటీసీలు మున్సిపల్ కౌన్సిలర్స్ పిఎసిఎస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లు మాజీ సర్పంచులు మాజీ ఉప సర్పంచ్లు మాజీ వార్డ్ మెంబర్లు యువ నాయకులు భారీ ఎత్తున హాజరుకావాలని కోరుకుంటున్నాము

# భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను, గ్యారంటీలను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి










## రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి

సత్యమేవ జయతే- తిరువనంతపురం

భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను, గ్యారంటీలను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించే 'ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ..' తరహా విధానాలను ఉమ్మడిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రఖ్యాత మలయాళీ దినపత్రిక మాతృభూమి వారు తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన "మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్" సదస్సు (ఎంబీఐఎఫ్ఎల్ 2025)లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాల్గొని, ప్రసంగించారు. అలాగే, మాతృభూమి ఎడిటర్ మనోజ్ కె.దాస్ గారు, కొందరు సభికులు ముఖాముఖి అడిగిన ప్రశ్నలకూ ముఖ్యమంత్రి గారు సమాధానాలిచ్చారు.

◈ "దశాబ్దాలపాటు కుటుంబ నియంత్రణ విధానాలు పాటించి, మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే స్థితిలో దక్షిణాది రాష్ట్రాలు ఉన్నాయి. అలాంటిది ఇప్పుడు జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి దక్షిణాదిని శిక్షిస్తున్నారా?

◈ ప్రపంచంలోనే అత్యుత్తమంగా రాష్ట్రాన్ని నిలబెట్టేలా తెంగాణ రైజింగ్ నినాదంతో సమగ్ర, సమ్మిళిత అభివృద్ధి కార్యాచరణ తీసుకున్నాం. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను ఇప్పటికే అమలు చేస్తున్నాం.

◈ అంతర్జాతీయ పెట్టుబడులకు తెలంగాణ కేంద్రంగా మారుతోంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్రానికి రూ.1.82 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి.

◈ పారిశ్రామిక రంగం అభివృద్ధితో పాటు అన్ని వర్గాలకు సంక్షేమాన్నీ సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. ముఖ్యంగా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా, భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం. పంటలకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.

◈ దేశంలోనే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేశాం.

◈ సామాజిక న్యాయం కాంగెస్ పార్టీ విధానం. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను అమలుకు పూనుకున్న తొలి రాష్ట్రం కూడా తెలంగాణే. ఈ అంశాలను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఫిబ్రవరి 4వ తేదీని ఏటా 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం'గా జరుపుకుంటాం. జనాభా దామాషా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వనరులు సమకూర్చుతాం.

◈ సుపరిపాలన ఏడాదిలోనే ఎంత మార్పు తెస్తుందనేందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉదాహారణ. కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం అతి తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ. తలసరి ఆదాయంలోనూ ప్రథమ స్థానంలో ఉన్నాం.

◈ తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ అయితే అది భారతదేశ వృద్ధికి ప్రయోజనం కాదా? మరి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అండగా ఎందుకు ఉండటం లేదు? ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు, బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు కేంద్రం ఎందుకు మద్దతుగా నిలవడం లేదు?" అని ముఖ్యమంత్రి గారు ప్రశ్నించారు.

# హమాస్ చెర నుంచి విడుదలైన బాధితుడికి గుండె పగిలే వార్త.. కంటతడి పెట్టిస్తున్న బాధితుడి పరిస్థితి

కుటుంబం మొత్తం చనిపోయిందని తెలిసి కుప్పకూలిన బాధితుడు తనను బంధించిన రోజే తన భార్యాపిల్లలను చంపేశారని తెలియడంతో కన్నీరుమున్నీరైన ఇజ్రాయెల్ పౌరుడు

ఉగ్రవాదుల చెరలో చిక్కిన తర్వాత ప్రాణాల మీద ఆశ వదిలేసుకున్నాడు.. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 491 రోజులు దినదిన గండంగా కాలం గడిపాడు. చివరకు ప్రాణాలతో బయటపడ్డాడు. ఎలా ఫీలవుతున్నావంటూ హమాస్ మిలిటెంట్లు అడగగా.. ఎట్టకేలకు భార్యాబిడ్డలను కలుసుకోబోతున్నానని సంతోషం వ్యక్తం చేయడం వీడియోలో కనిపించింది. కానీ, ప్రాణాలు దక్కాయని సంతోషించే లోపే విషాదం పలకరించింది. తనను బంధించిన రోజే తన భార్యా పిల్లలను హమాస్ మిలిటెంట్లు చంపేశారని తెలియడంతో ఆ బాధితుడు గుండెలవిసేలా రోధించాడు. ఇన్ని రోజుల ఎదురుచూపు ఇలా విషాదంగా ముగిసిందని చూపరులు కూడా కంటతడి పెట్టారు. ఇజ్రాయెల్ లో శనివారం ఉదయం ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది.

2023 అక్టోబర్ 7న హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ సరిహద్దుల్లో జరుగుతున్న ఓ పార్టీపై దాడి చేసిన విషయం తెలిసిందే. కాల్పులు జరుపుతూ, బాంబులు విసురుతూ మారణహోమం సృష్టించారు. వందలాది మందిని పొట్టనబెట్టుకున్నారు. ప్రాణాలు కాపాడుకోవడానికి పారిపోతున్న వారిని వెంటాడి పట్టుకున్న మిలిటెంట్లు.. దాదాపు 200 మందిని బంధీలుగా గాజాకు తరలించారు. ఇందులో ఇజ్రాయెల్ లోని కిబుట్జ్ కు చెందిన ఎలి షరాబీ ఒకరు. మిలిటెంట్ల చెరలో ప్రత్యక్ష నరకం అనుభవిస్తూ సుదీర్ఘ కాలం గడిపిన తర్వాత శనివారం ఎలి షరాబీ విడుదలయ్యారు.శనివారం విడుదల చేసిన ముగ్గురు బంధీలలో షరాబీ ఒకరు.. తిరిగి ఇజ్రాయెల్ గడ్డపై అడుగుపెట్టిన షరాబీ మీడియాతో మాట్లాడుతూ ఎట్టకేలకు భార్యాబిడ్డలను



కలుసుకోబోతున్నానని సంతోషం వ్యక్తం చేశాడు. అయితే, ఇంటి దగ్గర అతడి కోసం ఓ దుర్వార్త ఎదురుచూస్తోందని షరాబీ ఊహించలేకపోయాడు. 491 రోజుల తర్వాత కిబుట్జ్ చేరుకున్న షరాబీని చూసి సంతోషం వ్యక్తం చేయాల్సిన గ్రామస్థులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇంటి దగ్గర భార్యాపిల్లలు స్వాగతం పలుకుతారని భావించిన షరాబీ.. అక్టోబర్ 7న జరిగిన మారణహోమంలో భార్యాపిల్లలను పోగొట్టుకున్నానని తెలిసి కన్నీరుమున్నీరుగా విలపించాడు. షరాబీ భార్య లియాన్నే, కూతుళ్లు నోయా (16), యాహెల్ (13) ముగ్గురూ హమాస్ మిలిటెంట్ల కాల్పుల్లో మరణించారు.

## ఎడిటోరియల్

# గ్రంథాలయాలకు జవజీవాలు



గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు. మారుతున్న కాలానుగుణంగా వాటిని ఆధునీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విజ్ఞానం కోసం గ్రంథాలయాలను ఆశ్రయించి ఎంతో మంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. పుస్తకం హస్తభూషణం అన్న రోజులు పోయాయి. గ్రంథాలయం ఇప్పుడు కంప్యూటర్లలోకి చేరింది. టాబ్లెట్, సెల్ ఫోన్‌లోకి అమరిపోయింది. కాని ఎంతమందికి అవి అందుబాటులో ఉన్నాయన్నది అనుమానమే. ప్రతి వ్యక్తికీ సొంతంగా ఇంటర్నెట్, కంప్యూటర్ దానికి కావలసిన హంగులు అన్ని సమకూర్చగలమా అనేది ప్రశ్న. డబ్బు కలిగినవాళ్ళ పిల్లలకే పూర్తిగా అందుబాటులోకి రాలేదు. ఇక మధ్యతరగతి, పేద పిల్లలకు అందుతుందనేది పగటి కలే. ఇంటర్‌నెట్‌లో పుస్తకం చదవడం కన్నా లైబ్రరీలకు వెళ్లి పుస్తకాలు చదివే సంస్కృతి నేర్పాలి. అయితే ప్రస్తుతం దేశంలో, ముఖ్యంగా యువతరంలో గ్రంథాయల స్ఫూర్తి లోపించినట్లు కనిపిస్తున్నది. ప్రభుత్వం గ్రంథాలయాలను పట్టించుకోవడం లేదు.

పాత పుస్తకాలకు రక్షణ లేదు. కొత్త పుస్తకాలు తెప్పించరు. ఒకవేళ తెప్పించినా 100%లో 30% నుండి 40% వరకు మాత్రమే కొత్త పుస్తకాలు అందుబాటులో ఉంటున్నాయి. తెప్పించిన పుస్తకాలలో వ్యాపారుల ఒత్తిడికి లొంగి అత్యంత ఉపయోగంలేని పుస్తకాలకే ఆర్డర్లు, ఈ పుస్తకాలను చూసే ఉద్యోగులు తగినంత మంది లేకపోవడంతో వాటిని చదువుకునే వారికి ఇవ్వడం కూడా తగ్గింది. గ్రంథాలయ సెస్ మాత్రం ప్రజల నుండి ఇంటింటి వసూలు చేయబడుతూనే ఉంది. అసలు ఈ విషయం ఇంటి పన్ను కట్టే ప్రజలకు తెలియడం లేదు. వారికి దగ్గరలో ఉన్న గ్రంథాలయాల్లో సరియైన వసతులు లేవు. ఏవో ఒకటి లేదా 2, 3 పేపర్లతో మాత్రమే సరిపెడుతున్నారు. ఇక కేంద్ర గ్రంథాలయాల్లో కొత్త కొత్త పుస్తకాలతో, కొత్త శాస్త్ర పరిజ్ఞానం ఉపయోగించే కంప్యూటరీకరణతో, అన్ని హంగులతో ఏర్పాటు చేసినా అవి సంపూర్ణంగా అభివృద్ధి చెందడం లేదు. అవి ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. ముఖ్యంగా సంవత్సరం సిలబస్ మారుతుంటే దానికి సంబంధించిన ప్రభుత్వ పుస్తకాలు ప్రింట్ కాక, అందుబాటులోకి రాక సామాన్య ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.ప్రజలలో గ్రంథాలయాల ప్రాముఖ్యాన్ని తెలియజెప్పాలి. ఎక్కడో ఒక దగ్గర మీకు తెలిసిన గ్రంథాలయానికి వెళ్ళి చూడండి. వేలాది మంది విద్యార్థులు చెట్లకింద, నేల మీద కూర్చొని చదువుకుంటారు. ఎక్కువమంది ఇంట్లో చదువుకునే పరిస్థితి లేదు. సరియైన వసతులు లేవు. మంచి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా? లేదా అనే ప్రశ్న ఒకటైతే అవి తెలుగుభాషలో దొరుకుతాయా అన్నది మరో ప్రశ్న? గ్రంథాలయాల్లో నూతనంగా ఏర్పడే మిత్రుల వల్ల కూడా మంచి ప్రయోజనం ఉంటుంది. కంప్యూటర్ వ్యవస్థ అభివృద్ధి చెందిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా గ్రంథాలయాలను అభివృద్ధి పరుచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. తెలుగు గ్రంథాలయాల ఉద్యమం ఓ చరిత్ర.తెలుగులో గ్రంథాలయాల కోసం ఉద్యమం నడిపిన ప్రముఖులలో గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య, అనంతరం ఉద్యమాన్ని ఉధృతి చేసి వ్యాప్తి చేసిన క్రియాశీలి వెలగ వెంకటప్పయ్య. దేశంలో అతి పురాతన గ్రంథాలయం. ఇలా గ్రంథాలయాలు విజ్ఞాన సముపార్జన, సంరక్షణ చేయాలనే దృక్పథం తెచ్చేందుకు ఈగ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయి. కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పినట్టు చిరిగిన చొక్కానైనా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక పుస్తకం నీకు కొన్ని వేల మంది వ్యక్తులకు సమానం కాబట్టి పుస్తక పఠనం అవసరం దానిని చిన్ననాటి నుండే పిల్లల్లో పెంపొందింపజేసినట్లయితే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తోడ్పడుతుంది. ఆ దిశగా అందరం ప్రయత్నం చేయాలి. గ్రంథాలయాలను మెరుగుపరుచుకుందాం.భావితరాల భవిష్యత్తు పునాది వేద్దాం. అపుడే నేటి యువత విజ్ఞానవంతులై రాష్ట్రానికి, దేశానికి, వారు కన్న తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకొస్తారు.

# దడ పుట్టిస్తున్న సైబర్ మోసాలు



నాణేనికి బొమ్మా బొరుసూ ఉన్నట్లుగానే సమాజంలో మంచీ చెడూ కూడా పక్కపక్కనే ఉంటాయి. ఏది మంచో, ఏది చెడో గుర్తించి మసలుకోవడంపైనే మన తెలివితేటలు ఆధారపడి ఉంటాయి. నానాటికీ కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతిక పరిజ్ఞానమూ ఇంతే. దీంతో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో, అన్ని దుష్ప్రయోజనాలూ ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా పెచ్చుమీరుతున్న సైబర్ నేరాలకు ఈ సాంకేతిక పరిజ్ఞానమే ఆధారభూతమవుతోంది. కొత్తరకం పరిజ్ఞానాన్ని ఇట్టే అందిపుచ్చుకుని అవకాశాలు వెతుక్కోవడంలో భారతీయులు ముందుంటారు.మూడు దశాబ్దాల క్రితం సమాచార సాంకేతిక పరిజ్ఞానం కొత్తగా వెలుగుచూసినప్పుడు సంబంధిత కోర్సులను అందరికంటే ముందుగా అభ్యసించి అవకాశాలను వెతుక్కుంటూ పాశ్చాత్య దేశాల్లో పాగా వేసినవారిలో అగ్రగణ్యులు మనవాళ్లే. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల్లో ఐటి రంగంలో భారతీయులు అగ్రస్థానాల్లో ఉండటానికి కారణం వారి ముందుచూపే. అయితే ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆసరా చేసుకుని మోసాలు చేయడంలోనూ మనవాళ్లు ఆరితేరిపోయారనేదే విచారించదగిన అంశం.

లింక్ పంపించి దాన్ని క్లిక్ చేస్తే కోట్ల రూపాయలు వచ్చి ఒళ్లో వాలతాయని నమ్మించి మోసం చేయడం, పిన్ నంబర్ చెబితే వెంటనే ఖాతాలో లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తామంటూ బురిడీ కొట్టించడం పాత పద్ధతి. అమాయక జనాన్ని మోసం చేస్తే వచ్చే లాభం అంతంతమాత్రంగానే ఉంటుంది కాబట్టి, బాగా చదువుకున్నవారినే టార్గెట్ చేసుకుని, వలలోకి లాగి కోట్ల రూపాయలు కాజేస్తున్న సైబర్ నేరగాళ్ల ాదద ఇప్పుడు ఎక్కువైపోయింది.ఇటీవల భాగ్యనగరానికి చెందిన ఓ డాక్టర్‌ను ట్రేడింగ్ బిజినెస్ పేరిట సైబర్ నేరగాళ్లు బుట్టలో వేసుకుని, 34 విడతలుగా పదకొండు కోట్లకు పైనే తమ ఖాతాల్లోకి బదిలీ చేయించుకున్నారు. మరో సంఘటనలో ఓ వితంతు మహిళని ట్రాయ్ అధికారులమంటూ బెదిరించి ఐదున్నర కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. ఈ రెండు సంఘటనల్లోనూ బాధితులు, మోసగాళ్లు భారతీయులే కావడం, పైగా విద్యాధికులే కావడం విశేషం. తాజాగా డిజిటల్ అరెస్టు పేరిట బెదిరింపులు ఎక్కువయ్యాయి. సైబర్ నేరగాళ్లు తమను తాము పోలీసులమనో, కోర్టు అధికారులమనో పరిచయం చేసుకుని నకిలీ అరెస్టు వారెంట్లు లేదా సమన్లు పంపించి బెదిరిస్తారు. ఆన్‌లైన్‌లో జరిమానా చెల్లిస్తే గండం గట్టెక్కవచ్చని నమ్మబలుకుతారు. ఈ తరహా డిజిటల్ అరెస్టులపై అవగాహన లేకపోవడంతో బాధితులు నిజమేనని నమ్మి మోసపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ సైబర్ నేరగాళ్ల ఆగడాలు రానురాను పెచ్చుమీరుతున్నాయి.ఇటీవల ఒడిశాకు చెందిన ఓ రిటైర్డ్ డాక్టర్‌ను బురిడీ కొట్టించి కోటి రూపాయలు కాజేసిన నిందితుడు నిజామాబాద్‌లో పట్టుబడ్డాడు. మరో సంఘటనలో సైబర్ ముఠాలకు ఇతరుల వ్యక్తిగత సమాచారాన్ని చేరవేసి, పరోక్షంగా సైబర్ నేరాలకు సహకరిస్తున్న ఓ యువకుడిని నిర్మల్‌లో పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణలో సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపడంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో అవిశ్రాంతంగా కృషి సలుపుతోంది. గత నెలలో రాష్ట్రంలో పలు నేరాలతో సంబంధం ఉన్న 48 మందిని అరెస్టు చేసి, కటకటాల వెనక్కు నెట్టారు. ఉద్యోగాలపేరిట ఇక్కడి యువతకు గాలం వేసి, కంబోడియాకు తరలించి వారి చేత సైబర్ నేరాలు చేయిస్తున్న ముఠాలోని కీలక వ్యక్తిని అరెస్టు చేయడం ఇటీవల తెలంగాణ సైబర్ పోలీసులు సాధించిన ఘనవిజయాల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ఇటీవల 'మన్ కీ బాత్' లో ప్రధాని ఆందోళన వెలిబుచ్చడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది.బాధితులు సకాలంలో పోలీసులకు సమాచారం చేరవేయడంలో జాప్యం చేయడం, నేరగాళ్ల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడంలో బ్యాంకు అధికారుల ఉదాసీన వైఖరి కూడా మోసగాళ్లకు వరంగా మారుతున్నాయి. ఈ విషయంలో పోలీసులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేస్తే తప్ప నేరాలకు ముకుతాడు పడే అవకాశం లేదు. సైబర్ నేరాలపై ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు పోలీసులు శ్రమిస్తున్నా ఫలితం అంతగా కానరావడం లేదు. ఈ విషయంలో పోలీసులతోపాటు బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థలు కూడా నడుం బిగించవలసిన అవసరం ఉంది. సైబర్ మోసాలపై హైస్కూలు స్థాయి నుంచి కోర్సులు ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వాలు పరిశీలించాలి. ప్రతి పోలీస్ స్టేషన్లోనూ సైబర్ సెల్ ఏర్పాటు చేసి, నిపుణులను నియమించడం వల్ల సాధ్యమైనంత వరకూ నేరాల వ్యాప్తిని నిరోధించవచ్చు.

# బీటలు వారుతున్న వివాహ వ్యవస్థ



విడాకుల తర్వాత భర్త నుంచి భార్య పొందే భరణానికి సంబంధించిన నిబంధనలు భార్య సంక్షేమానికి ఉద్దేశించినవే తప్ప భర్తను భయపెట్టేందుకో, శిక్షించేందుకో లేక దోపిడీ చేసేందుకో ఉద్దేశించినవి కావంటూ సుప్రీం కోర్టు తాజాగా చేసిన వ్యాఖ్యలు ఎన్నదగినవి. భార్యా బాధితులకు ఊరటనిచ్చేవి కూడా. తన భర్త సంపదకు తగినట్లుగా తనకు భరణం ఇప్పించాలంటూ కేసు వేసిన ఓ గృహిణిని సర్వోన్నత న్యాయస్థానం మందలిస్తూ, ఒకవేళ విడాకులు తీసుకున్నాక భర్త ఆర్థిక పరిస్థితి దిగజారితే బాధ్యత తీసుకుంటారా? అని ప్రశ్నించడం సహేతుకమే. భర్త, అత్తింటివారినుంచి డబ్బు వసూలు చేయాలన్న లక్ష్యంతోనే ఇలాంటి తీవ్రమైన ఆరోపణలతో కేసులు పెడుతున్నారని కూడా ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించడం గమనార్హం. మనోవర్తి అనేది రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కే కాదు, మానవ హక్కుల్లో అది ఒక భాగమని గతంలోనూ సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక వివాహ చట్టం, హిందూ వివాహ చట్టం, నేర న్యాయస్మృతి వంటివి మనోవర్తికి సంబంధించిన అంశాలను వివరిస్తున్నాయి. ఈ చట్టాలలోని లొసుగులను ఆధారం చేసుకుని భర్తనుంచి ఎక్కువ డబ్బు గుంజాలనుకునే మహిళలకు తాజా తీర్పు చెంపపెట్టులాంటిదే. గృహహింస నిరోధక చట్టమూ ఇలాంటి ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తమను రాచిరంపాన పెట్టే భర్తలనుంచి, అత్తమామలనుంచి గృహిణులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో 2005లో అమలులోకి వచ్చిన ఈ చట్టం కొందరు మహిళలకు పెట్టనికోటలా మారింది. అత్తమామల్ని, భర్తనూ వేధించేందుకు ఈ చట్టం కొందరికి ఆయుధంగా మారుతోందని పలు సందర్భాల్లో న్యాయస్థానాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వివాహిత స్త్రీలకు గృహహింస నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన సెక్షన్ 498ఎ దుర్వినియోగమవుతోందంటూ గతంలో కలకత్తా హైకోర్టు వ్యాఖ్యానించింది. భర్తతో విభేదించిన మహిళలు అతని తరపు బంధువులందరినీ నిందితులుగా చూపుతున్నారంటూ బాంబే హైకోర్టు ఒక సందర్భంలో అసహనం వ్యక్తం చేసింది. మరో కేసులో అలహాబాద్ హైకోర్టు తీర్పు చెబుతూ పెళ్లికి సంబంధించిన ప్రతి కేసునూ వరకట్న వేధింపుల ఆరోపణలతో పెద్దదిగా చూపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ పేర్కొంది. అంతెందుకు, బెంగళూరుకు చెందిన ఓ టెకీ ఆత్మహత్య ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చనిపోయేముందు 80 నిమిషాల సేపు ఆయన చిత్రీకరించిన వీడియోలోనూ, 40 పేజీల సుదీర్ఘ లేఖలోనూ తన భార్య పెడుతున్న చిత్రహింసల గురించి వివరించిన తీరు మానవతావాదుల హృదయాలను ద్రవీభవింపజేసిందంటే అతిశయోక్తి కాదు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు%ో% వరకట్నం వేధింపుల చట్టాలు దుర్వినియోగమవుతున్నాయనీ, ఇలాంటి కేసుల విచారణలో జాగ్రత్తగా వ్యవహరించాలని న్యాయస్థానాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సందర్భంలో విడాకుల తర్వాత భార్యకు ఎంత భరణం ఇవ్వాలో లెక్కించేందుకు ఎనిమిది అంశాలతో మార్గదర్శక సూత్రాలను కూడా జారీ చేసింది. ఒకప్పుడు ఉద్యోగం పురుష లక్షణం అనేవారు. ఇప్పుడు ఆ నానుడికి కాలం చెల్లింది. గతంలో వంటింటి కుందేళ్లుగా ఉన్న మహిళలు ఇప్పుడు పురుషులతో సమానంగా విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. పురుషాధిక్య ప్రపంచపు కోటలను బద్దలు కొట్టి అన్ని రంగాలలోనూ దూసుకుపోతున్నారు. మంచిదే, అయితే, కాపురాన్ని ముందుకు నడిపించేవి దంపతులు మధ్య ప్రేమాభిమానాలు, ఆప్యాయతానురాగాలే తప్ప, ఒకరిపై ఒకరు చూపే ఆధిపత్య ధోరణులు ఎంతమాత్రం కాదు. పవిత్రమైన హిందూ వివాహ వ్యవస్థ ఇటీవల పలుమార్లు కాలపరీక్షకు లోనవుతోంది. వివాహంపైనా, జీవితంపైనా సరైన అవగాహన లేని దంపతులు చిన్నాచితకా వివాదాలను కూడా భూతద్దంలోంచి చూస్తూ విడాకుల కోసం కోర్టుకు ఎక్కుతున్నారు. ఒకప్పుడు కాపురాల్లో కలతలు రేగితే పెద్దలు జోక్యం చేసుకుని సర్దిచెప్పేవారు. ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చింది. పిల్లలు విడాకులు తీసుకోవాలనుకుంటే సర్దిచెప్పడం అలా ఉంచి, పెద్దలే దగ్గరుండి విడాకులు ఇప్పించే పరిస్థితులు దాపురించాయి. మరోవైపు, వివాహ వ్యవస్థ ఒడిదుడుకులకు లోనవుతున్న విషయాన్ని గమస్తున్న యువతీయువకులు పెళ్లిని కాదని, సహజీవనం వైపు మొగ్గుచూపుతున్నారు. దీని వల్ల భారతీయ వివాహ వ్యవస్థ ఉనికే ప్రమాదంలో పడుతోంది. గృహి హింస, మనోవర్తి చట్టాలు దుర్వినియోగమవుతున్నంత మాత్రాన వాటిని రద్దు చేయాలనే వాదనలు ఎంతమాత్రం సహేతుకం కాదు. ఇప్పటికీ సమాజంలో మహిళలపట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. గృహహింసకు లోనవుతూనే ఉన్నారు. కాబట్టి, వారికి రక్షణగా రూపొందిన చట్టాలలోని లొసుగులను పరిహరించే ప్రయత్నం జరగాలి. వాటిని ఆసరా చేసుకుని భర్తలను, అత్తమామలను వేధించాలనుకునే మహిళల భరతం పట్టేలా చట్టాలను పటుతరంగా రూపొందించాలి. లేనిపక్షంలో పవిత్రమైన వివాహ వ్యవస్థ నాశనమయ్యే ప్రమాదం లేకపోలేదు.

## స్కూల్ విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యాన్ని పెంచే పంచతంత్రాలు..



హైదరాబాద్ : మునుపెన్నడూ లేనివిధంగా ప్రస్తుత రోజుల్లో పాఠశాల విద్యార్థుల్లో తీవ్ర మానసిక కల్లోలం చోటు చేసుకుంది. చదువు పరమైన ఒత్తిళ్లు వారిని చిత్తు చేస్తున్నాయి. దీంతో వారు విపరీత నిర్ణయాలు తీసుకుని దారుణాలకు పాల్పడుతున్నారు. %నేటి విద్యారంగంలో విద్యార్థుల మానసిక క్షేమం ప్రధానంగా మారింది. పెరుగుతున్న విద్యాపరమైన ఒత్తిళ్లు, డిజిటల్ స్క్రీన్‌పై ఎక్కువ సమయం గడపడం వల్ల తలెత్తుతున్న మానసిక ఆరోగ్య సమస్యలు ఆందోళనకరమైన ధోరణికి దోహదం చేస్తున్నాయి. యునిసెఫ్ ప్రకారం దేశంలోని 15 నుంచి 24 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి 7 మంది యువకులలో 1 వ్యక్తి మానసిక ఆరోగ్యం విషయంలో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అయితే నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే గత ఐదేళ్లలో పాఠశాలకు వెళ్లే పిల్లలలో మానసిక ఆరోగ్య సమస్యలు 15% పెరిగినట్లు నివేదించింది. దీన్ని పరిష్కరించడానికి సమస్యను అవగాహన చేసుకోవడం మాత్రమే సరిపోదు. ఇది విద్యార్థుల దైనందిన జీవితంలో సులభంగా ఆచరించగలిగే ఒక చక్కని ప్రణాళికను అమలు చేయాలని చెబుతుంది. విద్యార్థులలో మెరుగైన మానసిక ఆరోగ్యం, స్థితిస్థాపకతను పెంపొందించే ఐదు ముఖ్యమైన జీవనశైలి చిట్కాలను కొండాపూర్‌లోని ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్‌కి చెందిన కిరణ్మయి అల్లు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..సాంకేతికత ప్రధానంగా ఉన్న నేటి యుగంలో, మానసిక శ్రేయస్సు కోసం స్క్రీన్ సమయాన్ని తగ్గించడం చాలా అవసరం. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (%చీ×ఎ%) నుండి వచ్చిన అధ్యయనాలు ప్రతిరోజూ 7 గంటలకు పైగా స్క్రీన్లపై గడిపే యువత ఆందోళన సమస్యను అనుభవించే అవకాశం రెండు రెట్లు ఎక్కువ అని వెల్లడిస్తుంది. డిజిటల్ పరికరాలతో ఆరోగ్యకరమైన సరిహద్దులను సెట్ చేయడంపై విద్యార్థులకు మార్గదర్శకత్వం అవసరం. అధ్యాపకులు, తల్లిదండ్రులు భోజనం సమయంలో, అధ్యయన సమయాల్లో, నిద్రవేళకు ముందు.. డిజిటల్ పరికరాల జోలికి వెళ్ళకుండా ఉండేటువంటి అభ్యాసాలను ప్రోత్సహించాలి. విద్యార్థులు తమకు తాము తమ స్క్రీన్ అలవాట్లను మార్చుకునేలా, వాటిపై గడిపే సమయంపై దృష్టి సారించాలి. బుద్ధిపూర్వక సాంకేతికత వినియోగాన్ని ప్రోత్సహించడం డిజిటల్ ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే డిజిటల్ డిటాక్స్ రోజులను అమలు చేయడం, ఆఫ్‌లైన్ కార్యకలాపాలను ప్రోత్సహించడం, సాంకేతికతతో ఆరోగ్యకరమైన సమతుల్యతను పెంపొందించడం ద్వారా పాఠశాలలు దీనికి మద్దతునిస్తాయి.శారీరక కదలిక కేవలం శారీరక ఆరోగ్యానికి మాత్రమే కీలకం కాదు. మానసిక శ్రేయస్సును పెంపొందించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. రెగ్యులర్ వ్యాయామం ఎండార్ఫిన్లను విడుదల చేస్తుంది. శరీరం నుంచి విడుదలయ్యే ఈ సహజ మూడ్ ఎలివేటర్లు, ఆందోళన, నిరాశను ఎదుర్కోవడంలో సహాయపడుతాయి. పాఠశాలలు రోజువారీ షెడ్యూల్లో స్ట్రెచింగ్, యోగా, 15 నిమిషాల నడక వంటి సులభమైన, ప్రభావవంతమైన శారీరక కార్యకలాపాలను అమలు చేయవచ్చు. క్రీడలు, నృత్యం లేదా ఉల్లాసభరితమైన విరామ కార్యకలాపాలలో పాల్గొనడాన్ని ప్రోత్సహించడం.. వంటి కార్యకలాపాలు విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయి. అంతేకాకుండా తరగతిలో చిన్న శారీరక విరామాలను చేర్చడం వలన మనస్సును రిఫ్రెష్ చేస్తుంది. ఇది ఏకాగ్రతను పెంచుతుంది. మొత్తం మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.మానసిక ఆరోగ్యానికి దోహదం చేసే నిద్ర ప్రాముఖ్యత గురించి ఎంత చెప్పినా తక్కువే. సరైన మానసిక పనితీరు కోసం కౌమారదశలో ఉన్నవారికి 8 నుండి 10 గంటల నిద్ర అవసరం. అయినప్పటికీ చాలా మంది విద్యార్థులు విద్యాపరమైన డిమాండ్లు, స్క్రీన్ ఎక్స్పోజర్ కారణంగా తక్కువ సమయం నిద్రకు కేటాయిస్తున్నారు. పేలవమైన నిద్ర కారణంగా పెరిగిన ఆందోళన, బలహీనమైన అభిజ్ఞా పనితీరు, మానసిక రుగ్మతలతో ముడిపడి ఉంటుంది. అధ్యాపకులు ఖచ్చితమైన నిద్ర షెడ్యూల్ రూపొందించి, నిద్ర ప్రయోజనాలను నొక్కిచెప్పాలి. నిద్రకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి. నిద్రపోవడానికి కనీసం ఒక గంట ముందు నుంచి స్క్రీన్ సమయాన్ని తగ్గించడం, పడుకునే గదిని చీకటిగా- చల్లగా వుంచడం ద్వారా, పరిసరాలను ప్రశాంతంగా ఉండేలా చేయడంతో విద్యార్థులకు వారి గదులను నిద్రకు అనుకూలంగా ఎలా మార్చుకోవాలో నేర్పించవచ్చు. ఆరోగ్యకరమైన నిద్ర విధానాలను ప్రోత్సహిస్తూ కౌమారదశలో ఉన్నవారి సహజ నిద్ర సమయానికి అనుగుణంగా పాఠశాలలు తదుపరి ప్రారంభ సమయాలను కూడా సూచించవచ్చు.బలమైన సామాజిక సంబంధాలు మానసిక స్థితిని పెంపొందించడంలో ప్రముఖ పాత్రను పోషిస్తాయి. %చీ×ఎ% ప్రకారం.. బలమైన మద్దతు నెట్‌వర్క్ ఉన్న విద్యార్థులు 50% ఎక్కువ భావోద్వేగ నియంత్రణను ప్రదర్శిస్తారు. తోటివారి మద్దతు, సానుకూల సంబంధాలను ప్రోత్సహించే వాతావరణాలను పెంపొందించడంపై పాఠశాలలు దృష్టి పెట్టాలి. పీర్ మెంటరింగ్, గ్రూప్ ప్రాజెక్టులు, సామాజిక క్లబ్లు వంటి కార్యక్రమాలు విద్యార్థుల మానసిక స్థితిని పెంపొందించడంలో సహాయపడతాయి. ఉపాధ్యాయులు, కౌన్సెలర్లు.. విద్యార్థుల భావోద్వేగాలు, సవాళ్లను పంచుకోవడానికి అనుకూలంగా ఉండే సురక్షిత ప్రదేశాలను రూపొందించడం ద్వారా దీనికి మరింత మద్దతు ఇవ్వగలరు. సానుభూతి, అవగాహనకు ప్రాధాన్యతనిచ్చే సమగ్ర సంస్కృతిని పెంపొందించడం విద్యార్థుల మొత్తం మానసిక శ్రేయస్సును బాగా మెరుగుపరుస్తుంది.మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి విద్యాపరమైన, సామాజిక ఒత్తిళ్లను నిర్వహించడం చాలా అవసరం. %చీ×ఎ% పరిశోధన ప్రకారం, ప్రాణాయామం, ధ్యానం, గైడెడ్ ఇమేజరీ వంటి మైండ్ ఫుల్‌నెస్ అభ్యాసాలు 35% వరకు ఆందోళనను తగ్గించగలవు. పాఠశాలలు మైండ్ ఫుల్‌నెస్ సెషన్లను వారి షెడ్యూల్‌లో చేర్చాలి. అలాగే పాఠ్యాంశాల్లో ఒత్తిడి నిర్వహణ సెషన్లను నిర్వహించాలి. పరీక్షలు లేదా ఒత్తిడితో కూడిన సంఘటనలు ఎదురైనప్పుడు చిన్నపాటి మైండ్ ఫుల్‌నెస్ బ్రేక్‌లు తీసుకోవాలి. విద్యార్థులను ప్రోత్సహించడం వలన వారు ఆందోళనను మరింత సమర్థవంతంగా నిర్వహించడంలో సహాయపడుతుంది. జర్నలింగ్, సృజనాత్మక కళలు, కృతజ్ఞతా భావాన్ని అభ్యసించడం వంటివి విద్యార్థులను ఆరోగ్యకరమైన మార్గాల్లో ఒత్తిడిని ఎదుర్కోవడానికి శక్తినిచ్చే అదనపు సాధనాలుగా పేర్కొనవచ్చు.కాబట్టి విద్యార్థులలో మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడం అనేది ఒక సమిష్టి బాధ్యత. ఇందుకు విద్యావేత్తలు, తల్లిదండ్రులు, సమాజం నుంచి చురుకైన చర్యలు అవసరం. బుద్ధిపూర్వక డిజిటల్ సమయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా డిజిటల్ పరికరాలపై గడిపే సమయాన్ని తగ్గించడం, శారీరక శ్రమను పెంపొందించడం, ఆరోగ్యకరమైన నిద్ర దినచర్యలను ప్రోత్సహించడం, బలమైన సామాజిక సంబంధాలను పెంపొందించడం, సమర్థవంతమైన ఒత్తిడి నిర్వహణ పద్ధతులను బోధించడం ద్వారా విద్యార్థులను మానసికంగా, విద్యాపరంగా రాణించేలా చేయవచ్చు.

# తెలుగు రాష్ట్రాలకు ఉగ్ర ముప్పు..



హైదరాబాద్ : దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉగ్రవాద సంస్థ హిజ్బ్-ఉత్-తహ్రీంలనెట్‌వర్క్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (%చీ×ూ%) అప్రమత్తమైంది. ఐసిస్ తర్వాత భారత్‌కు ఈ ఉగ్రవాద సంస్థ అతిపెద్ద ముప్పుగా మారుతోంది. ఇటీవల జరిగిన రెండు రోజుల ఉగ్రవాద వ్యతిరేక సదస్సులో ఈ సంస్థ దేశానికి పెద్ద ముప్పుగా %చీ×ూ% అభివర్ణించింది.తెలుగు రాష్ట్రాలకు ఉగ్ర ముప్పు.. పోలీస్, భద్రతా సంస్థలను అలెర్ట్ చేసిన పేర్లు మారతాయి..కానీ ఆ ఉగ్రమూకల లక్ష్యం ఒక్కటే. భారత్‌లో విధ్వంసాలు సృష్టిస్తూ దేశాన్ని అన్ని విధాలుగా అస్థిరపర్చడమే ఆ ఉగ్రసంస్థల ఉమ్మడి ఎజెండా. నేరుగా సరిహద్దుల్లో భారత్‌తో తలపడలేని పాకిస్తాన్ వంటి శత్రు దేశాలు భారత్‌లోనే ఉగ్రవాద భావజాలాన్ని పెంచి పోషిస్తూ.. వారికి అవసరమైన ఆయుధాలు, పేలుడు పదార్థాలు, ఇతర సాంకేతిక, ఆర్థిక సహాయం అందజేస్తున్నాయి. ఈ క్రమంలో లష్కర్-ఏ-తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్, జైష్-ఏ-మహ్మద్, ఇండియన్ ముజాహిదీన్.. ఇలా ఎన్నో ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు భారత్‌లో విధ్వంసాలకు ప్రయత్నించాయి. స్థానికంగా ఉన్నకొందరు యువకులనే మానవ వనరులుగా మార్చుకుని, ఉగ్రవాదం నూరిపోసి విధ్వంసాలు సైతం సృష్టించాయి.ముంబై మారణహోమం, హైదరాబాద్ గోకుల్ చాట్ పేలుడు%ొ% ఇలా దేశవ్యాప్తంగా అనేక నగరాలపై ఉగ్రవాద రక్తపు మరకలు ఉన్నాయి. అయితే గత దశాబ్దకాలంగా భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా ఈ తరహా విద్రోహ చర్యల్ని నిఘా సంస్థలు, భద్రతా బలగాలు ముందుగానే పసిగట్టి అడ్డుకుంటున్నాయి. పాకిస్తాన్ ప్రేరేపిత సీమాంతర ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న కాశ్మీర్‌లో కేవలం భద్రతా బలగాలను, పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని దాడులకు చేస్తుంటాయి. కాశ్మీర్ వెలుపల సామాన్య పౌరులే లక్ష్యంగా భారీ ప్రాణనష్టం సృష్టించేందుకు విధ్వంస రచన చేస్తుంటాయి. ఈ తరహా దుశ్చర్యలను నిఘా సంస్థలు, దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాలు ముందుగానే పసిగడితే భారీ విధ్వంసాలను అడ్డుకోవచ్చు. ఇప్పుడు తాజాగా అలాంటి ఉదంతమే దేశంలో చోటుచేసుకుంది. హిజ్బ్-ఉత్-తాహిర్ (%ఎబు%) పేరుతో భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను చాపకింద నీరులా విస్తరిస్తున్నట్టు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ గుర్తించింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా పోలీస్, భద్రతా సంస్థలను అప్రమత్తం చేసింది.దేశంలో పెరుగుతున్న ఉగ్రవాద సంస్థ హిజ్బ్-ఉత్-తహ్రీర్ (%ఎబు%) నెట్‌వర్క్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (%చీ×ూ%) అప్రమత్తమైంది. ఇస్లామిక్ స్టేట్ (%×ూ×ూ%) ఉగ్రవాద సంస్థ తర్వాత భారత్‌కు ఈ ఉగ్రవాద సంస్థ అతిపెద్ద ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల జరిగిన రెండు రోజుల ఉగ్రవాద వ్యతిరేక సదస్సులో ఈ సంస్థ దేశానికి పెద్ద ముప్పుగా పరిణమిస్తోందని %చీ×ూ% అభిప్రాయపడింది. దేశంలో ముఖ్యంగా దక్షిణాదిన ఉన్న తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో హిజ్బ్-ఉత్-తహ్రీర్ సంస్థకు స్లీపర్ సెల్స్ ఉన్నట్లు కేంద్ర ఏజెన్సీ అనుమానిస్తోంది. ఈ సంస్థ బంగ్లాదేశ్‌లోనూ చురుగ్గా కార్యాకలాపాలు సాగిస్తోంది. ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం ఈ సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటించి నిషేధించింది. ఈ సంస్థ అనేక ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొంటున్నదని, అమాయక యువతను ఉగ్రవాద సంస్థల్లో చేరేలా ప్రేరేపించడం, ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమీకరించడం వంటి కార్యాకలాపాలకు పాల్పడుతోందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సంస్థ జాతీయ భద్రతకు, దేశ సార్వభౌమత్వానికి తీవ్రమైన ముప్పుగా పేర్కొంది.జిహాద్, ఉగ్రవాద కార్యకలాపాల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోయడం ద్వారా భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ దేశాలను స్థాపించడమే హిజ్బ్-ఉత్-తాహిర్ (%ఎబు%) ఉగ్రవాద సంస్థ లక్ష్యం అని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థకు, దేశ అంతర్గత భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని వెల్లడించింది. ఇందులో భారతీయ పౌరులను మతం పేరుతో ఆకట్టుకుంటూ మైండ్ వాష్ చేసి ఉగ్రవాదులుగా మార్చుతోంది. ఇందుకోసం సామాజిక మాధ్యమాలను విస్తృతంగా ఉపయోగించుకుంటోందని ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఈ సంస్థతో సంబంధం ఉన్న పలువురు అనుమానిత ఉగ్రవాదులను ఎన్ఐఏ అరెస్టు చేసింది. హిజ్బ్-ఉత్-తహ్రీర్ ప్రధాన కార్యాలయం లెబనాన్‌లో ఉంది. భారతదేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చడం కోసం పనిచేస్తోంది. తాజాగా ఈ సంస్థతో సంబంధం ఉన్న 17 మంది అనుమానిత ఉగ్రవాదులపై ఎన్ఐఏ ఛార్జ్ షీట్ కూడా దాఖలు చేసింది.

# హైదరాబాదీస్ అటెన్షన్ ఆ వాహనాలన్నీ స్క్రాప్‌కు వేసేయాల్సిందే



హైదరాబాద్ : వాహనం 15 సంవత్సరాలు దాటిన తర్వాత స్వచ్ఛందంగా తుక్కుగా రిజిస్ట్రేషన్ చేయిస్తే... తర్వాత రెండేళ్లల్లో కొత్త వాహనం కొనుగోలు చేస్తే లైఫ్ ట్యాక్స్‌లో తగ్గింపు ఇచ్చేలా నూతన పాలసీ ప్రిపేర్ చేస్తున్నారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు తుక్కుకు పంపించకుండా మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే అదనంగా పన్ను కట్టాల్సి ఉంటుంది.

హైదరాబాదీస్‌యువర్ అటెన్షన్ ప్లీజ్. 15 ఇయర్స్.. ! జస్ట్ 15 ఇయర్స్. ఇదీ మీరు వాడే వెహికిల్ లైఫ్ టైమ్. దాటిందా స్క్రాప్‌కు వేసేయాల్సిందే. టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్ ఏదైనా సరే%ొ%హైదరాబాద్ రోడ్ల మీద తిరగడానికి వీల్లేదు. కొత్తగా ఈ పాలసీని తేనుంది తెలంగాణ సర్కార్. దీంతో వాహనదారుల గుండెల్లో గుబులు రేగుతోంది.సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే కొత్త మోటార్ వెహికల్ పాలసీ తెస్తామన్నారు. 15ఏళ్లు పైబడిన వాహనాలు హైదరాబాద్‌లో తిరగకుండా నిరోధిస్తామన్నారు. దీనికి సంబంధించి త్వరలోనే పాలసీ రూపొందనుంది. నగరంలో వాయి, శబ్ద కాలుష్యాన్ని తగ్గించడానికి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ పాలసీ ప్రస్తుతానికి గ్రేటర్ హైదరాబాద్‌కి మాత్రమే పరిమితం.

తెలంగాణలో 15ఏళ్లు దాటిన వాహనాల సంఖ్య 21 లక్షలు
హైదరాబాద్‌లో 9 లక్షల వాహనాలు
15 ఏళ్లు దాటిన వాహనాల్లో బైక్‌లదే అగ్రస్థానం
హైదరాబాద్‌లో 1.3 లక్షల బైకులు
రంగారెడ్డిలో 1.8 లక్షల బైకులు
మేడ్చల్ 1.5 లక్షలు బైకులు
కరీంనగర్ 1.5 లక్షలు బైకులు
నిజామాబాద్ 1.2 లక్షల బైకులు
గ్రేటర్ హైదరాబాద్‌లోనే అత్యధిక వాహనాలు

ఈ లెక్కన హైదరాబాద్‌లో 9 లక్షలకు పైగా వాహనాలకు కాలం చెల్లిపోయింది. అయితే వీటిని ఇప్పటికిప్పుడు స్క్రాప్‌నకు పంపాల్సిన అవసరం లేదని కొద్ది నెలల క్రితం రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. వీటికి ఫిట్‌నెస్ బాగుండి.. టెస్ట్‌లో పాసయితే మునుపటిలా నడుపుకోవచ్చు. ఫిట్‌నెస్ టెస్ట్‌లో ఫెయిల్ అయిన వాహనాలు మాత్రం స్క్రాప్‌కు వెళ్లాల్సిందే. అప్పుడు ఆయన చెప్పినదాని ప్రకారం..పాలసీ ఎలా ఉందో తెలుసుకుందాం

వెహికల్ ఫిట్‌నెస్ పరీక్షలో పాసయితే%ొ% రూ. 5 వేలు గ్రీన్ ట్యాక్స్ చెల్లించి ఐదేళ్లు నడుపుకోవచ్చు

ఆ తర్వాత కూడా ఫిట్‌గా ఉంటే.. రూ.10 వేలు చెల్లించి మరో ఐదేళ్లు నడుపుకోవచ్చు. అంటే గ్రీన్ ట్యాక్స్ చెల్లిస్తే వాహనాలు నడుపుకోవచ్చు

ఇక ప్రభుత్వ వాహనాలు, ప్రైవేటు వాహనాలకు సంబంధించి కేంద్రం తెచ్చిన 15 ఏళ్ల గడువుకు సంబంధించి గ్రీన్ ట్యాక్స్ కింద కొన్ని మినహాయింపులు ఉన్నాయంటున్నారు పొన్నం. అయితే ఇప్పుడు సీఎం రేవంత్ చెప్పినదాని ప్రకారం చూస్తే 15 ఏళ్లు దాటిన వాహనాలు గ్రేటర్ హైదరాబాద్ రోడ్ల మీద తిరగడానికి వీల్లేదు. అలాంటప్పుడు వాహనదారుల ముందు ఉన్న ఆప్షన్స్ ఏంటో తెలుసుకుందాం

15 ఏళ్లు దాటిన వాహనాలను ఇతర జిల్లాల్లో వాడుకోవచ్చు

లేదా ఇతర జిల్లాలకు తీసుకుని వెళ్లి అమ్మేసుకోవచ్చు

పాత వాహనం అప్పగించి కొత్త వాహనం కొనుక్కోవాలి. దానికి ట్యాక్స్ మినహాయింపులు ఇస్తారు

సీఎం రేవంత్ లేటెస్ట్ స్టేట్‌మెంట్‌తో వాహనదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. 15 ఏళ్లు దాటిన వాహనాలు హైదరాబాద్‌లో లక్షల సంఖ్యలో ఉన్నాయి. ఇప్పుడు వాటిని ఏం చేయాలి అనేది వాళ్లకు పెద్ద కొశ్చన్ మార్క్‌గా మారింది. అందరు కొత్త వాహనాలు కొనే పరిస్థితి ఉండదు. ఈ పాలసీపై ప్రభుత్వం ఓ క్లారిటీ ఇవ్వాలని వాహనదారులు కోరుతున్నారు.

# హైదరాబాద్ వాసులకు గుడ్ న్యూస్.. ఆ నిబంధనలు సడలింపు..



హైదరాబాద్ :గ్రేటర్ హైదరాబాద్ వాసులకు హైదరాబాద్ జలమండలి గుడ్ న్యూస్ చెప్పింది. వాటర్ బిల్లుల చెల్లింపు కోసం తీసుకొచ్చిన ఓటీఎస్ స్కీమ్ 2024 నిబంధనలను సడలింపు చేసింది. వినియోగదారుల నుంచి భారీగా విజ్ఞప్తులు రావడంతో జలమండలి ప్రభుత్వం 2024 కింద ప్రయోజనం పొందే ప్రక్రియను సులభతరం చేసే దిశగా.. ప్రభుత్వం అఫిడవిట్ సమర్పించే నిబంధనను సడలించి.. దాని స్థానంలో హామీ పత్రం సమర్పించే వెసులుబాటును కల్పించింది. దీంతో %ొుి%-2024 కింద ప్రయోజనం పొందాలనుకునే వినియోగదారులు అఫిడవిట్ స్థానంలో హామీ పత్రం సమర్పించవచ్చు.గతంలో ఏ ఓటీఎస్ పథకం ద్వారా ప్రయోజనం పొందిన వినియోగదారులకు 50 శాతం వరకు బిల్లు మాఫీ అవుతుంది. అయితే వినియోగదారుల నుంచి విజ్ఞప్తుల దృష్ట్యా ఇప్పుడు ఆ నిబంధనను సడలించారు. అర్హత ఉన్న కస్టమర్ మాత్రమే పథకం ద్వారా 50% ప్రయోజనం పొందుతారు. గతంలో ఓటీఎస్ 2020 తప్పా ఏ ఓటీఎస్ పథకం ద్వారా ప్రయోజనం పొందినా వినియోగదారులకు వంద శాతం రాయితీ పొందేలా ఆ షరతును సడలించింది.ఓటీఎస్ పథకంపై ఏవైనా సందేహాలుంటే.. జలమండలి కస్టమర్ కేర్ నంబర్ 155313కు ఫోన్ చేసి వాటిని నివృత్తి చేసుకోవచ్చు. ఈ పథకంపై అధికారులు ఇప్పటికే అన్ని మాధ్యమాల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. వినియోగదారుల నుంచి వచ్చిన డిమాండ్ మేరకు.. ఓటీఎస్ గడువును ప్రభుత్వం మరోసారి పెంచి.. నిబంధలను సైతం సవరించినట్లు జలమండలి ఎండీ అశోక్ ఓ ప్రకటన విడుదల చేశారు.

# నేను రామానుజదాసుడను!



ఒకానొక సందర్భంలో నేను 'రామానుజ దాసుడను' అని తనకు తాను రామానుజా చార్యులకు దాసుడని పేర్కొన్నారు శ్రీరంగనాథస్వామివారు. ఎందుకంటే రామా నుజులవారి భక్తికి ఎంతో పరవశులయ్యేవారు స్వామి. మహోన్నత భక్తులు%ౌా% సమ తామూర్తి%ౌా% మానవతావాది శ్రీ రామానుజాచార్యులు అంటే శ్రీరంగనాథస్వామికి అంత ఇష్టం%ౌా%. అభిమానం. అందుకే రామానుజాచార్యుల నిర్యాణం అనంతరం ఆయన పార్థివ దేహాన్ని కూడా తన ఆలయంలోనే వుంచుకున్నారు రంగనాథస్వామి. రామానుజాచార్య నికి రంగనాథస్వామి దాసుడిని అని పేర్కొన్న కథ ఒకటి శ్రీరంగంలో ప్రచారంలో వుంది.

కొన్ని శతాబ్దాల క్రితం కూడా శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో స్వా మివారి ప్రసాదానికి భక్తులు బారులు తీరి వుండేవారు. ప్రతీ రోజు ప్రసాదం కొరకు ఎదురు చూస్తూ బారులు తీరిన భక్తులలో ఒక పేద వైష్ణవుడు వుండేవాడు. ఆయన రోజూ వరుసలో అందరికంటే ముందు నిలబడేవాడు. ఆయన తన కోసమేకాక, తన ఆరుగురు కొడుకుల కొరకు కూడా ప్రసాదం తీసుకెళ్ళేవాడు. ఆలయ అధికారులు అంతమందికి ప్రసాదాన్ని ఒకే వ్యక్తికి ఇవ్వడం సరికాదని అనేవారు. ఆయన మాత్రం ప్రసాదం ఇవ్వమని పట్టుపట్టేవాడు. ఇలా రోజూ ఆలయ అధికారులకి అతనికి కొంత వాదులాట జరిగేది.

"ప్రసాదం అంతా నీకే ఇచ్చేస్తే నీ వెనుక వున్న మిగిలిన భక్తులందరికి కొంచెమే ప్రసాదం లభిస్తుంది" అని ఆలయ అధికారులు ఆ వైష్ణవుడిని మందలించేవారు. అయినా కూడా ఆ పేద వైష్ణవుడు "నా ఆరుగురు కొడుకులు ఆహారం లేక బక్క చిక్కిపోయారు, వారు ఆకలితో అలమటిస్తూ వుంటారు. నేను తీసుకువెళ్ళే ప్రసాదానికై ఎదురుచూస్తూ వుంటారు. కనుక మీరు ఆలయ ప్రసాదం ఇవ్వకపోతే వారు నాకు దక్కరు" అని ఆయన ప్రాధేయపడేవాడు.ఒకరోజు రామానుజుల వారు వైష్ణవుడు ఆలయ అధికారులకు మధ్య జరుగుతున్న వాదోపవాదాలను చూసి అక్కడకు వచ్చారు. "ఏమి జరిగింద"ని అడిగారు.ఆలయ అధికారులు ఆ పేద వైష్ణవుణ్ణి చూపించి రోజూ అధిక ప్రసాదం కావాలని ఆయ న గొడవ చేస్తున్నాడని తెలియచేస్తారు. రామానుజులు ఆ వైష్ణవుడి దగ్గరకు వెళ్ళి "నాయనా నీవు ఆలయములో కొన్ని కైంకర్యములు చేసి ఎక్కువ ప్రసాదాన్ని పొందవచ్చు కదా" అని అడుగుతారు. దానికి ఆ వైష్ణవుడు– "స్వామీ! నా బక్క చిక్కిన కొడుకులని మీరే చూడండి, రోజంతా వారికి సేవలు చేయడ ములోనే నాకు సమయం సరిపోతుంది, వీరిని వదిలేసి నేను ఆలయంలో ఏ కైంకర్యం చేయ లేను. పైగా నేను వేదాలను గాని, దివ్య ప్రబంధములను గాని నేర్చుకోలేదు, అందువల్ల నేను ఆలయ సేవ కాలములలో కూడా ఏ కైంకర్యం చేయలేను, నాకు కొన్ని విష్ణు సహస్ర నామం లోని శ్లోకాలు తప్ప ఏమి రావు, నేనేమి చేయగలను." అని బదులిచ్చాడు ఆ పేద వైష్ణవుడు.

"సరే నీకు తెలిసిన విష్ణు సహస్రనామ శ్లోకాలని చెప్పు" అన్నారు రామానుజులవారు.

ఆ వైష్ణవుడు ఎంతో ఇబ్బందిగా "విశ్వం విష్ణు వషట్కారో భూత భవ్య భవత్ ప్రభు:, భూత కృత్ భూత భృత్.." అని ఆపేసి, "నాకు అంతవరకే వచ్చు స్వామీ!" అని చెప్పాడు. అతని ఇబ్బంది చూసి రామానుజులవారు "సరే నీకు 'భూత భృత్' అనే భగవన్నామ ము తెలుసుకదా! ఆ నామాన్నే జపించు, ఇక నీకు ఇక్కడికి ఆహారార్థియై రావలసిన అవసరం ఉండదు" అని సెలవిచ్చారు. ఆనాటి నుండి ఆ వైష్ణవుడు ఇంకెప్పుడూ కోవెల ప్రసాద వితరణ ప్రాంతంలో కనిపిం చలేదు. ప్రసాదపు వరుసలలో గొడవలు ఆగిపోయాయి. అయితే ఇంకో విచిత్రమైన సమస్య మొదలయింది. రోజూ రంగనాథులకు సమర్పిస్తున్న ప్రసాదంలో చాలా భాగం మాయమై పోతుంది. పంచడానికి కొంచెమే వుంటోంది. ఆలయంలో ప్రసాదం దొంగల బారిన పడు తుందేమో అని భద్రత పెంచారు కూడా. అయినా రంగనాథులకు సమర్పించిన దానిలో చాలా ప్రసాదం మాయమైపోతున్నది. ఆ పేద బ్రాహ్మణుడే దొంగిలిస్తున్నాడేమో అని అనుమానం వస్తున్నది అందరికి. చివరకు రామానుజులకి ఈ సమస్య గురించి తెలియచేసా రు. ఆ పేద బ్రాహ్మణుణ్ణి పిలుచుకు రమ్మని రామానుజుల వారు మనుషులని పంపారు. వారు తిరిగి వచ్చి ఆయన ఆలయానికి దగ్గరగా వున్న తన పాత నివాసంలో ఉండటంలేదని తెలిపారు. ఆ తరువాత కూడా ఆ వైష్ణవుడు ఎక్కడ ఉంటున్నాడో ఎవరికీ సమాచారం తెలియలేదు.కొంత కాలం తర్వాత, రామానుజులు ఏదో కార్యక్రమానికై కొల్లిడం నది (శ్రీరంగం దగ్గర కావేరి పాయ) దాటుతుండగా ఈ వైష్ణవుడు "స్వామీ%ౌా% స్వామీ" అని రామానుజులని బిగ్గరగా పిలుస్తూ వారిని సమీపించాడు. రామానుజుల పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసాడు. ఆయన కనుల నుండి ధారగా కన్నీరు రాసాగింది.

"స్వామీ! మీ కటాక్షం వలన ఆ పిల్లవాడు రోజూ నాకు ప్రసాదం అందచేస్తున్నాడు. అం దువల్ల నా పిల్లలు సరిపడినంత పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులయ్యారు. ఇక ఆల య అధికారులతో గొడవలు ఎందుకని కోవెల దగ్గర గృహం నుండి నేను ఇక్కడికి వచ్చేసా ను. నేను మీకు సదా కృతజ్ఞుడను. మీరు చెప్పిన విధంగా రోజూ నేను "భూతభృతే నమ:" జపాన్ని చేస్తున్నాను." అన్నాడు.అతని మాటలు విన్న రామానుజులు ఆశ్చర్యచకితులయ్యారు. "ఎవరా పిల్లవాడు? వాని పేరేమిటి?" అని అడిగారు.

"ఆ పిల్లవాడు తాను రామానుజాదాసుడనని చెప్పాడు స్వామీ" అన్నాడు వైష్ణవుడు. రామానుజాచార్యులవారికి అంతా అర్థమయింది. 'భూత భృత్' నామానికి అర్థం 'సమస్త జీవుల'ని పోషించువాడు అని అర్థంకదా! రామానుజుల వారి ఆజ్ఞానుసారం 'భూత భృత్'ను పఠించిన వైష్ణవుడి ఆకలి బాధలను తీర్చారు ఆ రంగనాథస్వామి.

ఇంతకీ ఆ బాలుడు ఇంకెవ్వరు సాక్షాత్ శ్రీరంగనాథుడే అని తెలుసుకున్నారు శ్రీరామా నుజాచార్యులు. బాలుడి రూపంలో రంగనాథుడి దర్శనం రోజూ పొందుతున్న ఆ వైష్ణవు డి అదృష్టానికి పరవశులయ్యారు రామానుజులవారు.

# పాదోదకం పావనం శుభం



సనాతన సంస్కృతిలో తీర్థానికి విశిష్టమైన స్థానం ఉంది. ఆధ్యాత్మిక మార్గంలో, ప్రత్యేకించి భక్తి ప్రపంచంలోను, ముఖ్యంగా భక్తుల హృదయాలలోను తీర్థానికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అయితే అన్ని ప్రసాదాలు అన్నిటిలోను అతి విశిష్టమైనది తీర్థ ప్రసాదం అని చెబుతా రు. ఇంట్లో పూజ, అభిషేకం, ఆరాధన, వ్రతంలాంటి దైవ సంబంధిత కార్యాలు చేసుకున్న తర్వాత తీర్థాన్ని తీసుకుంటాం. అదేవిధంగా దేవాలయాలలో దైవాన్ని దర్శించుకున్న తర్వాత అర్చక స్వాములు యిచ్చే తీర్థాన్ని తీసుకుంటాం.

దేవాలయాలలోను, అదే రకంగా ఇళ్ళలోను అర్చన తర్వాత తీసుకునే పవిత్ర జలాన్ని లేక పాలను తీర్థ ప్రసాదం అని అంటా రు. తలపైన శఠగోపం పెట్టించుకున్న తర్వాత, దేవుణ్ణి అభిషేకించిన పాలో, ఉదకమో, పెరు గో, పంచామృతాలో, కళ్ళకు అద్దుకుని తీర్థ ప్రసాదంగా భక్తి ప్రపత్తులతో తీసుకుంటారు."అకాల మృత్యు హరణం సర్వవ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం శ్రీ పరమేశ్వ ర పాదోదకం పావనం శుభం." అనే మంత్రాన్ని అర్చక స్వామి జపిస్తూ, తీర్థాన్ని భక్తులకు ఇస్తాడు. అయితే "శ్రీ పరమేశ్వర పాదోదకం పావనం శు భం" అనే మంత్రంలో, పరమేశ్వర దగ్గర, ఏ దేవునికి మనం పూజ/ అర్చన/ అభిషేకం చేసామో, ఆ దేవుని పేరును చదవాలనే విషయం ఇక్కడ గమనించాలి."అకాల మృత్యు హరణం సర్వ వ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం" అనే మం త్రోచ్చారణ వలన అనంతమైన, అమోఘమైన, పవిత్రమైన మంత్రశక్తి తీర్థానికి ఆపాదింప బడి, ఆ మంత్ర బలం తీర్థానికి సంపూర్ణంగా వస్తుంది.తీర్థం అంటే తరింప చేసేది అని శాస్త్రం చెబుతున్న అర్థం. తీర్థాన్ని మూడుసార్లు తీసుకో వడం ప్రశస్తం అని పెద్దలు చెబుతారు. మొదటిసారి తీర్థం తీసుకోవడం వలన శారీరక, మా నసిక శుద్ధి జరుగుతుంది. రెండవసారి తీసుకోవడం వలన న్యాయ, ధర్మ పరివర్తన జరుగు తుంది. మూడోసారి తీసుకునేటప్పుడు పరమేశ్వర పధం అనుకుంటూ తీర్థాన్ని తీసుకోవా లని పెద్దలు చెబుతారు. అదేవిధంగా "కేశవాయ స్వాహా" అనుకుంటూ మొదటిసారి, "నారాయణ స్వాహా" అంటూ రెండోసారి, "మాధవాయ స్వాహా" అనుకుంటూ మూడోసారి తీర్థాన్ని తీసుకోవా లి. ఈవిధంగా తీర్థప్రసాదాన్ని మూడుసార్లు తీసుకోవడం వలన జ్ఞానేంద్రియాలను, కర్మేం ద్రియాలను (అంటే శరీరాన్ని), ముఖ్యమైన మనసునూ సిద్ధం చేయడం, శుద్ధం చేయడము అవుతుందనేది అంతర్లీనంగా దాగున్న అంతరార్థ ఆధ్యాత్మిక రహస్యం అని చెబుతారు. తీర్థం తీసుకున్నాక కుడిచేతిని కొందరు తలకు తుడుచుకుంటారు. అలా చేయకూడదని శా స్త్రం చెబుతోంది. ఎందుకంటే తలపైన బ్రహ్మదేవుడు ఉంటాడు కాబట్టి మన ఎంగిలిని బ్రహ్మకు అర్పణ చేసినట్లు అవుతుందని.వివిధ రకాల తీర్థాలు: జలతీర్థ ప్రసాదం, కషాయతీర్థ ప్రసాదం, పంచామృత తీర్థ ప్రసా దం, పానకతీర్థ ప్రసాదం అని తీర్థ ప్రసాదాలు నాలుగు రకాలు. ఇవే కాకుండా తులసి తీర్థం, పచ్చకర్పూర తీర్థం, బిల్వ తీర్థం యిలా రకరకాల తీర్థాలు కూడా ఉన్నాయి.

### తీర్థం ఇలా తీసుకోవాలి

ఎడమ అరచేతిలో కుడి అరచేతిని పెట్టి, కుడిచేతి చూపుడు వేలు మధ్యలోకి బొటన వేలుని మడిచి ( అంటే%.గోముఖ ముద్రలో ) తీర్థాన్ని భక్తుడు తీసుకోవాలి.మరికొంత విపులంగా చెప్పాలంటే, తీర్థాన్ని మగవారైతే తన భుజంపై ఉండే ఉత్తరీ యం లేదా కండువాను, ఆడవారైతే తమ చీర లేదా చున్నీ పైకొంగును ఎడమ చేతిలో నాలు గు మడతలు వచ్చే విధంగా వేసుకోవాలి. వేసుకున్నాక ఎడమ చేతిలో ఉన్న మడతపై కుడిచే తిని ఉంచి, చూపుడు వేలు ఏమాత్రం తగలకుండా, బొటన వేలుని నడిమి వేలు క్రింది కణుపు నకు గట్టిగా నొక్కిపెట్టి, తీర్థం క్రిందన పడకుండా, నోటి నుంచి జుర్రుకుంటున్నట్టు శబ్దం రాకుండా చూసుకుంటూ, సంబంధిత దైవ నామాలను స్మరించుకుంటూ భక్తి శ్రద్ధలతో తీర్థాన్ని తీసుకోవాలి.

### తీర్థాన్ని తీసుకోకూడని సందర్భాలు

నొసట విభూతిగానీ కుంకుమగానీ లేనప్పుడు తీర్థ ప్రసాదాన్ని తీసుకోకూడదు. అంటు, పురుడు, మైల ఉన్నప్పుడు తీర్థం తీసుకోకూడదు. స్త్రీలు నెలసరి సమయంలో తీసుకోకూడదు. అపరిశుభ్రంగా ఉన్నప్పుడు అంటే స్నానాదికాలు ముగించుకోకుండాను, మల మూత్రాదులు అయినాక కాళ్ళు చేతులు కడుక్కోకుండాను తీర్థ సేవనం చేయకూడదు. తీర్థప్రసాదం ఏదైనా, అది ఏ రూపంలో ఉన్నా అతి పవిత్రమైనది. లాభకరమైనది మంగళకరమైనది.

# రాశిఫలాలు




జ్యోతిషం అంటే నమ్మకం. మనకు అంతా మంచే జరగాలని కోరుకుంటాం. అందువల్ల ఈరోజు మన రాశి ఫలాలు ఎలా ఉన్నాయని చూసుకునే వారు చాలామంది ఉంటారు. అలాంటివారికోసం నేటి రాశి ఫలాలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

**మేషం**
మిక్కిలి ధైర్య సాహసాలు కలిగి ఉంటారు. సూక్ష్మబుద్ధితో విజయాన్ని సాధిస్తారు. మీ పరాక్రమాన్ని ఇతరులు గుర్తిస్తారు. శత్రుబాధలు తొలగిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక లాభాలు ఉంటాయి.

**వృషభం**
శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. దూర బంధువులతో కలుస్తారు. తద్వారా లాభాలు ఉంటాయి. విదేశయాన ప్రయత్నాలు సంపూర్ణంగా నెరవేర్చుకుంటారు. ఆకస్మిక ధనలాభయోగం ఉంటుంది. అన్ని విషయాల్లో విజయాన్ని సాధిస్తారు.

**మిథునం**
ఆకస్మిక ధనలాభం ఉంటుంది. కుటుంబంలో ఆనందోత్సాహాలు లభిస్తాయి. బంధు, మిత్రులతో కలుస్తారు. సమాజంలో గౌరవం లభిస్తుంది. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారు. ప్రతివిషయంలో అభివృద్ధి ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు.

**కర్కాటకం**
మానసిక ఆనందం లభిస్తుంది. గతంలో వాయిదా వేయబడిన పనులు పూర్తవుతాయి. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. వృత్తిరీత్యా అభివృద్ధిని సాధిస్తారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. కొన్ని జటిలమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**సింహం**
విదేశయాన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. అనారోగ్య బాధలు అధికమవుతాయి. ఆకస్మిక ధననష్టం ఏర్పడే అవకాశం ఉంటుంది. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తవహించడం మంచిది. అనవసర వ్యయప్రయాసలు ఉంటాయి. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు.

**కన్య**
బంధు, మిత్రులతో కలుస్తారు. నూతన గృహనిర్మాణ ప్రయత్నం చేస్తారు. ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. కుటుంబ సౌఖ్యం ఉంటుంది. శత్రుబాధలు దూరమవుతాయి. దీర్ఘకాలిక సమస్యలు తొలగిపోతాయి. ఆరోగ్యం బాగుంటుంది.

**తుల**
బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. చేసే పనులలో ఇబ్బందులు ఉంటాయి. కొత్త పనులను ప్రారంభించడం మంచిదికాదు. గృహంలో జరిగే మార్పుల వల్ల ఆందోళన చెందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.


**వృశ్చికం**
ఇంతవరకు అనుభవించిన కష్టాలన్నీ క్రమేణ తొలగిపోతాయి. నూతనకార్యాలకు శ్రీకారం చుడతారు. కుటుంబ సౌఖ్యం సంపూర్ణంగా ఉంటుంది. బంధు, మిత్రులతో కలిసి సరదాగా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. గొప్ప వ్యక్తిని కలుస్తారు.

**ధనుస్సు**
కొన్నిముఖ్యమైన పనులు వాయిదా వేసుకుంటారు. మానసిక చంచలంతో ఇబ్బంది పడతారు. సోమరితనం ఆవహిస్తుంది. పిల్లలపట్ల మిక్కిలి జాగ్రత్తవహిస్తారు. కొన్ని మంచి అవకాశాలను కోల్పోతారు. ఆర్థిక పరిస్థితిలో మార్పులుండవు.

**మకరం**
అనుకూల స్థానచలనం కలిగే అవకాశాలు ఉన్నాయి. గృహంలో మార్పును కోరుకుంటారు. ఇతరుల విమర్శలకు లోనవుతారు. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేకపోతారు. ఆకస్మిక ధనవ్యయం అయ్యే అవకాశం ఉంది. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. రుణప్రయత్నాలు చేస్తారు.

**కుంభం**
ప్రయాణాల వల్ల లాభాన్ని పొందుతారు. స్థిరాస్తుల విషయంలో జాగ్రత్తగా ఉండటం మంచిది. ఒక అద్భుత అవకాశాన్ని కోల్పోతారు. నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. తలచిన కార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. నూతన కార్యాలు వాయిదా వేసుకోకతప్పదు.

**మీనం**
నూతన వస్తు, ఆభరణాలను కొనుగోలు చేస్తారు. వ్యాపారంలో విశేషలాభాన్ని ఆర్జిస్తారు. మంచివారితో స్నేహం చేస్తారు. అంతటా సుఖమే లభిస్తుంది. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. బంధు, మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి.



# వ్యతిరేకతల నివారణకు క్రీం బగళాయై నమః

పీతాంబరాం తాం ద్విభుజాం త్రినేత్రాం గాత్రగోజ్జ్వలా శిలా ముద్గర హస్తాం చ స్మరేత్తాం బగళాముఖీమ్"జిహ్వాగ్రమాదాయ కరేణ దేవీం వామేన శత్రూన్ పరిపీడయంతీం గదాభిఘాతేన చ దక్షిణేన పీతాంబరాఢ్యాం ద్విభుజాం భజామి"మన చుట్టూ ఉండే ప్రకృతికి సంబంధించిన ఎండ, వాన, చలి వంటి ప్రతికూలతలను తట్టుకోవడానికి మనం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. సాధారణంగా మనం తట్టుకునే శక్తి ఉన్నంత వరకు ఏ అంశమైనా ప్రతికూలత కాదు. మన శరీరం, మనస్సులు తట్టుకోలేనప్పుడు మాత్రమే దానిని 'ప్రతికూలత' అంటాం. ఇవి మన చుట్టూ వుండే వ్యక్తులలో, వాతావరణంలోనే కాకుండా మనలో కామ క్రోధాదుల రూపంలోనూ ఉండవచ్చు. మనలోనూ, మనతోనూ వుండే విరోధుల, వ్యతిరేకతలను మనం నిత్యం అధిగమిస్తుండాల్సి వస్తుంది. అదే విధంగా మాత్సర్యం, ఈర్ష్యాది గుణాలవల్ల మనం పొందే సుఖసంతోషాలు మనం పొందలేకుండా పోయే అవకాశం ఉంది. వాటిని మళ్లీ సాధించుకుంటూ ఉండాలి. మన మనస్సైనా, ఇతరులైనా అనవ సరంగా మాట్లాడటం వల్ల వచ్చే సమస్యలను అధిగమించడానికి కూడా మనం ప్రయత్నిస్తూ ఉండాలి. మానవ మాత్రమైన ప్రయత్నాలన్నీ ఒక స్థాయి దాటిన తర్వాత పనికిరావు. అవతలి వారి వ్యతిరేకతల స్థితి తీవ్రంగా ఉంటున్నప్పుడు మనం శక్తిపైన ఆధారపడక తప్పదు. ఆ శక్తులు అనేక రూపాలలో ఉన్నప్పటికీ వ్యతిరేకతలను నివారించగలిగే ప్రత్యేక శక్తి కలిగిన అమ్మవారు 'బగళాముఖీ దేవి'. ఈ అమ్మవారి స్తోత్రాదులు శ్రద్ధతో ప్రతిరోజూ కదలకుండా కూర్చుని నియమబద్ధంగా పఠిస్తే మనలో, మనతో వున్న వ్యతిరేక ప్రభావాలు పోతాయి. మన మాటకు విలువ పెరుగుతుంది. వాక్కును నియమించే శక్తికూడా వస్తుంది. మనం తట్టుకోలేని వ్యతిరేకతలు మనకు వస్తున్న సందర్భంలో మనం ఈ అమ్మవారిని ప్రతిరోజూ ఒక గంటసేపు నియమబద్ధంగా ప్రార్థించడం వల్ల మేలు కలుగుతుంది. 'క్రీం బగళాయై నమః' అనే మంత్రాన్ని అవసరానుకూలంగా, శ్రద్ధాభక్తులతో జపిస్తే మన చుట్టూ అనవసరంగా మాట్లాడేవారు దూరమవుతారు. మన మాటకు, చేష్టకుకూడా ప్రత్యేక శక్తి ఏర్పడుతుంది. ధర్మబద్ధమైన మన జీవన యానానికి అనుకూలతలు ఏర్పడి, కాలం సుగమం అవుతుంది.

సత్యమేవ జయతే


# రోహిత్ సూపర్ హిట్.. వన్డే సిరీస్ కూడా మనదే..!








రోహిత్ శర్మ సెంచరీతో చెలరేగడంతో ఇంగ్లాండ్‌తో రెండో వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. 49.5 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం రోహిత్ శర్మ (119) విజృంభణతో భారత్.. 44.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. సిరీస్‌లో 2-0తో తిరుగులేని ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. నామమాత్రపు మూడో వన్డే ఈనెల 12న అహ్మదాబాద్‌లో జరగనుంది

హైలైట్:



ఇంగ్లాండ్‌తో రెండో వన్డేలో భారత్ గెలుపు
మరో మ్యాచ్ ఉండగానే సిరీస్ కైవసం
సెంచరీతో రోహిత్ శర్మ చిలరేగిపోయాడు.
భారత్ వర్సెస్ ఇంగ్లాండ్

ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌ను 4-1తో కైవసం చేసుకున్న భారత్.. వన్డే సిరీస్‌ను కూడా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే గెలుచుకుంది. ఆదివారం కటక్ వేదికగా జరిగిన రెండో వన్డేలో కెప్టెన్ రోహిత్ శర్మ సెంచరీతో చెలరేగడంతో టీమిండియా.. 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0తో తిరుగులోనే ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 305 పరుగుల లక్ష్యాన్ని 44.3 ఓవర్లలోనే ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్ (26), బెన్ డకెట్ (65) మెరుపు ఆరంభం ఇవ్వడంతో ఓ దశలో 10.4 ఓవర్లలో 81/0తో నిలిచింది. అయితే డెబ్యూ ప్లేయర్ వరుణ్ చక్రవర్తి ఫిల్ సాల్ట్‌ను ఔట్ చేసి భారత్‌కు తొలి వికెట్ అందించాడు. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పై ఇంగ్లాండ్ బ్యాటర్లు జో రూట్ (69), లియామ్ లివింగ్‌స్టోన్ (41) ఫర్వాలేదనిపించారు. దీంతో ఇంగ్లాండ్ 49.5 ఓవర్లలో 304 రన్స్‌కి ఆలౌటైంది. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 3, మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తిలు ఒక్కో వికెట్ పడగొట్టారు. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు 16.4 ఓవర్లలో 136 పరుగులు జోడించి.. విజయానికి గట్టి పునాది వేశారు. గత కొంతకాలంగా ఆశించిన మేర రాణించలేకపోతున్న కెప్టెన్ రోహిత్ శర్మ.. ఈ మ్యాచ్‌లో పరుగుల దాహం తీర్చుకున్నాడు. 30 బంతుల్లో హాఫ్ సెంచరీ, 76 బంతుల్లో సెంచరీ మార్కును అందుకున్నాడు. వన్డే క్రికెట్లో తన 32వ సెంచరీని నమోదు చేశాడు. శుభ్‌మన్ గిల్ (60), శ్రేయస్ అయ్యర్ (44), అక్షర్ పటేల్ (41లి) కూడా రాణించడంతో భారత్.. 44.3 ఓవర్లలోనే 305 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. నాలుగు వికెట్లు తేడాతో జయభేరి మోగించింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 2-0తో ఆధిక్యంలోకి నిలిచింది. నామమాత్రపు మూడో వన్డే బుధవారం అహ్మదాబాద్ వేదికగా జరగనుంది.

## చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ.. క్రిస్ గేల్ రికార్డ్ బద్దలు..!!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ వన్డేల్లో అత్యధిక సిక్స్‌లు బాదిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను యూనివర్సల్ బాస్, వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ క్రిస్ గేల్ రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. ఇంగ్లండ్‌తో కటక్ వేదికగా ఆదివారం జరుగుతున్న రెండో వన్డేలో రోహిత్ శర్మ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లు మూడో సిక్స్ బాది క్రిస్ గేల్‌ను అధిగమించాడు. గస్ అట్కిన్సన్ వేసిన రెండో ఓవర్‌లో సిక్స్ బాదిన రోహిత్.. సకీబ్ మహ్మూద్ వేసిన మరుసటి ఓవర్‌లో మరో సిక్స్ కొట్టాడు. మహ్మూద్ వేసిన ఐదో ఓవర్‌లో మరో సిక్స్ కొట్టి క్రిస్ గేల్ అత్యధిక సిక్స్‌ల రికార్డ్‌ను అధిగమించాడు. క్రిస్ గేల్ 301 వన్డే మ్యాచ్‌ల్లో 331 సిక్స్‌లు బాదగా.. రోహిత్ శర్మ 335 సిక్స్‌లత కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతను 398 మ్యాచ్‌ల్లో 351 సిక్స్‌లు కొట్టాడు. మరో 16 సిక్స్‌లు బాదితే హిట్ మ్యాన్ అతన్ని కూడా అధిగమించనున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ పూర్తయ్యేలోపు రోహిత్ ఈ ఘనతను అందుకునే అవకాశం ఉంది. మూడు ఫార్మాట్లలో కలిపి అత్యధిక సిక్స్‌లు బాదిన జాబితాలో రోహిత్ శర్మ ఇప్పటికే అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతను మూడు ఫార్మాట్లలో కలిపి 626 సిక్స్‌లు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో 305 పరుగుల భారీ లక్ష్యచేధనకు దిగిన టీమిండియా.. నిలకడగా ఆడుతోంది. ముఖ్యంగా రోహిత్ శర్మ ఫామ్ అందుకున్నాడు. ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నాడు. 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ సెంచరీ దిశగా సాగుతున్నాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్(52 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 60) హాఫ్ సెంచరీతో రాణించగా.. విరాట్ కోహ్లీ(5) తీవ్రంగా నిరాశపరిచాడు. అంతకుముందు ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకే ఆలౌటైంది. బెన్ డక్కెట్(56 బంతుల్లో 10 ఫోర్లతో 65), జోరూట్(72 బంతుల్లో 6 ఫోర్లతో 69) హాఫ్ సెంచరీలతో రాణించగా.. లియామ్ లివింగ్ స్టోన్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41), జోస్ బట్లర్(35 బంతుల్లో 2 ఫోర్లతో 34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/35) మూడు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తీ తలో వికెట్ తీసారు.

# ప్రజా పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకుంటాం

## - సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు




**సత్యమేవ జయతే - సికింద్రాబాద్** సికింద్రాబాద్ : ప్రజా పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకుంటామని సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు చెప్పారు . ఆదివారం లోతు కుంటలోనే అంబేద్కర్ విగ్రహానికి 101 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడారు హక్కులను పోరాడి సాధించుకోవాల్సిందేనని దానికి ప్రజా పోరాటమే ముఖ్యమని ఆయన చెప్పారు. ఇప్పటివరకు ప్రజల కోసం హక్కులు ఎవరు కల్పించలేకపోయారని వారి వారి అవసరాల మేరకు మాత్రమే హక్కులు కల్పిస్తామని హామీలు ఇచ్చారని . కానీ నిజంగా ప్రజలకు అవసరమైన హక్కులను కల్పించడంలో ప్రభుత్వాలన్ని విఫలమవుతున్నాయని ఆయన చెప్పారు . ప్రజలు తమ తమ హక్కులను పొందాలంటే ప్రజా పోరాటమే చేయాలని ఆయన చెప్పారు . కార్యక్రమంలో జ్ఞానా మాల కమిటీ సభ్యులు పులి అనంతరా, అస శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు.

ఆనంద్ బాగ్ చౌరస్తాలో 175 వ వారం జ్ఞానా మాల

మల్కాజ్గిరి సర్కిల్ ఆనంద్ బాగ్ చౌరస్తాలో 17వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రభుద్ద భారత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో
దుర్గాప్రసాద్ ,వెంకట్ రావు , ప్రసాద్ రావు కొలిపాక రామ్ మోహన్, రాజయ్య ,జై రామ్ నాయక్ , జస్వంత్ ,కొలిపాక రవి కుమార్ లు పాల్గొన్నారు

ఓల్డ్ ఆల్వాల్ అంబెద్కర్ నగర్ లో
89 వ వారం జ్ఞానమాల

ఆదివారం రోజు పాతఅల్వాల్ లొ మహాత్మ జ్యోతిబా పూ లే, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహల దగ్గర,అణగారిన ప్రజల హక్కుల పోరా ట కమిటి,తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘం,గద్దర్ అభిమానుల సంఘం జజ్జనక కళా మండలి,ఆధ్వర్యంలొ 89వ జ్ఞాన మాల కార్యక్రమం జరిగింది. వచ్చిన పెద్దలు మహనీయులను కీర్థిస్తూ మాట్లాడినారు. ఈ జ్ఞాన మాల కార్యక్ర మానికి సి.యల్.యాదగిరి,జి.రాజయ్య, సి.యల్.కృష్ణా,రైల్వే బాలరాజ్, డప్పు ఆనంద్, మూర్తి, రాజు, ఎల్లమయ్య, ఐలయ్య, కే.శ్రీనివాస్. కే.పీ.చందర్,దోసల రవి,కే.రమేశ్.నరసింహ,రమేశ్ ముది రాజ్.లు పాల్గొన్నారు.

యాప్రాల్ లో 55 వ వారం జ్ఞానమాల

ఆదివారము యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో 59 వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం అధిక సంఖ్యలో వచ్చిన సంఘ సభ్యులు అభిమాను లతో విజయవంతముగా సాగింది

ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల నర్సింగ్ రావు బుర్కా కృష్ణ ,సంఘ ఆలూరి రామచందర్ ,ఆర్ దయానంద్, అధ్యక్షులు చిర మహేష్ కుమార్ ,కోశాధికారి కే .బాలయ్య ,పి ప్రవీణ్ కుమార్ ,మాణిక్ రాజ్ ,ఎం నర్సింగ్ రావు, సూర్యకుమార్ ,గాలం కృష్ణ, ఎం యాదగిరి, కే గోపాల్, సిపిఐ సభ్యుడు చంద్రయ్య,, మదన్మోహన్ ,ఎం రాజు ,రాచ రవి ,శ్రీధర్, రాము, డి నర్సింగ్ రావు ,బాల నరసింహ, మహిళా నాయకులు శ్రీలత, హేమా వేణి ,అరుణ ,పెంటమ్మ ,వారితో జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ సంఘం తరపున ధన్యవాదములు తెలిపారు

కౌకూర్ లో 55 వ వారం జ్ఞానమాల

ఆదివారం మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 55వ వారం. జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో మహిళా నాయకురాలు జక్కుల భాగ్యమ్మ

హెచ్ మంగ మహనీయులకు పూలమాలంకరణ చేయగా. దళిత రత్న పోతరాజు శ్రీనివాస్. (జె బి ఎస్) ఉపాధ్యక్షులు గుమ్మడి బాలు నరసింహ. ట్రెజరర్ మేకల రమేష్. పిబీ రాజు. బి కే శర్మ. వై రవి. తుమ్మల నర్సింగ్ రావు. రవి కామ్లే. పిఎస్ దత్తస్వరూప్. మొదలగువారు పాల్గొని మహనీయులకు జై భీమ్ నినాదాలతోఘనంగా నివాళులర్పించారు

అంబేద్కర్ స్ఫూర్తితో హక్కులు సాధించుకొవాలి.
డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్. అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ హక్కుల ను సాధించుకొవాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో సితాఫల్ మండి అంబేద్కర్ విగ్రహనికి ఆదివారంనాడు 12 వ వారం జ్ఞాన మాల వేసారు. ఈ సందర్భంగా పులి కల్పన మాట్లాడుతూ రాజ్యాంగ ద్వారా సాధించుకున్న విద్య,ఉపాది హక్కు లను అమలు చెయించుకొవాలన్నారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ నాయకులు చీకొటి సుజాత,శశికళ,కవిత,వెంకటమ్మ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు

మల్కాజ్గిరి చింతల్ బస్తిలో 5 వ వారం జ్ఞానమాల
జ్ఞానమాల సమర్పించిన మేకల నర్సింగరావు
ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మల్కాజ్గిరి శాఖ ఆధ్వర్యంలో

ఆదివారం జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా విజయవంతంగా 5 వ వారం చింతల్ బస్తీ, మల్కాజిగిరి లో నిర్వహించారు.

ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ పితామహుడు, బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించిన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉపేందర్, కుమారస్వామి, నర్సింగరావు, చిరంజీవి, కృష్ణ, గణేష్, రామరాజు, మధు, అశోక్ కాంబ్లీ దంపతులు, జయరాం మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఈ జాతరకు వచ్చిన ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆ భగవంతుడు దీవించాలి.















## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**సత్యమేవ జయతే -సంగారెడ్డి /వికారాబాద్** సంగారెడ్డి వికారాబాద్ జిల్లాలోని కొండాపూర్ మోమిన్ పేట్ మండలాలలోని గంగారం టేకులపల్లి మధ్యలో ఉన్నటువంటి ఎత్తైన కొండపైన ఈ నెల 8వ తేదీ నుంచి జరుగుతున్న పరిశుద్ధ సిలువ గుట్ట జాతర మహోత్సవానికి ఆదివారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మీ జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరిశుద్ధ సిలువ గుట్ట జాతర మహోత్సవ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆ భగవంతుడు యేసయ్య దీవించాలని వారి కష్టాలను పారద్రోలాలని ఈ సందర్భంగా ఆయన నా యేసయ్యను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిందని ఉద్యోగస్తులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి తీసుకు వచ్చిందని రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అలాంటి పరిస్థితుల్లో మీరందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాగానే ఇప్పుడిప్పుడే రాష్ట్రం మొత్తం ఆర్థిక సంక్షోభం నుంచి బయటకు తీసుకు వస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం జాతర ఇరు గ్రామాల సంఘ పెద్దలు ఆయనకు పరిశుద్ధ సిలువ గుట్ట ను రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాలని అదేవిధంగా దీన్ని దేవాదాయ శాఖలో కలిపితే ఈ సిలువ గుట్ట మరింత అభివృద్ధి చెందుతుందని కాబట్టి సిలువ గుట్టను రిజిస్ట్రేషన్ చేయించి అదేవిధంగా ఈ గుట్టకు ఈ రెండు గ్రామాల నుంచి రోడ్లు వేయించి అభివృద్ధి చేయాలని ఈ గంగారం టేకులపల్లి రెండు గ్రామాల సంఘ పెద్దలు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని కోరగా వారు వెంటనే సానుకూలంగా స్పందించి ఒకనాడు ఈ రెండు గ్రామాల సంఘ పెద్దలు తమ దగ్గరికి వచ్చి కలిస్తే రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తానని, అదేవిధంగా రెండు గ్రామాల నుంచి ఈ గుట్ట పైకి రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మహిళలకు ఇబ్బందులు కలగకుండా టాయిలెట్స్ కూడా వచ్చే జాతర వరకు టాయిలెట్స్ నిర్మాణాలను కూడా చేపట్టి మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సంఘ సేవకులు సంఘ పెద్దలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## లెమన్ టీ తాగుతున్నారా?.. అయితే ఈ లాభాలు తెలుసుకోండి..అస్సలు వదిలిపెట్టరు..





ప్రతిరోజు పాలతో తయారుచేసిన టీకి బదులుగా లెమన్ టీని తాగడం వల్ల శరీరానికి అనేక రకాల ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. నిమ్మ లో ఉండే ఔషధ గుణాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ప్రతిరోజు లెమన్ టీని తాగడం వల్ల శరీరానికి చాలా రకాల ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునేవారు ఈ టీ ని ప్రతిరోజు తాగితే మంచి ఫలితాలు పొందుతారు. అయితే ఈ టీ వల్ల కలిగే మరిన్ని లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..నీరు, నిమ్మ రసం, తేనె, పుదీనాతో చేసే ఈ లెమన్ 'టీ' ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మెదడును యాక్టివ్ చేస్తుంది. ఆందోళన, డిప్రెషన్, ఇతర మానసిక సమస్యలు కూడా తగ్గుతాయి. శరీర వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయం 'లెమన్ టీ'ని ఏదైనా తిన్న తర్వాత తాగాలి. దీంతో శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. మెటబాలిజం మెరుగుపడుతుంది. జీర్ణక్రియ సక్రమంగా ఉంటుంది.

లెమన్ టీని ఉదయం పరగడుపున కూడా సేవించవచ్చు. దీని వల్ల శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. కాలేయానికి కూడా మేలు జరుగుతుంది. లెమన్ టీ తాగితే మైగ్రేన్ తగ్గుతుంది.

అలాగే జలుబు, దగ్గు సమస్యతో బాధపడుతుంటే ఈ టీని తాగడం వల్ల కాస్త ఉపశమనం పొందవచ్చు. అందుకే అవకాశం ఉంటే టీ, కాఫీ తాగేకంటే లెమెన్ టీ తాగడానికి ప్రయత్నించండి.

లెమన్ టీ అలవాటుతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎందుకంటే నిమ్మకాయలో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలో ఐరన్ లోపాన్ని నివారించడానికి పనిచేస్తుంది. ఇది అధిక రక్తపోటు సమస్య నుండి నివారిస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే కడుపు ఉబ్బరం, మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం ఇస్తుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది.లెమన్ టీలో అల్లం వేసి తయారు చేయటం వల్ల యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా అందుతాయి. అల్లం వికారం సమస్యను అధిగమించడానికి సహాయపడుతుంది. ఇది కండరాల నొప్పిని తగ్గిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల ఎనర్జీ లెవెల్ పెరుగుతుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి పనిచేస్తుంది.

లెమన్ టీలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఎందుకంటే ఇందులో క్రీమ్, చక్కెర ఉండదు. అందువల్ల ఇది వేగంగా బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది మూత్రపిండాలు, కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు ఉపయోగపడుతుంది.